ఆదివారం
నీకు అన్నీ విషయాల్లో మాతో...
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
16-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 45 పేజీలు: 12 వెల: 6.50

వైఎస్సార్సీలో చేరిన ముద్రగడ పద్మనాభం 2లో
ఎన్నికలబాండ్ల పూర్తి డేటా ఎందుకివ్వలేదు: సుప్రీం 9లో



Government of India
cbc 22201/13/0359/2324
మోదీ ప్రభుత్వ గ్యారంటీ
ప్రపంచ స్థాయి డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్
రూ. 120 లక్షల కోట్లకు పైగా విలువైన డెడికేటెడ్ రైల్ ఫ్రైట్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్ దేశ పురోగతికి అపూర్వమైన వేగాన్ని అందించింది
మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి
మన సంకల్పం వికసిత భారత్

## ఇంధన, పారిశ్రామిక రంగాలలో ఎపికి
# జాతీయ గుర్తింపు



### విద్యుత్ పంపిణిలో తగ్గిన నష్టాలు
### విశాఖ జిఐసితో రూ.13.11లక్షల కోట్ల పెట్టుబడులు
### విశాఖలో ఇన్ఫోసిస్ అభివృద్ధి కేంద్రం
### ఐటిలో భారీగా పెట్టుబడులు: సిఎం జగన్

**విజయవాడ, మార్చి15,ప్రభాతవార్త:** ఇంధన, పారిశ్రామిక రంగాల్లో గత అయిదేళ్ళ కాలంలో ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలో గుర్తింపు పొందే దిశలో కార్యచరణ చేపట్టిందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. విద్యుత్తు ప్రసార, పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గాయని వివరించారు. 2019లో తాము అధికారాన్ని చేపట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకు 311కిపైగా భారీ పరిశ్రమలు స్థాపించి 1.30లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ఇంధన రంగం, పారిశ్రామిక రంగాల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు, భవిష్యత్తు కార్యచరణ తదితరంశాలపై సీఎం జగన్ ఉన్నత అధికార యంత్రాంగంతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ సుస్థిర భవిష్యత్తు కోసం హరిత శక్తి ఉత్పత్తిని ప్రోత్స హించడం కోసం తమ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన ఎగుమతి విధానం- 2020, ఎపీ పంప్డ్ స్టోరేజీ ప్రమోషన్ పాలసీ-2022, ఎపీ హరితశక్తి, హరిత అమ్మో నియా ప్రమోషన్ పాలసీ-2023లను ప్రకటించింది. వీటి ద్వారా విద్యుత్తు ఉత్పాదక శక్తిని గణనీయంగా పెంచడానికి వీలు లభిం చిందన్నారు. పంప్డ్ స్టోరేజీ హైడ్రోపవర్ ప్రాజెక్టు కోసం అనుకూల ప్రదేశాలను గుర్తించడంలో. మన రాష్ట్రంలో దేశంలోనే ముందంజన ఉందన్నారు. ఆర్థికాభివృద్ధి కీలక సూచిక అయిన విద్యుత్తు తలసరి వినియోగం 2019-20ఆర్థిక సంవత్సరంలో 1,203 యూనిట్లు ఉండగా. డిసెంబర్ 2023 నాటికి 1400లకు పెరిగింది. విద్యుత్తు ప్రసార, పంపిణీ నష్టాలు 13శాతం నుండి 9.27 శాతానికి తగ్గాయన్నారు. మన రాష్ట్రంలో విద్యుత్తు గ్రిడ్‌ను మరింత సమర్ధవం తంగా నిర్వహించేందుకు మా ప్రభుత్వం వినియోగదారులకు ఎలాం టి అదనపు ఖర్చులేకుండా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుందన్నారు. యూనిట్ కేవలం రూ.2.49ల ఆకర్షణీయమైన రేటుతో సంవత్సరానికి 7వేల మెగావాట్ల విద్యుత్తు తయారీ కోసం సోలార్‌ఎనర్జీ కార్పోరేషన్ >>2



# నగదు అనుమానాస్పద లావాదేవీలపై నిఘా

### లోక్‌సభ అభ్యర్థికి రూ.95లక్షలు, అసెంబ్లీకి రూ.40లక్షల దాకా అనుమతి
### ఇఎస్ఎంఎస్ యాప్‌ను ఉపయోగించుకోండి: సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

**సచివాలయం, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో బా ్యంకు ఖాతాల ద్వారా అనుమానాస్పద, అధిక మొత్తంలో జరిగే లావాదేవీల వివరాలు ఎప్పటికప్పుడు ఆదాయపు పన్ను శాఖకు, ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష ్ కుమార్ మీనా బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణ, ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ అమలు అంశాలపై బ్యాంకర్లతో మీనా సమీక్షించారు. గత ఏడాది అక్టోబర్ 1నుండి రోజుకి రూ.10 లక్షలకు మించి మరియు 30రోజుల కాలవ్యవధిలో రూ.50లక్షలకు మించి లావాదేవీలు అయిన బ్యాంకు ఖాతాల వివరాలను అందజేయాలని అన్ని బ్యాంకుల నోడల్ అధికారులను మీనా కోరారు. ఈ సదర్భంగా మీనా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి లోక్ సభ అభ్యర్థి రూ.95 లక్షలు, శాసనసభ అభ్యర్థి రూ.40 లక్షల మేర వ్యయం చేసేందుకు అనుమతి ఉంటుందన్నారు. అయితే అంతకు మించి జరిగే వ్యయంపై పటిష్టమైన నిఘా ఉంటుందన్నారు. ఈ విషయంలో బ్యాంకర్లు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందనే విషయాన్ని గుర్తించాల న్నారు. రాజకీయ పార్టీలు, వారి అభ్యర్థుల బ్యాంకు ఖాతాల నుండి జరిగే లావాదేవీల వివరాలను ఎప్పటికప్పుడు ఆదాయపు పన్ను శాఖకు, ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని కోరారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తరు వాత అభ్యర్థులు వారి సంబంధీకుల లేదా రాజకీయ పార్టీల బ్యాంకు అకౌంట్‌ల నుంచి లక్ష రూపాయిలకు మించి జరిపే లావాదేవీల వివరాలను కూడా అందజేయాల్సి ఉ ంటు ందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న సమయంలో అధిక మొత్తంలో నగదు, లిక్కరు మరియు ఓటర్లకు ప్రలోభపర్చే సామాగ్రి అక్రమ తరలింపుపై పూర్తి స్థాయిలో నిఘా ఉంటుందన్నారు. అలా తరలించే సమయంలో సీజ్ చేయబడిన వివరాలను రియల్ టైమ్ బేసిస్‌లో నివేదించేందుకు ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ విధానాన్ని భారత ఎన్నికల సంఘం అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ అంశానికి సంబంధించి ఐ.టి., జి.ఎస్.టి., పోలీస్, ఎక్సైజ్ తదితర 22 ఎన్ఫోర్సె మెంట్ ఏజన్సీలు నిరంతరం పనిచేస్తున్నాయన్నారు. సీజ్ చేసే నగదు, వస్తువుల వివరాలను ఈ యాప్‌లో ఫీడ్ చేయడం జరుగుతుందన్నారు. అన్ని బ్యాంకుల ప్రతినిధులు ఈ యాప్‌ను పటిష్టంగా వినియోగించుకునేందుకు ఈ యాప్ లోకి లాగిన్ అవ్వాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు బ్యాంకులు తరలించే సోమ్మును అకారణంగా జప్తు చేయకుండా ఉండేందుకు ఈఎస్ఎంఎస్ యాప్‌ను వినియోగించుకోవాలని బ్యాంకర్లను కోరారు. ఈఎస్ఎంఎస్ యాప్ ద్వారా నగదు తరలింపునకు బ్యాంకులు అనుమతులు, రసీదు పొందవచ్చునని, క్యూఆర్ కోడ్ ద్వారా అధికారులు ధ్రువీకరణ చేసుకునే వీలుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్ాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్ రవీంద్ర బాబు, అన్ని బ్యాంకుల ప్రతినిధులు మరియు డిప్యూటీ సీఈవో కె. విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



BIG SAVINGS
ALTO K10 ₹59 000*
S-PRESSO ₹59 000*
WAGONR ₹64 000*
CELERIO ₹59 000*
PRE APPROVED LOANS available at Minimal Documentation
LOW DOWN PAYMENT starting at ₹11,000*
ALTO K10 S-PRESSO WAGONR CELERIO
E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.
Black glass on the vehicle is due to lighting effect.
MARUTI SUZUKI AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.
*Terms & Conditions apply. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31st March 2024 or till stocks last. Offer valid for limited models and in select states only. Offers may vary subject to the model and variant purchased. Creative visualization. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only. Above mentioned Finance offering is an indicative offering. Offer may vary based on customer profile, geography etc. All Loans approval will be subject to complete documentation and at the sole discretion of the Financier.



శుక్రవారం అమరావతిలో సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ముద్రగడ పద్మనాభం

# వైఎస్సార్సీలో చేరిన ముద్రగడ

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్త:** సీనియర్ రాజకీయ నాయకుడు,మాజీ మంత్రి,కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.సీఎం మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముద్రగడను సాదరంగా ఆహ్వానించి,కండువా కప్పి తమ పార్టీలోకిఆహ్వానించారు.ముద్రగడ తనయుడు గిరి కూడా తండ్రితో పాటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ముద్రగడ తమ పార్టీలోకి రావడం పట్ల సీఎం జగన్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఆయన రాజకీయ అనుభవం పార్టీకి ఎంతో అవసరమన్నారు.ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు.ఆయన ఎన్నికల్లో జగన్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.పార్టీనేత ఆదేశాలు అనుగుణంగా అడుగులు వేస్తానన్నారు.రాజకీయాలు,సామాజిక వర్గాలకతీతంగా సీఎం జగన్ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను వర్తింపచేయడం ప్రశంసనీయమన్నారు.ఆయన కృషిలో తాను భాగస్వామినవుతానన్నారు.ప్రజలందరి సంక్షేమాన్ని కాంక్షించే సీఎం జగన్ మనకుండటం ప్రజల అదృష్టమన్నారు.తాను ఏ నిర్ణయమైన ఆలోచించి తీసుకుంటానన్నారు.తనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాలన్పించిందన్నారు. కాపులకు మంచి జరగాలంటే ఈ పార్టీ వలనే సాధ్యమన్నారు.కాపుల సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వైకాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు.గత కొద్ది నెలలుగా ముద్రగడ ఏ పార్టీలోకి వెళ్తారనే చర్చ ఏపీలో ఉత్కంఠగా సాగింది.మొదట ఆయన జనసేనలో చేరతారని భావించినా,ఆయన ఆ పార్టీలో చేరడం లేదని స్పష్టం చేసారు.అనంతర రాజకీయ పరిణామాల్లో ముద్రగడ వైకాంగ్రెస్ పార్టీలో చేరతానని స్పష్టం చేసారు.గురువారం వాస్తవానికి ఆయన భారీ ర్యాలీగా బయలుదేరి సీఎం క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరతానని ప్రకటించారు.ర్యాలీకి తగిన అనుమతులు లభించడం కష్టమనే భావనతో ఆయన ఒక్కడినే వచ్చి సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరతానని ప్రకటించారు.అన్నట్లుగానే నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.సీఎం జగన్‌కు తాను పార్టీలో చేరడానికి ముందు ముద్రగడ పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి అభినందించారు. ఈ చేరిక కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా ఇన్‌చార్జి కురసాల కన్నబాబు,ఎంపీపీ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముద్రగడను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల రంగంలో దింపుతుందా,ఇతర పార్టీ కార్యక్రమాలకు వినియోగించుకుంటుందో స్పష్టత రావాల్సి ఉందన్నారు.ఇప్పటికే సీఎం జగన్ ఇస్తే ఎన్నికల బరిలో దిగుతానని స్పష్టం చేసారు.


# ఎపికి జాతీయ గుర్తింపు

>> ఆఫ్ ఇండియాతో మన రాష్ట్రం ఒప్పందం కుదుర్చుకుంది.కృష్ణపట్నంలోని దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్‌స్టేషన్‌లోని 800 మెగావాట్ల 2వ దశ యూనిట్‌ని,ఇబ్రహీంపట్నంలోని నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్‌లోని 800ల మెగావాట్ల 5వదశ యూనిట్‌ని రాష్ట్రానికి అంకితమిచ్చినట్లు తెలిపారు. పారిశ్రామికంగా మనం అనుహ్యంగా పలు దేశ,విదేశాల కంపెనీల ఒప్పందాలు కుదుర్చుకున్నాం,వందల సంఖ్యలో మెగా పరిశ్రమలు అందుబాటులోకి వచ్చాయన్నారు. మార్చి 2023 లో జరిగిన ప్రపంచపెట్టుబడిదారుల సదస్సు ఫలితంగా రూ.13.11లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాష్ట్రానికి రాబోతున్నాయి.ఇందుకుగాను 386 ఒప్పందాలు జరిగాయన్నారు. తద్వారా 6.7లక్షల మందికి అదనపు ఉద్యోగాలు లభిస్తాయి.2019 నుండి 2003 వరకు, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఏక గవాక్ష విధానం ద్వారా 56,645 దరఖాస్తులు స్వీకరించబడగా, వాటిలో 54,292 దరఖాస్తులు అంటే 98.83శాతం నిర్ణీతసమయంలో ఆమోదించ బడ్డాయన్నారు.వీటితో పాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు రూ.5995కోట్లు పెట్టుబడితో ఉత్పత్తులను మొదలుపెట్టడం జరిగిందన్నారు. దీనివలన 13,67,618 మందికిఉపాధి లభించిందన్నారు.ఎంఎస్ఎంఇలకు పలుపారిశ్రామిక ప్రోత్సాహక ప్యాకేజీని పొడిగించడం జరిగిందన్నారు.సూక్ష్మ,చిన్న పారిశ్రామిక వేత్తల క్లస్టర్ల అభివృద్ధి కార్యక్రమం క్రింద 55కొత్త క్లస్టర్ల గుర్తించబడ్డాయి.ఈ పథకం ద్వారా 37,400 మందికి ఉపాధి అవకాశాలతో పాటు 6సాధారణ సౌకర్య కేంద్రాలకు(కామన్ ఫెసిలిటీస్ సెంటర్) కేంద్ర ప్రభుత్వం యొక్క తుది ఆమోదంలభించిందన్నారు. మూడు మౌలికసదుపాయాల అభివృద్ధిప్రాజెక్టులు పూర్తయ్యాయి. 15,144 మందికి ఉపాధికల్పనా సామర్థ్యాన్ని కలిగిన మరో18ప్రాజెక్టులు ప్రస్తుతం అమలు దశలో ఉన్నాయన్నారు. సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలతో సహా పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సాహించడంకోసం విశాఖ-చెన్నయ్ పారిశ్రామిక కారిడార్‌వంటి ప్రధాన పారిశ్రామిక కారిడార్ ప్రాజెక్టులను త్వరితగతిన అభివృద్ధిచేయడానికి ప్రభుత్వంపనిచేస్తోంది.పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఏపీ సమాచార సాంకేతికపాలసీ 202-24,ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ 2021-24పాలసీ అమలు చేస్తున్నామన్నారు.

## వలంటీర్లను సత్కరించడం చట్టవిరుద్ధం కాదు..

### పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్త:**వలంటీర్ల సేవలను సీఎం జగన్ కొనియాడటం వారిని సత్కరించడం.ఆ సందర్భంలో చేసిన ప్రసంగం చట్టవిరుద్ధమంటూ దాఖలైన ఒక పిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ముఖ్యమంత్రి తన ప్రసంగంలో గత ప్రభుత్వంలో ఏర్పాటైన జన్మభూమి కమిటీలతో ప్రస్తుత తెచ్చిన వాలంటీర్ వ్యవస్థను పోల్చడాన్ని తాము ఎలా తప్పుపట్ట గలమని హైకోర్టు ప్రశ్నించింది. పల్నాడు జిల్లాలో ఇటీవల నిర్వహించిన గ్రామ,వార్డు వాలంటీర్ల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రతిపక్షాలను చంద్రబాబును విమర్శిస్తూ ముఖ్యమంత్రి చేసిన ప్రసంగాన్ని చట్టవిరుద్ధమని ప్రకటించాలని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని(పిల్‌ను) ఏపీ హైకోర్టు కొట్టేసింది. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని చట్టవిరుద్ధంగా ప్రకటించడమేమిటని ప్రశ్నించింది. వాలంటీర్ వ్యవస్థను జన్మభూమి కమిటీలతో పోల్చడానికి వీలు లేదంటారా? మంచి చేసిన వాళ్ళను సన్మానించకూడదా అని ప్రశ్నించింది.ఈ కార్యక్రమానికి ఖర్చు చేసిన సొమ్మును ముఖ్యమంత్రి నుండి వసూలు చేయాలని ఎలా కోరుతారని తీవ్రంగా మండిపడింది. వాలంటీర్ల ఎన్నికల విధుల్లో పాలుపంచుకోవాలా?వద్దా అనేది కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించాలన్నారు. ఆ పని కోర్టుది కాదని హైకోర్టు స్పష్టంచేసింది.ఇందులో జోక్యం చేసుకోలేమని చెప్పింది. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) ఇప్పటికే ఆదేశాలు ఇచ్చిందని సీఈసీ తరపు న్యాయవాది అవినాశ్‌దేశాయ్ హైకోర్టుకు తెలిపారు.పోలింగ్ ఏజెంట్లుగా కూడా వ్యవహరించడానికి వీలు లేదని చెప్పినట్లు చెప్పారు.
ఈ విషయంలో స్పష్టమైన మార్గ దర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. వాలంటీర్ల విషయంలో ఈసీ స్పష్టమైన నిర్ణయం తీసు కున్నందున ఈ వ్యాజ్యంలో విచారించడానికి ఏమీ లేదని పిల్‌ను హైకోర్టు కొట్టివేసింది.




శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న చంద్రబాబునాయుడు

# ఏపిపిఎస్సీ అక్రమాల్లో జగనే తొలి ముద్దాయి

### ప్రతిష్ఠాత్మక సర్వీస్ కమిషన్‌ను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు

### హైకోర్టుకు తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన అధికారులను ఏమనాలి?

### సవాంగ్, సీతారామాంజనేయులు, ధనుంజయ్‌రెడ్డిపై విచారణ చేపట్టాలి

### పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో చంద్రబాబు ఆగ్రహం

**అమరావతి, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపిపిఎస్సీలో చోటుచేసుకున్న అక్రమాల్లో సీఎం జగన్‌మోహనరెడ్డి ప్రధాన ముద్దాయి అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ప్రతిష్ఠాత్మక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో అక్రమాలతో విద్యార్థుల కలలను ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. అక్రమాలను పాల్పడిందేకాకుండా, హైకోర్టుకు తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన అధికారులను ఏమనాలని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపిపిఎస్సీ గౌతమ్ సవాంగ్,సీతారామాంజనేయులుతో పాటు, ధనుంజయ్‌రెడ్డి పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై సిబిఐ విచారణ చేయాలన్నారు. ఎపిపిఎస్సీలోని అక్రమాలపై ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. ఎపిపిఎస్సీలో చోటుచేసుకున్న అక్రమాలపై 5కోట్ల మంది ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. దుర్మార్గుల పాలనలో ఎంత బరితెగింపు ఉంటుందో ఇదొక ఉదాహరణ అని అన్నారు. రాష్ట్ర యువతకు జరుగుతున్న అన్యాయం చూస్తుంటే బాధ, ఆవేదన కలుగుతున్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. యువత ఆశలను చంపి, జీవితాలను నాశం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి దుర్మార్గులను ఏంచేసినా తప్పులేదన్నారు. తెలియక తప్పు చేస్తే..క్షమించవచ్చుని, కానీ కావాలని యువత గొంతు నులిమే క్రూర మృగాలను క్షమించకూడదన్నారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఎంపికై ప్రజలకు సేవా చేయాలన్నది కొందరి కల అని అన్నారు. పేదరిక వ్యవస్థ నిర్మూలన కోసం పనిచేయాలననది వారి ఆలోచన, అన్నిశాఖలకు సంబంధించిన ముఖ్యమైన పోస్టులను, ఇక్కడ నియామకాలు చేస్తారని, ఏపిపిఎస్సీ ఛైర్మన్ నియామకం చటానికి నీతి, నిజాయితీ, సమర్ధత ఉన్న వారిని తీసుకుంటారని చెప్పారు.. నియామకాల్లో రాజీ పడితే బోర్డు నాశనం అవుతుందని అన్నారు.. నాడుఛైర్మన్‌గా ఉన్న ఉదయ్‌భాస్కర్ ఎవరో కూడా నాకు తెలీదని, సమర్థులు ఎవరో వదగట్టి మంచి వ్యక్తిని తీసుకున్నామని చంద్రబాబు గుర్తుచేశారు.

**వైసిపి కార్యాలయంలో ఎపిపిఎస్సీ:** గౌతమ్ సవాంగ్... ఒక బిటెంబెటెడ్ క్యారెక్టర్ అధికారి అని, నాడు రాజధాని ప్రాంతానికి నన్ను వెళ్ళ కుండా నాపై రాళ్ళు, చెప్పులు వేయించారని అన్నారు. కోపంతో కొందరు వచ్చి నిరసన తెలిపారు అని చెప్పిన దుర్మార్గుడు ఈ గౌతమ్ సవాంగ్ అని ఒక డిజిపి స్థాయిగా నాడు అనే మాటేనా ఇది అని అన్నారు. డిజిగా తప్పించాక ఎపిపిఎస్సీ ఛైర్మన్‌గా నియమించుకున్నారని తెలిపారు. ఎపిపిఎస్సీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారని అన్నారు. . ఇది వైసిపి కార్యాలయమా? జీవి సుధాకర్‌రెడ్డి అనంతపురం జిల్లాకుచెందిన వైకాపానేత, జగన్ తాత రాజారెడ్డి అన్న ప్రధాన్ మనుమడు సుధీర్ అని అన్నారు. ఇతనే అక్రమాలకు సూత్రధారి అని చెప్పారు.
గౌతమ్ సవాంగ్ వచ్చాక.. 2021 డిసెంబర్, 2022 ఫిబ్రవరిలో జరిగిన మాన్యువల్ వాల్యూయేషన్ ఫలితాలుతొక్కిపెట్టి, నచ్చిన అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారని అన్నారు. మొదటిసారి చేసిన వాల్యూయేషన్ వివరాలు దాచిపెట్టి, రెండోసారి వాల్యుయేషన్ చేయాలని గౌతమ్‌సవాంగ్ ప్రభుత్వానికి రిక మెండ్ చేశారని అన్నారు. ఇది ఎపిపిఎస్సీ రూల్ నెంబర్ 3(9)కి వ్యతిరేకం అన్నారు.

# ఇప్పటికీ మారని డిఎంకె: ప్రధాని మోడీ ఆగ్రహం

**చెన్నై, మార్చి 15:** తమిళనాడుకు డిఎంకె, కాంగ్రెస్ ఇండియా కూటమి ఎప్పటికీ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చలేవని కన్యాకుమారిలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మహిళలతో ఎలా అనుచితంగా ప్రవర్తించాలో కాంగ్రెస్, డిఎంకెలకు మాత్రమే తెలుసు. డిఎంకె మహిళల పేరుతో రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. జయలలితకు డిఎంకె నేతలు ఏంచేశారో అందరికీ గుర్తుంది. మహిళల పట్ల వారి వైఖరి ఇప్పటికీ అలాగే ఉంది. తమిళనాడులో మహిళలపై నేరాలు పెరిగాయి. మేము పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చినప్పుడు కాంగ్రెస్, డిఎంకె మద్దతు ఇవ్వలేదు. తమిళనాడు ఓడరేవు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాని తెలిపారు. మా ప్రభుత్వం మత్స్యకారుల సం క్షేమం కోసం కూడా కృషి చేస్తోంది. ఆధునిక ఫిషింగ్ బోట్‌లకు ఆర్థిక సహాయం అందించడం నుంచి వాటిని కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం పరిధిలోకి తీసుకురావడం వరకు మేము వారి సంరక్షణను తీసుకున్నామని మోడీ వెల్లడించారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:15/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 269371
2nd Prize Rs.7000/- 33054
3rd Prize Rs.3500/-
03971 06481 07949 10983 29268
30741 30947 40349 49572 89853
4th Prize Rs.200/-
2661 3321 4220 4245 4890 5356 6823
8342 8894 9099
5th Prize Rs.100/-
0634 0663 0750 0934 2379 4066 5352
8619 8962 9110
6th Prize Rs.50/-
0071 1372 2372 4169 5381 7203 8474
0205 1429 2500 4221 5854 7288 8537
0232 1435 2514 4307 5934 7464 8688
0297 1484 2538 4319 6015 7468 9112
0619 1514 3418 4357 6196 7492 9161
0633 1541 3478 4367 6414 7616 9327
0650 1660 3488 4501 6473 7645 9500
0667 1663 3563 4735 6510 7674 9654
0672 1688 3565 4810 6656 7822 9872
0728 1698 3572 4818 6777 7829 9996
0781 1719 3711 4850 6956 7918
0782 1793 3842 4868 6971 8166
0888 1910 4042 4893 7092 8359
0943 2082 4050 5171 7126 8399
1063 2114 4127 5269 7194 8409

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 664712
2nd Prize Rs.7000/- 97067
3rd Prize Rs.3500/-
07848 21232 34227 36122 38711
48045 71573 81441 87494 88916
4th Prize Rs.200/-
0686 1148 1486 2918 3306 3906 5773
8975 9147 9303
5th Prize Rs.100/-
0484 1056 1473 2226 3640 3844 6564
6596 7050 7425
6th Prize Rs.50/-
0297 1436 4136 5478 6908 7790 9502
0335 1562 4223 5688 6941 7904 9515
0423 1710 4287 5910 6949 8474 9534
0535 1965 4355 6302 7071 8591 9538
0674 2320 4467 6326 7077 8593 9595
0804 2532 4473 6364 7094 8608 9682
0891 2549 4521 6402 7182 8738 9704
0952 2969 4581 6520 7344 8772 9887
1034 3045 4585 6658 7395 8831 9920
1111 3087 4669 6664 7514 8833 9955
1119 3113 4741 6745 7545 8849
1171 3780 4823 6756 7605 9162
1229 3897 4904 6826 7608 9227
1310 4028 4906 6837 7714 9294
1333 4067 5154 6888 7772 9327

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:15/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 728647
2nd Prize Rs.7000/- 50560
3rd Prize Rs.3500/-
35647 36884 42628 46274 47731
68351 71820 80938 92827 96058
4th Prize Rs.200/-
1673 3231 3681 4769 6236 7159 7758
8289 9563 9787
5th Prize Rs.100/-
0048 2108 2709 3953 4426 5832 5873
6407 8342 8744
6th Prize Rs.50/-
0083 1914 3926 5215 6326 7599 8719
0113 2121 3968 5219 6357 7671 8833
0143 2207 4006 5422 6390 7704 8880
0288 2352 4040 5481 6772 7723 9218
0346 2354 4047 5597 6802 7779 9270
0424 2358 4059 5598 6860 7782 9294
0630 2673 4289 5651 6913 7851 9548
0659 2898 4324 5736 6958 7934 9561
0709 3484 4329 5942 6974 7952 9953
0845 3486 4450 5956 7085 8179 9959
0977 3602 4857 5957 7089 8250
1210 3694 4946 5985 7388 8354
1244 3762 5074 6015 7515 8412
1269 3901 5092 6244 7556 8575
1894 3917 5158 6270 7582 8598

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 485469
2nd Prize Rs.7000/- 23683
3rd Prize Rs.3500/-
08796 24170 27437 29706 62013
64067 66235 79172 87898 89852
4th Prize Rs.200/-
0318 1112 3234 3380 3581 3839 4638
6701 7864 8219
5th Prize Rs.100/-
0597 0674 3052 3377 5686 6332 8306
8316 9320 9539
6th Prize Rs.50/-
0081 0979 2406 4364 6571 8149 9474
0111 1108 2571 4781 6589 8157 9552
0163 1154 2590 4824 6604 8192 9592
0224 1317 2769 5033 6650 8199 9650
0265 1332 2836 5065 6695 8231 9742
0313 1407 2856 5324 6977 8336 9818
0379 1436 2922 5421 7406 8447 9834
0407 1447 3039 5601 7477 8458 9850
0410 1504 3112 5653 7592 8893 9945
0492 1839 3197 5682 7621 8911 9949
0740 2077 3304 5709 7743 9129
0780 2086 3378 5777 7854 9180
0842 2249 3474 5807 7969 9249
0845 2294 3714 6403 7992 9376
0885 2378 3840 6561 8134 9440

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:15/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 138318
2nd Prize Rs.7000/- 63951
3rd Prize Rs.3500/-
10672 11755 32483 37303 54297
54629 65341 71113 81179 98838
4th Prize Rs.200/-
1436 2467 3453 3976 4039 5298 5625
7122 7280 8974
5th Prize Rs.100/-
0225 0602 0804 2615 3058 3821 4179
5176 5204 6253
6th Prize Rs.50/-
0148 1150 2391 4502 6061 7794 9187
0168 1280 2696 4537 6164 7982 9203
0280 1539 2989 4604 6223 8124 9315
0415 1592 3106 4628 6515 8319 9326
0481 1638 3193 4809 6772 8373 9520
0487 1687 3367 4835 6784 8459 9721
0496 1706 3401 4861 6791 8639 9757
0661 1793 3568 4914 6832 8790 9858
0670 2018 3571 5071 7039 8836 9864
0818 2081 3583 5101 7075 8911 9943
0866 2119 3738 5394 7235 8913
0962 2172 4028 5446 7321 8921
0997 2259 4080 5611 7358 8988
1049 2364 4305 5795 7517 9069
1086 2375 4479 5892 7553 9078

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 396566
2nd Prize Rs.7000/- 63411
3rd Prize Rs.3500/-
04259 26199 33607 36725 44914
51425 55210 68928 91325 95816
4th Prize Rs.200/-
0753 3068 3506 3773 4740 7228 7470
7739 8325 9965
5th Prize Rs.100/-
0435 2134 2321 4554 4637 5078 5324
8198 8890 9397
6th Prize Rs.50/-
0043 1969 3586 5019 7107 8285 9612
0264 2168 3760 5156 7236 8588 9622
0690 2205 3761 5256 7285 8673 9628
0735 2495 3832 5362 7308 8826 9665
0743 2636 3897 5446 7523 8834 9751
0886 2837 3923 5904 7531 8839 9791
1020 2880 4078 6012 7555 9013 9799
1060 2883 4194 6104 7610 9187 9840
1207 3101 4256 6244 7733 9271 9910
1298 3122 4261 6329 7746 9366 9972
1449 3154 4438 6377 7778 9396
1640 3242 4683 6567 7933 9487
1670 3267 4782 6933 8046 9488
1743 3459 4933 6987 8248 9497
1942 3562 4975 7059 8278 9547

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:15/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 514263
2nd Prize Rs.7000/- 00281
3rd Prize Rs.3500/-
14193 14375 39767 43777 55939
63956 69201 77739 81341 84673
4th Prize Rs.200/-
0150 0594 1563 1659 2859 3197 3955
5240 8533 8996
5th Prize Rs.100/-
0072 3593 3642 4146 4675 4751 5823
7110 7278 9271
6th Prize Rs.50/-
0116 2199 3687 5060 6108 7454 8668
0132 2366 3695 5199 6240 7456 8801
0362 2474 3726 5212 6310 7494 8851
0468 2545 3793 5234 6520 7508 8916
0474 2557 3825 5261 6547 7614 9063
0501 2649 3833 5342 6746 7793 9103
0675 2863 3928 5441 6754 7879 9260
1045 2936 3945 5476 6882 7926 9269
1093 3019 3999 5692 7030 8060 9592
1368 3023 4093 5818 7099 8160 9922
1611 3062 4160 5943 7331 8337
1739 3310 4190 5994 7340 8473
1840 3332 4194 6049 7359 8537
1842 3337 4509 6069 7361 8540
1843 3555 4868 6078 7383 8559

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 952785
2nd Prize Rs.7000/- 50668
3rd Prize Rs.3500/-
10125 10723 30136 34054 39028
45561 51291 58470 74445 90548
4th Prize Rs.200/-
1194 2381 3988 7196 7546 7637 7997
8246 8391 9157
5th Prize Rs.100/-
1673 3303 5888 5906 6479 6715 7506
8929 9762 9907
6th Prize Rs.50/-
0088 0983 2122 3672 5910 7430 8722
0110 1015 2194 3799 6009 7452 8801
0193 1058 2350 4021 6541 7490 8811
0234 1238 2602 4080 6583 7508 8846
0291 1311 2775 4250 6596 7531 8856
0326 1366 2782 4345 6726 7700 8895
0460 1402 3047 4384 6924 7925 8991
0603 1429 3087 4407 6961 7926 9235
0666 1469 3142 4877 7046 7932 9310
0704 1630 3182 5305 7190 7936 9824
0735 1828 3348 5308 7222 8227
0736 1852 3392 5544 7234 8288
0789 1885 3411 5591 7266 8372
0850 2114 3555 5679 7275 8409
0862 2117 3624 5899 7323 8712

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:15/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 823864
2nd Prize Rs.7000/- 47318
3rd Prize Rs.3500/-
00000 06678 14648 23551 24343
55645 63034 74332 83073 88796
4th Prize Rs.200/-
0844 1011 1533 3174 5931 6286 7113
7301 7442 9622
5th Prize Rs.100/-
1227 2341 2914 4632 4860 5997 6510
8253 9103 9751
6th Prize Rs.50/-
0163 1588 3355 5060 6649 7855 9122
0527 1736 3531 5090 6662 7870 9290
0606 2017 3583 5190 6727 7928 9318
0737 2039 3663 5252 6799 8079 9377
0781 2047 3820 5269 7175 8255 9393
0782 2154 3831 5288 7230 8273 9605
0800 2591 3914 5376 7350 8416 9667
0814 2606 4207 5387 7385 8468 9673
0950 2612 4245 5426 7421 8507 9708
1010 2748 4661 5701 7433 8651 9982
1112 2765 4796 5705 7448 8672
1126 2770 4855 5793 7580 8813
1295 2806 4942 6082 7612 8913
1359 2929 4996 6097 7630 8921
1566 3349 5034 6302 7854 9085

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 738748
2nd Prize Rs.7000/- 62903
3rd Prize Rs.3500/-
02378 02931 04116 07246 12294
22896 42224 55931 58728 93606
4th Prize Rs.200/-
1381 1510 1653 3160 3974 4463 4529
5569 7337 7459
5th Prize Rs.100/-
2555 4896 4897 4954 5633 7285 8130
8267 9058 9659
6th Prize Rs.50/-
0077 1243 2603 3527 5269 7309 8820
0192 1506 2634 3578 5380 7416 8822
0286 1525 2648 3593 5424 7443 8960
0677 1650 2668 3765 6207 7475 9066
0699 1897 2699 3894 6338 7555 9118
0715 1995 3007 4111 6363 7684 9194
0727 2059 3072 4173 6372 7746 9197
0775 2231 3089 4237 6483 7911 9232
0792 2247 3108 4391 6584 8057 9507
0837 2263 3129 4470 6787 8159 9668
0961 2304 3165 4875 7091 8315
1025 2369 3277 5067 7151 8388
1041 2373 3333 5127 7162 8396
1092 2416 3341 5133 7222 8399
1123 2581 3502 5196 7296 8412

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:15/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 929509
2nd Prize Rs.7000/- 53802
3rd Prize Rs.3500/-
18842 29765 31359 42683 53271
64399 75973 86470 97264 97507
4th Prize Rs.200/-
0367 1601 2807 3070 4917 6603 7214
7603 8185 8486
5th Prize Rs.100/-
1253 1589 2476 2584 2896 4134 5208
6124 8743 9626
6th Prize Rs.50/-
0386 1780 3118 4494 5831 7082 8560
0417 1862 3205 4562 5840 7142 9184
0432 1967 3314 4767 5860 7166 9264
0467 1993 3381 4847 5887 7316 9320
0822 2077 3393 5028 6176 7429 9453
0836 2233 3764 5185 6326 7482 9454
0873 2294 3781 5225 6521 7640 9528
0903 2387 3849 5271 6575 7885 9588
0935 2512 3860 5303 6727 7891 9836
1030 2540 3909 5333 6749 7897 9933
1255 2687 3921 5533 6814 8095
1441 2859 3973 5561 6820 8175
1563 2881 4302 5625 6873 8200
1703 2916 4421 5699 6962 8339
1740 3044 4472 5734 7077 8505

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 728950
2nd Prize Rs.7000/- 96231
3rd Prize Rs.3500/-
17190 17810 28260 39520 41500
52758 63214 74171 85489 96793
4th Prize Rs.200/-
1705 1847 2523 2549 3397 5389 5509
6622 8791 9041
5th Prize Rs.100/-
1489 1929 3468 3603 3605 3913 4415
4453 4582 9898
6th Prize Rs.50/-
0042 1471 2450 3170 4490 6280 8406
0120 1661 2497 3279 4561 6475 8450
0132 1683 2563 3284 4571 6524 8589
0282 1689 2683 3300 4724 6536 8974
0297 1695 2737 3363 4743 6584 9238
0309 1892 2772 3515 4776 6939 9348
0370 1984 2835 3656 4828 7073 9395
0429 2033 2843 3780 4930 7285 9454
0444 2048 2923 3873 4972 7287 9571
0472 2230 3053 3986 5068 7604 9882
0714 2313 3061 4018 5386 8039
0725 2336 3064 4151 5404 8073
0767 2345 3116 4210 6045 8168
1103 2436 3157 4321 6097 8213
1139 2444 3163 4349 6256 8334

# ఎపిపిఎస్‌సిలో రూ.150 కోట్ల కుంభకోణం

### ప్రభుత్వంపై ధ్వజమెత్తిన టిడిపి నేత శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట, మార్చి 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతిపరుల పాలనలో ఏపిపిఎస్‌సి ఉద్యోగాలను సంతలో పశువులను అమ్మినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకుందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బాధ్యత వహించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) డిమాండ్‌చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన కార్యాలయంలో టిడిపి నాయకులతో కలిసి రాజగోపాల్ మాట్లాడుతూ ఏపిపిఎస్‌సిలో భారీ ఎత్తున రూ.150 కోట్ల కుంభకోణం జరిగిందని విరుచుకుపడ్డారు. గ్రూప్ 1 మెయిన్స్‌లో జగన్మోహనరెడ్డి ప్రభుత్వ అక్రమాలు హైకోర్టులో బహిర్గతమయ్యాయన్నారు. ఒక్కొక్క డిప్యూటి కలెక్టర్ పోస్ట్ రూ. 2.50 కోట్లు, ఒక్కో డిఎస్‌పి పోస్ట్ రూ.1.50 కోట్ల వంతున అమ్ముకున్నారని ఆరోపించారు. ఉద్యోగాలకు రేటుకట్టి జగన్‌రెడ్డి అండ్ కో బృందం అవినీతికి తెగబడ్డారని ధ్వజమెత్తారు. ఏపిపిఎస్‌సి గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో ప్రభుత్వ పెద్దల వైఫల్యాలు, కుట్రలకు నిరుద్యోగ యువత బలయ్యారని విచారం వ్యక్తంచేశారు. డిజిటల్ మూల్యాంకనం, మాన్యువల్ మూల్యాంకనం అంటూ మోసపూరిత చర్యలతో రాజకీయ మూల్యాంకనలకు పాల్పడ్డారన్నారు. తమ వారిని పోస్టింగ్స్‌లో కూర్చోబెట్టుకునేందుకు గ్రూప్ 1 పోస్టులను అమ్ముకుని అర్హులైన వారికి అన్యాయం చేశారన్నారు. ఏపిపిఎస్‌సిని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చి అక్రమాలకు తెగబడ్డారన్నారు. హైకోర్టును సైతం మూల్యాంకనం విషయంలో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయటం విస్మయం కలిగిస్తుందన్నారు. అక్రమాల వెనుక ఉన్న సర్వీస్ కమిషన్ పెద్దల పాత్రను నిగ్గుతేల్చాని, సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్‌చేశారు. ఏపిపిఎస్‌సి ఛైర్మన్‌గా ఉన్న గౌతమ్ సవాంగ్, సంస్థకార్యదర్శిగా పనిచేసిన మరో ఐపిఎస్ అధికారి సీతారామాంజనేయులపై కేసు నమోదుచేసి తక్షణమే సస్పెండ్ చేసి విచారణ జరుపాలన్నారు. సిబిఐ విచారణ జరిపితే అధికారులతోపాటు ఈ అవినీతిలో భాగస్వాములైన రాజకీయ పెద్దల బండారం కూడా బయటకు వస్తుందన్నారు. జాబ్ క్యాలెండర్ లేక, ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు రాక తీవ్ర నిరాశలోవున్న యువత ఈ అక్రమాలతో పూర్తిగా నిస్పృహలోకి వెళ్ళే ప్రమాదం ఉందన్నారు. లక్షల మంది విద్యార్థులు ఏండ్ల తరబడి పడిన కష్టాన్ని వారి ఆశలను జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, ఇర్రి నరసింహారావు, పెంటేల పూర్ణచంద్రరావు, సెట్యా, దుర్గా, గాలం శ్రీను, చిలుకూరి కార్తీక్, బసవయ్య, లోకల్ సాయి, తాళ్ళూరి వెంకటేష్, ప్రొద్దుటూరి నిహార్, శివ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-225, మరో నలుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి15:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 225 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,32,321కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,97,726మంది కోలుకోగా 1078మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,517కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా,80,27,241మంది వరకు కోలుకున్నారు.1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది.అందులో 68,45,461మంది కోలుకున్నారు.72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,971కి చేరింది.అందులో 40,55,493మంది కోలుకున్నారు.40,398మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,11,584కి చేరింది.అందులో 35,73,488మంది కోలుకున్నారు. 38,086మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,709మందికి కరోనా సోకింది.21,21,923మంది కోలుకున్నారు.23,722మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,27,493కి చేరింది.అందులో 21,05,898మంది కోలుకున్నారు. 21,558మంది మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో 20,41,816మందికి కరోనా సోకగా, అందులో 20,14,987మంది డిశ్చార్ అయ్యారు. 26,677 మంది మరణించారు.

## వారం - వర్జ్యం

తేది: 16-03-2024,శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
సప్తమి రా 9:39 , రోహిణి సా 4:05
వ,ఉ 08:06 -9:41, 2) రా 9:50-11:29,
దు:ఉ 06:24 - 08:00,
శుభసమయం ఉ.7:35-8:00,
రాహుకాలం - ఉ . 09:00-10:30 వరకు.

## వార్తాఫలం

**మేషం:**గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.వస్త్ర వ్యాపారం బాగుంటాయి.

**వృషభ:**కోర్టు వ్యవహారాలు అనుకూలంగామారుతాయి.ప్రయోగలు విజయవంతం అవుతాయి.

**మిథునం:**పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**కర్కాటకం:** దూరప్రాంతాల నుంచి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.వస్తు లాభం.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికిఅనుకూలంగా ఉంది. కొత్త పెట్టుబడులు లాభిస్తాయి.

**కన్య:** ముఖ్యమైన పనులలో ఎదురైనా ఆటంకాలు కొంత వరకు తగ్గుతాయి. వస్త్ర లాభం.

**తుల :** నూతన ప్రయత్నాలలో తొందరపాటు వద్దు. పొగడ్తలకు పొంగిపోవద్దు.

**వృశ్చికం:**భూవివాదాలు పరిష్కరించుకుంటారు. క్రయవిక్రయాలలో లాభాలు.

**ధనుస్సు:** బాధ్యతలు సమర్థవంతంగా నెరవేరుస్తారు.కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం :**.కొత్త గృహం,ఉద్యోగానికి అనుకూలమైన కాలం.ప్రయాణాలలో అసౌకర్యం.

**కుంభం:**కొత్త మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు. సూటిగా నడుచుకుంటారు.

**మీనం :**సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు, పరిపరిష్కారమై లబ్ధి పొందుతారు. కార్య జయం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

16-3Pg3fG.qxd:16-3Pg3fG.qxd 01/01/01 12:04 PM Page 1





ఆందోళన చేస్తున్న నాయకులను అరెస్టు చేసి, పోలీసు వాహనాల్లో తరలిస్తున్న చిత్రం

# ఎపిపిఎస్సీ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తం

### - అడ్డుకున్న పోలీసులు - టిఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత, విద్యార్థి సంఘ నేతల అరెస్టు - కృష్ణలంక పోలీసు స్టేషన్‌కు తరలింపు

**అమరావతి, మార్చి15, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిపిఎస్సీ గ్రూప్-1 ఉద్యోగాల అవకతవకల్లో రూ.150 కోట్ల కుంభకోణాన్ని బయటపెట్టాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి ప్రణవ్ గోపాల్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చినబాబు ఆధ్వరనయంలో నిరుద్యోగ, విద్యార్థి సంఘాలు విజయవాలోని ఎపిపిఎస్సీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం ముట్టడిని అడ్డుకున్న పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి విజయవాడ కృష్ణలంక పోలీసుస్టేషన్‌కు తరలించారు.. వైపిపి ప్రభుత్వం నిరుద్యోగులపాలిట శాపంలా మారిందని, జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు..పోలీసులు టిఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత నాయకుల మధ్య వాగ్వాదం, ఒకింత ఉద్రిక్తత చోటుచేసుకుంది.. ఎంవి ప్రణవ్ గోపాల్, శ్రీరాం చినబాబు టిడిపి శ్రేణులతో పోలీసులు ఒకింత దురుసుగా ప్రవర్తించారు. పైగా పోలీసులు వారిపై దాడిచేశారని ఖండించారు..ఈ తరుణంల పలువురు గాయపడ్డారు.

# దక్షిణ కైలాసంలో వేద సభ

**శ్రీకాళహస్తి, మార్చి 15 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో శుక్రవారం భారీ ఎత్తున వేదసభను ఏర్పాటు చేశారు. ధూర్జటి కళాప్రాంగణంలో ఈ సభను నిర్వహించారు. ఆంధ్ర,తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి ప్రత్యేంగా వేదపండితుల్ని రపించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ వేద సభలను ఏర్పాటు చేసి నిర్వహించారు. ఆల యానికి చెందిన వేద పండితులు అలయ పారో హితులు అర్ధగిరి సార ధ్యంలో ఈ వేదసభకు సంబంధించి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మె న్ అంజూరు తారక శ్రీని వాసులు, ఇఓ నాగేశ్వం రావులు అనుమతిం చారు. మహ శివరాత్రి తరువాత వేద సభను నిర్వహించాలని శివప్రసాద్ శర్మ ఇఓతో చర్చించారు. మహాశివరాత్రి తరువాత ఏర్పాటు చేయటం ఇదే మొదటి సారి.ఇఓగా నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించిన తరువాత ఎన్నో సంస్కరణలు, ఎన్నో ధార్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ధూర్జటి కళాప్రాంగణంలో వేద పండితులు వేదాల్ని పఠిస్తుండగా సభలో పాల్గొన్న వారు తన్మయత్వంతో ఆలకించారు. కొత్త ధర్మకర్తల మండలి, కొత్త ఇఓ పర్య వేక్షణలో విజయవంతంగా జరిగిన మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలు ముగింపు సందర్భంగా 'వేద సభను' ఏర్పాటు చేయటం పట్ల పలువురు అభినందించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంచే నిర్వహింపబడుతున్న వేద సభలో పాల్గొన్న మూడు రాష్ట్రాల వేదపండితులు

**విశ్వశాంతికే వేదసభ:శివప్రసాద్ శర్మ :** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శివరాత్రి తరువాత వేద సభను నిర్వహించాలని ఇఓకు సూచించిన ఆలయ వేదపండితులు హెచ్‌వి శివప్రసాద్‌శర్మ వేదసభకు సంబంధించి వివరిస్తూ ఇది లోకకళ్యాణార్థం,లోక విశ్వశాంతి కోసం ఏర్పాటు చేసినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో రాహుకేతుదోష నివారణ పూజలు విశేషంగా జరుగుతున్నాయి. కాబట్టి ఇలాంటి సభలతో ఉపశమనం ఉంటుందన్నారు. దేశం, రాష్ట్రం, జిల్లా, మన ఊరు సుభిక్షంగా ఉండాలనే మహోన్నత లక్ష్యంతో ఆలయం తరఫున ఏర్పాటు చేశామన్నారు. 13 రోజుల పాటు ఈ దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఆలయంలో ఉత్సవర్లకు శాంతి హోమాలు, అభిషేకాలు నిర్వహించారు.

# తిరుమల సమాచారం

## వేసవిలో గోవిందుని ఆలయంపై పొగమంచు

**తిరుమల,మార్చి 15ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగా శీతాకాలంలో తిరుమలకొండపై చలి వాతావరణంలో పొంగమంచు కమ్మేయడం కనిపిస్తుంది. భారీ వర్షాలు కురిసిన రోజుల్లో ఈ పొగమంచు కొండంతా వ్యాపిస్తుంది. అయితే అందుకు భిన్నంగా వేసవికాలంలో ...మండుతున్న ఎండలతో అల్లాడిపోతున్న భక్తులకు శుక్రవారం ఉదయం 6గంటల సమయంలో తిరుమల ఆలయంపై, పరిసరాల్లో పొగమంచు కమ్మేసింది. ఈ కమనీయ దృశ్యాన్ని భక్తులు తమతమ సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

**NOTICE INVITING TENDER (NIT) - REQUEST FOR PROPOSAL (RFP)**

GVMC desires to invite RFP for "Proposal for Selection of Agency to setup a Project Management Unit (PMU) for AMRUT 2.0 and other projects of water supply and waste water sectors of GVMC". The details can be downloaded from website of www.tender.apeprocurement.gov.in.

1. Tender Notice No:49/2023-24/CE(GVMC)/SE(P-II,WSM)/EE(PD-I&IV)/Dt:15-03-2024
2. Download starting date: 16/03/2024@5:00 PM
3. Download ending date: 12/04/2024 @ 3:00 PM
4. Last date of submission of bids:12/04/2024@ 4:00 PM

For more details contact: E-mail:eepd3gvmc2014@gmail.com, Mobile No. 9848308824.

Sd/- Commissioner, GVMC



**pnb Housing Finance Limited** Ghar Ki Baat

**అనుబంధం-IV-A**

**ఇ-వేలం- స్థిరాస్తి/ల యొక్కబహిరంగ అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ద్వారా చదువదగు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం-స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

**నమోదిత కార్యాలయం : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 కస్తూరా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్స్ : 011-23357171, 23357172, 23705414, వెబ్ : www.pnbhousing.com.**
**విజయవాడ బ్రాంచ్ : #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జ్యూయలర్స్ పైన, ఎమ్.జి.రోడ్, విజయవాడ-520010 గుంటూరు బ్రాంచ్ : జి.బి.ప్రైమ్ 31-4-363, 1వ అంతస్తు, అరండేల్‌పేట్, 4వ లేన్ గుంటూరు-522002**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి కాలమ్ నెం.A యందు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు/లు)లకు నోటీసు జారీ చేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన కాలమ్ నెం.D యందు తెలుపబడిన స్థిరాస్తు(ల)ను, (కాలమ్ నెం.C యందు పేర్కొనబడిన) వానిని M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (PNBHFL)/సెక్యూర్డ్ క్రెడిటార్, నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసికొని యున్నారు మరియు దిగువ తెలుపబడిన వివరముల ప్రకారం "ఏది ఎక్కడ" ఉందో అక్కడే, ఏది ఎలాగుందో అలాగే, మరియు ఏదైతే ఉందో దానినే" ప్రాతిపదికన అధీకృత అధికారిచే వేలం ద్వారా విక్రయించబడును.సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యందు ఇట్టి తేదీ నాటికి సవరింపబడిన విధంగా గల రూల్ 8(6) మరియు 9 ప్రకారంగా కాలమ్ నెం.A యందు తెలిపిన విధంగా కేసును బట్టి రుణగ్రహీతలు/తనఖాదారులు (మృతి చెంది ఉన్నట్లయితే) వారి యొక్క రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/చట్టబద్ధవారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసినవారు లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్లు, పాలనాధికారులు, సక్సెసర్లు, అసైనీలకు నోటీసులు ఇవ్వబడుచున్నవి. మరిన్ని సవివరమైన నియమ నిబంధనల కోసం (వేలానికి సంబంధించిన) M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యందు ఇవ్వబడిన లింకును, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్‌ను అనగా www.pnbhousing.com చూడవచ్చును.

| రుణ నెం./రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత /హామీదారు(లు) /చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ చేయబడుచున్న మొత్తం & తేదీ (B) | స్వాధీనత తరహా (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు ధర (RP) (E) | బయానా (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్ (H) | ఇన్‌స్పెక్షన్ తేదీ మరియు సమయం (I) | వేలం తేదీ మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు/ కోర్టుకేసులు ఉన్నట్లయితే(K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| NHL/VJWD/0118 /474151,NHL/VJ WD/0219/654223 B.O. విజయవాడ కోటేశ్వర రావు నిమ్మల / నసిగ్నత ఎన్ | రూ. 8581684.56 20.01.2022 తేదీ నాటికి | భౌతికంగా స్వాధీనత | మొదటి షెడ్యూల్ : (Doc.No.6075/2015) గుంటూరు జిల్లా, సబ్‌రిజిస్ట్రార్, చిలకలూరిపేట యొక్క 5వ బ్లాక్, పురుషోత్తంపట్నం గ్రామం యొక్క ఐ.నం.5-727, ఐ.నం.100 దగ్గరలో వున్న స్థలం యొక్క 484 చ.గజాలు (404-68 చ.మీటర్లు) యొక్క విస్తీర్ణం. సరిహద్దులచే : తూర్పు : నిమ్మలరాముకు స్థిరపడిన ఆస్తి. దక్షిణం : రోడ్. పడమర : నిమ్మల కోటేశ్వరరావు యొక్క ఆస్తి. ఉత్తరం : AMG యొక్క భవనం. మొదటి షెడ్యూల్ : (Doc.No.6076/2015) గుంటూరు జిల్లా, సబ్‌రిజిస్ట్రార్, చిలకలూరిపేట యొక్క 5వ బ్లాక్, పురుషోత్తంపట్నం గ్రామం యొక్క ఐ.నం. 5-727, ఐ.నం.100 దగ్గరలో వున్న స్థలం యొక్క 726 చ.గజాలు (607-03 చ.మీటర్లు) యొక్క విస్తీర్ణం. సరిహద్దులచే : తూర్పు : నిమ్మల కోటేశ్వరరావుకు స్థిరపడిన ఆస్తి. దక్షిణం : రోడ్. పడమర : నిమ్మల గణపతి కుమారికి స్థిరపడిన ఆస్తి. ఉత్తరం : AMG యొక్క భవనం. | రూ. 6824000 | రూ. 682400 | 29-03-2024 ఉ.11.00గం. నుండి సా.5.00గం. | రూ. 20,000 | 22-03-2024 ఉ.10.00గం. నుండి సా.5.00గం. | 31-03-2024 మ.01.00గం. నుండి మ. 02.00గం. | తెలియదు |
| HOU/GNTR/1019 /752518, B.O. గుంటూరు, షేక్ ఖాసిమ్ మస్తాన్/ బిస్మిల్లా బిర్యాని మరియు టిఫిన్ సెంటర్, షేక్ జానీ బేగమ్ | రూ. 3828674.81 24.04.2023 తేదీ నాటికి | సింబాలిక్‌గా స్వాధీనత | సర్వే నం.120/ఏ2, సత్తెనపల్లి యొక్క ఐ.నం. (ఇల్లు ఆస్తి అయినట్లయితే) 23-1-202 యొక్క 8, విస్తరణప్లింత్ ఏరియా కలుపుకొని/ఇల్లు ఆస్తి అయినట్లయితే బిల్ట్ అప్ ఏరియా 68 చ.గజాలు గ్రామం, నగరం, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వగైరా, గుంటూరు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్-జిల్లా, సత్తెనపల్లి మునిసిపాలిటీ ప్రాంతం, సత్తెనపల్లి గ్రామం, ఐ.నం.120/ఏ2, ఎక2-09 సెంట్లులోనిది, వార్డ్ .4, ఐ.నం.23-1-20, 68 చ.గజాల యొక్క విస్తీర్ణంలో, రెండు అంతస్తుల ఆర్‌సిసి ఇల్లు స్థలంతో 650 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు, విద్యుత్ సేసి నం.3808తో సహా, అక్కడవున్న ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో.సరిహద్దులు: తూర్పు: అచ్చంపేట రోడ్ 12'-06". దక్షిణం: 15 లింక్‌ల వెడల్పు బజార్, 49'-00. పడమర: షేక్ కుడాబీ యొక్క స్థలం, 12'-06". ఉత్తరం: షేక్ మహబూబ్ సుభానీ యొక్క ఆస్తి 49'-00". | రూ. 2369000 | రూ. 236900 | 29-03-2024 ఉ.11.00గం. నుండి సా.5.00గం. | రూ. 10,000 | 22-03-2024 ఉ.10.00గం. నుండి సా.5.00గం. | 31-03-2024 మ.01.00గం. నుండి మ. 02.00గం. | తెలియదు |
| HOU/VJWD/0518 /527820,NHL/VJ WD/0518/528836 B.O. విజయవాడ పాండురంగ విఠల్ కంటె/ కంటె దుర్గా లక్ష్మి, కె.పాండురంగవిఠల్ గోల్డ్ వర్క్స్ | రూ. 4167530.85 24.04.2023 తేదీ నాటికి | సింబాలిక్‌గా స్వాధీనత | ఐటమ్ నం.1 : సంగడిగుంట, దూదీపీర్ వంతవీధి, వద్ద వున్న ఐ.నం. 21-8-44, బ్లాక్ నం.1, OLS వార్డ్ నం. 13 కలిగిన, T.S.No.113, 114&115లో 50 చ.గజాల విస్తీర్ణ భూమి పై ఆస్తి. గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం, గుంటూరు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా. సరిహద్దులచే : తూర్పు : 1. హరిగోపాల్ యొక్క ప్రహరీ గోడ 2వ ఐటమ్ జాయింట్ కాలిదారి, 18-9 అడుగులు. దక్షిణం : M. సుశీల మరియు ఇతరుల ఆస్తి, 24.0 అడుగులు. పడమర : T. ఉమామహేశ్వరరావు యొక్క ఆస్తి, ఈ ఐటమ్ యొక్క ప్రహరీ గోడ 18-9 అడుగులు. ఉత్తరం : L. సాంబశివరావు మరియు ఇతరుల ఆస్తి. ఈ ఐటమ్ యొక్క ప్రహరీగోడ 24-06 అడుగులు. ఐటమ్ నం.2 : మొత్తం విస్తీర్ణం 221.3/9 చ.గజాల విస్తీర్ణంలో 10.0 చ.గజాల విస్తీర్ణం జాయింట్ కాలిబాట. తూర్పు: మున్సిపల్ రోడ్ 12-0 అడుగులు. దక్షిణం : కె.కోటేశ్వరరావు యొక్క ఆస్తి 112.03 అడుగులు మళ్ళీ తూర్పు : ఎం.సుశీల మరియు ఇతరుల ఆస్తి 58.0 అడుగులు. మళ్ళీ దక్షిణం : ఐటమ్ నం.1 యొక్క ఆస్తి 12.0 అడుగులు పైన. పడమర : ఐటమ్ నం.1 యొక్క ఆస్తి 67.0 అడుగుల పైన. ఉత్తరం : 1.హరిగోపాల్ మరియు ఇతరుల ఆస్తి 61.09 అడుగులు. మళ్ళీ పడమర : 1.హరిగోపాల్ మరియు ఇతరుల ఆస్తి 3.06 అడుగులు. మళ్ళీ ఉత్తరం : పి.శేషగిరిరావు మరియు ఇతరుల ఆస్తి 61.09 అడుగులు. | రూ. 3411000 | రూ. 341100 | 29-03-2024 ఉ.11.00గం. నుండి సా.5.00గం. | రూ. 10,000 | 22-03-2024 ఉ.10.00గం. నుండి సా.5.00గం. | 31-03-2024 మ.01.00గం. నుండి మ. 02.00గం. | తెలియదు |

* దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A వర్తించే తగు వ్యయములు, ఖర్చులు మొ।।నవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు. **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం. K యందు తెలుపబడినవి తప్పించి మరేటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిమ్‌లు గానీ లేవు. తదుపరి అట్టి అభ్యంతరములు ఉన్నచో, అట్టి వానిని కొనుగోలుదారు/బిడ్డరు చెల్లించవలసి యుంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారు/ బిడ్డర్లు తెలుపబడిన విధంగా ఏవైనా అభ్యంతరములు ఉన్నచో వాటిని తామే స్వయంగా తెలుసుకోవలసి యుంటుంది.

1. పైన తెలుపబడిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఈ తేదీ వరకు PNBHFL/అధీకృత అధికారి సదరు ఆస్తి విక్రయించేందుకు, కేటాయించేందుకు, మరియు/లేదా అమ్మివేయుటకు ఎటువంటి ఆటంకపరిచే ఆర్డరుగానీ, మరియు కోర్టువారి ఇంజెక్షన్ గానీ లేదు.
2. కాలమ్ నెం.Kలో తెలిపిన విధంగా ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు మరియు ఆసక్తిగల పార్టీలు స్వతంత్రంగా ఏవేని అభ్యర్థనలు వగైరాలు ఉన్నవో, వానిని పర్యవేక్షించుకొనగలరు. కాని టైటిల్‌యొక్క డాక్యుమెంట్ల పరిమితిలో కాదు ఇందుకు సంబంధించిన టైటిల్ PNBHFL కార్యాలయం యందు బిడ్డింగ్‌లో పాల్గొనే ముందు టెండరు/బిడ్ దరఖాస్తునకు ముందు లేదా ఆఫర్లు ఇచ్చే మునుపు అన్ని విధాలుగా పరిశీలించి సంతృప్తి చెందేందుకుగాను లభ్యంగా గలదు. బిడ్డర్లు బిడ్ ఫారముతోపాటుగా ఈ వేలానికి సంబంధించిన అన్ని నియమ నిబంధనలపై సంతకం చేయవలసి ఉంటుంది.
3. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందలి రూల్ 9 (3) నిబంధనలను అనుసరించి, బిడ్డర్లు/కొనుగోలుదారు అమ్మకపు మొత్తం (బయానా ధరావత్తును ఒకవేళ డిపాజిట్ చేసినట్లయితే దానితో సహా) అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని చట్టబద్ధంగా జమ చేయవలసి ఉంటుంది. అట్టి దానిని అదే రోజున లేదా తదుపరి పని దినాన జమ చేయవలెను. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధన 9(2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా నిర్ణయించిన విధంగా అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని జమచేసిన మీదట మాత్రమే సేల్ నిర్ధారించబడుతుంది. మిగతా 75% మొత్తం కొనుగోలుదారునకు సేల్ కన్‌ఫామ్ చేసిన లేఖ మరియు అక్‌నాలెడ్జ్‌మెంట్ తేదీ నుండి 15 రోజులలోగా జమ చేయవలసి ఉంటుంది. విఫలమయితే ఆస్తి/సెక్యూర్ చేయబడిన ఆస్తి పునర్ విక్రయించబడుతుంది.
4. ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన కార్పొరేట్ కార్యాలయం ప్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్‌గావ్, హర్యానా 122003 యందు గల M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారికి సహాయం చేస్తోంది. వెబ్‌సైట్: www.bankeauctions.com ఆస్తి యొక్క పరిశీలనకు సంబంధించి ఎటువంటి సహాయం కోసమైనా లేదా బిడ్ డాక్యుమెంట్లను పొందేందుకైనా మరియు ఏదేని ఇతర సందేహ నివృత్తి లేదా రిజిస్ట్రేషన్ కొరకైనా, PNBHFL యొక్క అధీకృత అధికారి అయిన విజయ్ సుంద్రియాల్/రేఖమాల్యా సంప్రదించునంబరు 7428193765/9845335084, Mr. వల్లూర్ ఉదయ్ భాస్కర్ సంప్రదించు నం.9703801419, auction@pnbhousing.com సంప్రదించగలరు, www.pnbhousing.com ను చూడగలరు.

ప్రదేశము: విజయవాడ/గుంటూరు తేదీ: 16.03.2024 — సం/- అధీకృత అధికారి, M/s PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.


# సీమలో తిరిగే గుల్బర్గా-బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు చార్జీలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 15 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా, కర్ణాటకలోని గుల్బర్గా-బెంగుళూరు-గుల్బర్గాల మధ్య రైల్వే శాఖ తాజాగా ప్రవేశ పెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించిన చార్జీల వివరాలు ఇలా ఉన్నాయి.

**బెంగుళూరు నుంచి :** ధర్మవరంకు చైర్ కార్ చార్జీ ధర రూ.465లు, క ఆగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.685లు, అనంతపురంకు చైర్ కార్ చార్జీధర రూ.521లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1.092లు, గుంతకల్లు చైర్‌కార్ చార్జీ ధర రూ.637లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌చార్జీ ధర రూ.1,327లు, మంత్రాలయం రోడ్‌కు చైర్‌కార్ చార్జీ ధర రూ.748లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,559లు, రాయచూరుకు చైర్‌కార్ చార్జీ ధర రూ.787లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.1,652లు, యాద్గీర్‌కు చైర్ కార్ చార్జీ ధర రూ.893లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,854లు, గుల్బర్గాకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,009లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీధర రూ.2110లు (వీటికి అదనంగా రిజర్వేషన్, సూపర్ ఫాస్ట్, జిఎస్‌టి, కెటరింగ్ చార్జీలు అదనం)గుల్బర్గా- బెంగుళూరు-గుల్బర్గాల మధ్యలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నిలిచే స్టేషన్‌లకు కేటరింగ్ సరీ ్వసులతో కలిపి నిర్ణయించిన చార్జీల వివరాలు సైతం ఇలా ఉన్నాయి.

**గుంతకల్లు రైల్వే డి విజన్ పరిధిలోని రాయచూరు నుంచి :** మంత్రాలయం రోడ్‌కు చైర్ కార్ చార్జీ ధర రూ.380లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.705లు, గుంతకల్లు చైర్‌కార్ చార్జీ ధర రూ.605లు, కాగా ఎగ్జికూ ఊయటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,085లు, అనంతపురం చైర్‌కార్ చార్జీ ధర రూ.720లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,315లు, యలహంకకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,270లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,270లు, బెంగుళూరుకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,300లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,270లు, గుల్బర్గాకు చైర్‌కార్ చార్జీధర రూ.725లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,235లు.

**మంత్రాలయం రోడ్ నుంచి :** గుంతకల్లుకు చైర్‌కార్ చార్జిధర రూ.550లు ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.980లు, అనంతపురంకు చైర్‌కార్‌చార్జీ ధర రూ.665లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.1,215లు, యలహంకకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,205లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,095లు, బెంగుళూరుకు చైర్‌కార్ చార్జి ధర రూ.1,230లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,160లు,

# టిడిపిలో చేరిన యర్రగొండపాలెం వైఎస్సార్సీ నేతలు

### - సాదరంగా ఆహ్వానించిన లోకేష్



శుక్రవారం లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన యర్రగొండపాలెం వైసిపి నేతలు

**అమరావతి, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం జిల్లా యర్ర గొండపాలెం నియో జకవర్గానికి చెందిన పలువురు వైసిపి నేతలు టిడిపిలో చేశారు. శుక్రవారం ఉండవల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో వైసిపికిచెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు పార్టీలో చేరారు. వీరికి పసుపుకండువాలు కప్పి లోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.. రాష్ట్ర పునర్ని ర్మాణం కోసం చంద్రబాబు నాయ కత్వంపై నమ్మకం ఉంచి, పార్టీలో చేరేవారందరికీ పార్టీ తలుపులు తెరిచే ఉంటాయని లోకేష్ తెలిపారు.. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎరిక్షన్ బాబును మంచి మెజారిటీతో గెలిపించి తమ వద్దకు తీసుకురావాలని, నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. పార్టీలో చేరిన వారిలో పుల్లలచెరువు మండల పార్టీ కన్వీనర్ బోగులు వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు చిన్నపురెడ్డి రమణారెడ్డి,ఆవుల వెంకటరెడ్డి, మాజీసర్పంచ్ మాగులూరి సామేలు, ఎఎంసి మాజీ డైరెక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బోళ్ల పోలిరరెడ్డి తదితరులు ఉన్నారు.

# మాజీ మంత్రి గుమ్మనూరు పట్ల తీవ్ర అసంతృప్తి

### నియోజకవర్గంలో ఏకమవుతున్న టిడిపి ఆశావహులు

**గుత్తి, మార్చి 15 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధిష్టానం పట్ల పత్రికల్లో ప్రచురించడానికి వీలుకాని భాషాజాల ప్రయోగంపై తీవ్ర విమర్శలు గుప్పించిన, వైకాపా మాజీ మంత్రి, ప్రస్తుతం టిడిపిలో చేరిన గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గం సీటు ఆశించడం పట్ల పార్టీ వర్గాల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి పెల్లుబుకుతోంది. బెంజ్ మంత్రి, పేకాట మంత్రి, ఒక కంపెనీకి కేటాయించిన 200 ఎకరాలు తన కుటుంబీకుల పేరుపై కబ్జా చేసిన మంత్రి అంటూ గతంలో రాష్ట్రస్థాయిలో టిడిపి నేతలు విమర్శించారు. ఈ మేరకు ఆయన వ్యవహారశైలి పట్ల తగు చర్యలు తీసుకుంటామని ఆయన పేరును రెడ్‌బుక్‌లో నోట్ చేసుకున్నామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో జయరాంకు ఈ రీతిన ప్రాధాన్యత కల్పిస్తారని తేదేపా వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ఒకవైపు ఐవిఆర్ సర్వే చేపట్టడంతో పాటు ప్రసార మాధ్యమాల్లో జయరాం తాను తెలుగుదేశం అభ్యర్థిగా ప్రకటించుకోవడంతో పార్టీ వర్గాల్లో మింగుడుపడడంలేదు. 2019 నుండి ప్రతిపక్షంలో వుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నియోజకవర్గం ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్, పిఐఆర్ ట్రస్ట్ చైర్మన్ పెరుమాళ్ల జీవానందరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్, పార్టీ డాక్టర్ సెల్ విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందుతో పాటు పలువురు తటస్తులు అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో అనూహ్యంగా జయరాం పేరు తెరపైకి రావడంతో ఆశావాహులకు మింగుడుపడడంలేదు.

# రాష్ట్ర వైద్య విధానంలో విప్లవాత్మకమైన సంస్కరణలు




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 15,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ వైద్యవిధానంలో విప్లవాత్మకమైన సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ కె.బాబ్జి అన్నారు.ఆచార్య నాగారు ్జన విశ్వవిద్యాలయంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో "ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటిస్ ఇన్ హెల్త్ కేర్ మెనేజ్‌మెంట్" అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు డైరెక్టర్,విభాగాధిపతి డాక్టర్ భట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న డాక్టర్ బాబ్జి సంక్రమణ వ్యాధును వైద్యరంగం సమర్థవంతంగా ఎదుర్కొంటూనే అసంక్రమణ వ్యాధుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఆస్పత్రి నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆరు మెడికల్ కాలేజీలను నూతనంగా అందుబాటులోనికి తీసుకురానుందని పేర్కొన్నారు.ఏఎన్‌యు విసి ఆచార్య పి.రాజశేఖర్ మాటా ్లడుతూ హెల్త్‌కేర్ వ్యాపారం రానున్న కాలంలో బహుముఖంగా విస్తరించి ఉందని పేర్కొన్నారు.వైద్యం,ఔషధాలు ఆస్పత్రుల ప్రమేయం అవసరం లేని ఒక వ్యక్తి కూడా ఈ భూమిపై లేరని వివరించారు.ఆరోగ్య విఫణిలో ఉన ్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్‌లు సిద్ధంగా ఉండాలని సూచించారు.అలాగే కృత్రిమ మేధస్సు శరవేగంగా విస్తృతి చెందుతుందని అది వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులతోపాటు అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న శ్రీవేంకటేశ్వర హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వాడుకోని రంగమే నేడు లేదని పారిశ్రామిక వ్యాపార రంగాలు సాంకేతిక పరిజ్ఞానంతో పెనవేసుకున్నాయని పేర్కొన్నారు. గత కొద్దికాలంలో సిమ్స్‌లో జరిగిన కిడ్ని,కాలేయ,గుండె పరికరాల మార్పిడి ఆపరేషన్ అని పేర్కొనా ్నరు.సదస్సు డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సుకు దేశం నలుమూలల నుండి 140పరిశోధన పత్రాలు వచ్చాయని వివరించారు.




వార్త

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

-వివేకానందుడు

# పార్టీలకు చెంపపెట్టు!

ఏ దేశంలో అయినా సరే రాజకీయ పార్టీలు అందులోనూ అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలకు సమాజంలోని వివిధ ప్రముఖులు, సంస్థలు, పారిశ్రామిక సంస్థలనుంచి విరాళాలు అందుతుంటాయన్నది జగమెరిగిన సత్యం. అయితే ఎవరికి ఎంతమొత్తం విరాళాలు అందించారన్నది ఇప్పటి వరకూ గోప్యంగానే సాగింది. ఎన్నికల సంఘానికి ఈ పార్టీలు అందించే అఫిడవిట్లలో కూడా కేవలం ఆడిట్ రిపోర్టులు మాత్రమే ఉంటాయి. అందువల్ల ఏ రాజకీయ పార్టీకి ఎంతమేర విరాళాలు ఏరూపంలో అందుతున్నాయి? ఎలాంటి వ్యక్తులనుంచి అందుతున్నాయి? పారిశ్రామికవేత్తలు ఉన్నారా? కార్పొరేట్ దిగ్గజాలనుంచి ఎంత మేర ఏ రాజకీయ పార్టీకి అందుతున్నది అన్న వివరాలు ఇప్పటివరకూ అత్యంత గోప్యంగానే సాగాయి. సుప్రీం కోర్టు జారీచేసిన ఉత్తర్వులతో ఇప్పుడు ఎలక్టోరల్ బాండ్ల వ్యవస్థలో కొంతమేర పారదర్శకత వచ్చిందని అంగీకరించాలి. అసలు ఈ వ్యవస్థనే రద్దుచేయాలని అందువల్ల ఎన్నికల బాండ్ల వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని పరస్పర స్వార్థప్రయోజనాలకోసం ఈ విరాళాలు అందుతాయని, వీటిని రాజకీయ పార్టీలకు ఇవ్వడంద్వారా ఆ సంస్థలు, వ్యక్తులు అనుచిత లబ్ధిపొందడానికేనని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ వంటి సమాజాభ్యుదయ సంస్థలు, వ్యక్తులు దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంతోనే ఈమొత్తం వ్యవహారం ఇప్పుడు బాహ్యప్రపంచానికి తెలిసింది. ఎన్నికల బాండ్లజారీ వ్యవస్థ అమలుకు వచ్చినప్పటినుంచి ఇప్పటి వరకూ 11,671 కోట్లు విరాళాలుగా రాజకీయ పార్టీలు అందుకున్నాయి. ఒక లాటరీ కింగ్ ఒక్కడే 1358 కోట్ల మేర బాండ్లుకొనుగోలు చేసారంటే ఈ వ్యవస్థ ఎంతగా వేళ్లూనుకుపోయిందో అర్థంచేసుకోవచ్చు. తెలుగురాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాణ సంస్థగా వెలుగొందుతున్న దిగ్గజం కూడా 966 కోట్లరూపాయలమేర బాండ్లు కొనుగోలు చేసింది. జాతీయ పార్టీలతోపాటు ప్రాంతీయ పార్టీలకు సైతం ఈనిధులు అందుతున్నాయి. ఎందుకోసం అంటే అనుచిత లబ్ధికోసమేనని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించిన పారిశ్రామిక దిగ్గజాలు సైతం ఈ బాండ్లను కొనుగోలుచేసాయి. ఒక్క బిజెపికే ఈ మొత్తంలో 6061 కోట్లు అందడటం, ఆ తర్వాత టిఎంసికి 1610 కోట్లు, కాంగ్రెస్ పార్టీకి 1422 కోట్లు మొత్తంగా అందాయంటే ఏస్థాయిలో రాజకీయ పార్టీల విరాళాలకు డిమాండ్‌పెరిగిందో అర్థం అవుతుంది. ఇక ప్రాంతీయపార్టీలుగా బిజెడికి 776 కోట్లు, డిఎంకె 639కోట్లు, శివసేనకు 158 కోట్లు తెలంగాణలోని బిఆర్ఎస్‌కు 1215 కోట్లు, వైఎస్ఆర్‌సీకి 337 కోట్లు, టిడిపి 219 కోట్లు, ఇటీవలి కాలంలోప్రజల్లోకి చొచ్చుకునిపోతున్న జనసేనకు 21కోట్లవరకూ వచ్చాయంటే ఈపార్టీలకు ఉన్న పలుకుబడి అవగతం అవుతున్నది. ఇప్పటివరకూ పారదర్శకత లేని ఈ వ్యవస్థకు సుప్రీం హుకుంతో ఒక్కసారిగా వ్యవస్థ ఉలిక్కిపడింది. సుదీర్ఘ కాలంపాటు విచారణసాగిన ఈకేసులో అసలు ఈ బాండ్ల వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని చెల్లనేరదని అంతేకాకుండా తీసుకున్న విరాళాల వివరాలను ప్రజలకు తెలుసుకునే హక్కుసైతం ఉందని సుప్రీంచేసిన వ్యాఖ్యలు దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత శక్తివంతం చేసినట్లుగా ఉన్నాయి. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఏర్పడిన రాజకీయ పార్టీల్లో అత్యధికంగా కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలు, సోషలిస్టు పార్టీలు మాత్రమే ఉన్నాయి. వాటికి విరాళాలు సేకరించడం అనేది ఒక సిద్ధాంతంగా ఉండేదికాదు. రాను రాను వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రంగా మారుతున్న రాజకీయ పార్టీలకు నిధులు, విరాళాలు కూడాఅత్యధికంగా అందుతున్నాయి. తద్వారా అధికారంలోకి వచ్చిన తర్వాత తమపై ఎలాంటి కేసులు, విచారణలు, దర్యాప్తులు ఉండకుండా జాగ్రత్తపడేందుకు కొంత అయితే, ప్రభుత్వపరంగా తమకు అందే సదుపాయాలన్నింటిలోను ఎలాంటి అడ్డంకులు లేకుండా నిరాఘాటంగా కొనసాగించుకునేందుకు మరికొందరు ఈ విరాళాలను ఇస్తున్నారు. విరాళాల రూపంలో ఇస్తున్న ఈవ్యవస్థను మరింత గోప్యంగా ఉంచేందుకుగాను ఎన్డీయేలోనే బీజం పడింది. అప్పటి కేంద్ర ఆర్థికమంత్రిగా ఉన్న అరుణ్‌జైట్లీ ఆధ్వర్యంలో రూపకల్పన చేసిన ఎలక్టోరల్ బాండ్లు పారిశ్రామికవేత్తలు, ప్రముఖుల పేర్లను రహస్యంగా ఉంచేందుకు దోహదపడింది. సమాచార హక్కుచట్టం కింద దరఖాస్తు చేసినా కూడా సమాధానాలు వచ్చేవిధంగా లేని ఈ బాండ్ల వ్యవస్థ ఇకపై చెల్లనేరదన్న తీర్పు రాజకీయ పార్టీలకు ఒకవిధంగా షాక్ వంటిదే. 2017లో ప్రారంభించిన ఈవ్యవస్థకు ప్రభుత్వ రంగంలో ఉన్న ఒక్కభారతీయ స్టేట్ బ్యాంకునే అధీకృత ఏజెన్సీగా ప్రభుత్వం నియమించింది. సార్వత్రికఎన్నికలకు సిద్ధంఅవుతున్న తరుణంలో సుప్రీంతీర్పుతో బాహ్యప్రపంచానికి ఈ బాండ్ల వ్యవస్థగురించి తెలిసింది. ఎన్నికలప్పుడు ప్రచారానికి చేసేవ్యయాలు, నిర్వహణ, పార్టీ సమావేశాల వ్యయాలు వంటివాటికి వీటికి ఖర్చుచేస్తామని చెపుతున్న పార్టీలు సొంతభవనాలు కూడా అత్యాధునిక వ్యవస్థలతో నిర్మించుకుంటున్నాయి. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే ఎక్కువమొత్తం విరాళాలు అందుతుంటాయి. అందులోనూ ఎన్డీయే కూటమిలో బిజెపికి గతంలో ఎన్నడూలేనంతగా విరాళాలు అందాయంటే వాటిలో పారిశ్రామికవేత్త ప్రయోజనాలే అత్యధికంగా ఉన్నాయన్నది తెలిసిందే. నిన్నమొన్నటివరకూ మీనమేషాలు లెక్కించిన ఎన్నికల సంఘం ఎట్టకేలకు తన వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో ఈ మొత్తం బయటపడింది. మొత్తం మీద ఏళ్లతరబడి గోప్యంగా కొనసాగుతున్న ఈ వ్యవస్థకు సుప్రీంకోర్టు తన తీర్పుతో చెక్‌పెట్టినట్లయింది.

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



దావిన్సి

# ప్రజావాక్కు



### ఉపాధ్యాయుల అక్రమ బదలీలు ఆపాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు అక్రమంగా సిఫార్సు బదలీలు చేపడుతోంది. ఉపాధ్యాయసంఘాలు, ఉపాధ్యాయులు పోరాడి సాధించుకున్న కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడుస్తూ అక్రమంగా ఉపాధ్యాయ బదలీలకు ప్రభుత్వం పాల్పడుతోంది. ఈ విద్యాసంవత్సరం రేషనలైజేషన్ ఫలితంగా ఉపాధ్యాయులు తమ పోస్టులు కోల్పోయారు. దాని ఫలితంగా పని సర్దుబాటు పేరుతో సూదర ప్రాంతాలకు ప్రభుత్వం ఉపాధ్యాయులను బలవంతంగా పంపించింది. పోస్టులు కోల్పోయి పనిసర్దుబాటుతో ఉన్నఉపాధ్యాయులు తమకు అనుకూలంగా ఉన్న స్కూళ్లుబదలీ అవుతామా దూరంగా ఉండే స్కూళ్లకు బదలీ అవుతామా అనే ఆందోళనలో ఉన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం తమకు కావలసిన వారికి అక్రమ బదలీలు చేస్తూ కౌన్సిలింగ్ విధానానికి విఘాతం కలిగిస్తుంది. అవి కూడా పట్టణ ప్రాంతాలలో అధిక ఇంటి అద్దె అలవెన్సు లభించే ప్రాంతాలకు ఈ బదలీలను చేస్తున్నది. ఈ బదలీ సిఫార్సు ఆపాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

రోజురోజుకు వాతావరణంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటానికిఎక్కడికక్కడ పెచ్చరిల్లుతున్న ప్లాస్టిక్‌వ్యర్థాలే కారణం. ప్లాస్టిక్ వ్యర్థాల మీద ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సమరాన్ని ప్రకటించాలి. ప్లాస్టిక్ కవర్లు, పెట్టెలు, ప్యాకింగ్ వంటి వాటిని నియంత్రించడానికి గట్టి చర్యలు చేపట్టాలి. పనికిరాని ప్లాస్టిక్‌వస్తువుల పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహనపెంచడానికి అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### వికలాంగులకు ఇందిరమ్మ ఇళ్లు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వికలాంగులకు ప్రతి వంద నియమాకాల్లోఐదుశాతం రిజర్వేషన్‌సౌకర్యం కల్పించాలి. మహిళలపేరఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వికలాంగుల భార్యల పేరును వికలాంగుల కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించాలి. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గంలో 3500ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి వికలాంగుడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.

-రాపాక రవీందర్, జనగామ

### నిధులు కేటాయించాలి

తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీ లేకవిశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీల్లో ఇంచార్జి విసిలతో, కాంట్రాక్టు అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు. రెండు రాష్ట్రప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం చేసి వాటిని అభివృద్ధి దిశగా నడిపించాలని అశేష విద్యార్థి లోకం కోరుతోంది. అధ్యాపకుల నియామకాలు చేపట్టకపోవడం, రిసెర్చ్‌గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలు పక్కదారిపట్టాయి. అభివృద్ధి, నాణ్యతలేక ప్రమాణాలు దిగజారిపోయి ర్యాంకింగ్‌లో పడిపోతున్నాయి. ఫలితంగా క్యాంపస్ రిక్రూట్మెంట్‌లో కూడా మన ఉన్నత విద్యాసంస్థలు క్రమంగావెనుకబడిపోతుండడం దురదృష్టకరం. పేదవర్గాల విద్యార్థులను పరిశోధనలు చేయడానికి ప్రోత్సహించాలి. నేషనల్ ఫెలోషిప్స్ రానివిద్యార్థులకు నెలకు రూ.25వేల పీజీ విద్యార్థులకు నెలకు ఐదు వేలు ఫెలోషిప్ ఇవ్వాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### నీటి కొరతను అధిగమించాలి

ఎండాకాలం మొదలై అప్పుడే నీటి సమస్యలు మొదలయ్యాయి. పంటలు ఎండిపోతున్నాయి. తెలంగాణకు అపారమైన సంపద అయిన 46531 చెరువులు కాకతీయుల జల సంకల్పంతో మొదలైన ఈబృహత్తర వారసత్వాన్ని మోస్తూ ప్రారంభించిన చెరువుల పూడికతీత ద్వారా దాదాపు30వేల చెరువులు పూర్తి అయినవి. కాబట్టి వాటిని నింపండి. తెలంగాణకు ఉండే ప్రత్యేకతచెరువులు కూడా20నుండి 25టిఎంసిల సామర్థ్యంతో ఉండేవి. కాబట్టి వాటిని నింపితే వేల ఎకరాల సాగు సాధ్యం అవుతుంది. ముఖ్యంగా ఇవ్వాల దక్షిణ తెలంగాణ ఎండిపోయే పరిస్థితి ఉన్నది. నీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

### అతిక్రమిస్తున్న రూల్స్

ట్రాఫిక్‌రూల్స్ బహు బాగుగా ప్రకటించారు. అందరూ చదువుకుంటేనే ఉన్నారు. మరి చాలా మంది ఎందుకు పాటించడం లేదు అంటే అది మళ్లీ సరిగ్గా పోలీసు శాఖ వారు దాన్ని కచ్చితంగా అమలు పరచలేకపోతున్నారు. ప్రతిచోట అనవసర యూటర్న్‌లు పెట్టేసిచేతులు దులుపేసుకుంటున్నారు. మాల్స్ దగ్గర పార్కింగ్ వరెస్ట్‌గా తయారైంది. ఈ అవకతవలకపై దృష్టిపెట్టి అప్పుడు ట్రాఫిక్ కంట్రోల్ చేస్తే మంచిది.

-జి. సీతారామయ్య, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఎన్నాళ్లీ కంచి గరుడ సేవ?

**పార్టీని నమ్ముకొని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండా మోస్తూ పార్టీకి, ప్రజలకు సేవ చేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏ కోణంలో చూసినా ధర్మంకాదు. కనీసం మార్కెట్ కమిటీలు, అలాగే దేవాలయాల ధర్మకర్తల మండళ్లు, కార్పొరేషన్ల ఛైర్మన్‌ల తదితర పదవుల ఎంపికల్లోనూ ఏళ్లతరబడి సేవలు అందిస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అలాంటి పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినో, వారసులనో అందలమెక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి. కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీ పరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియంది కాదు. కార్యకర్తలులేని పార్టీ పునాదులు లేని భవనంలాగా ఎప్పటికైనా కూలిపోయి కనుమరుగుకాక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతాం' అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి. ధర్నాలంటారు, రాస్తారోకోలు అంటారు. పార్టీ జిల్లా స్థాయి సమావేశాలంటారు, కార్యకర్తల మీటింగ్‌లంటారు, శిక్షణ తరగతులంటారు. పార్టీ విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలంటారు. బహిరంగ సభలకు జనాన్ని తరలించుకురావాలంటారు. ఇలా ఒక్కటేమిటి యేడాది పొడవునా ఏదో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తూనే ఉంటారు. పైకి ఏమనలేకపోయినా, జీతం భత్యంలేని ఈ కంచి గరుడ సేవ ఇంకెన్నాళ్లు అనుకునే వారిసంఖ్య ఎక్కువైపోతున్నది. ముఖ్యంగా దిగువశ్రేణి నాయకులకు ఆర్థికభారం ఎలా భరించాలన్నది సమస్యగా పరిణమిస్తున్నది. కొందరు కార్యకర్తలు ఇళ్లు ఒల్లూ గుల్లచేసుకొంటున్నారు. అయినా ఏ నాటికైనా తమ సేవలను గుర్తించలేకపోతారా? ఏదో పదవి రాకుండాపోతుందా? అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. గతంలో ఇలా రాజకీయ కార్యకర్తలుగా జీవనం ప్రారంభించినవారెందరో సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా, ఎమ్మెల్యేలుగా, పార్లమెంటు సభ్యులుగా, కేంద్రమంత్రులుగా ముఖ్యమంత్రులుగా కూడా ఎదిగినవారెందరో ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీ విడిపోయి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు కార్యకర్తలే నాయకత్వం వహించి పెద్దపెద్ద పదవులకు ఎదిగారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో నూతన నాయకులు పుట్టుకొచ్చారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆనాడు వెనుకబడిన తరగతుల వర్గాల నుంచి ఎందరినో నాయకులుగా తీర్చిదిద్దింది. అలా నాయకులుగా ఎదిగినవారెందరో అటు పాలనలోనూ, ఇటు ప్రజాభిమానం పొందడంలోనూ గుర్తింపు కలిగిన స్థానం పొందగలిగారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఎందరో కార్యకర్తలు మంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎదిగారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఎందరో కార్యకర్తలు దశాబ్దాల తరబడి పార్టీ జెండాలు మోస్తూ నాయకత్వం ఇచ్చిన ఆదేశాలను తు.చ తప్పకుండా పాటిస్తూ అవిరామంగా కృషిచేస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు తమ సేవను గుర్తించకపోతారా అనేది వారిలో ఉన్న తపన, ఆరాటం, ఆశ. కానీ పరిస్థితులు మారిపోయాయి. యువతకు ప్రాధాన్యత అంటే కుమారులనో, అల్లుళ్లనో నాయకుల ముందు పెడుతున్నారు. మహిళలు అంటే కుమార్తెలనో, భార్యల పేర్లో చెబుతున్నారు. రాజకీయ వారసులు రానురాను ఎక్కువైపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాన్య కార్యకర్తలకు భవిష్యత్తులో కూడా కనుచూపు మేరలో అవకాశాలు కన్పించడం లేదు. పెద్ద పెద్ద పదవుల సంగతి దేవుడెరుగు గ్రామ, మండల స్థాయి పదవులకు కూడా ఈ సంప్రదాయం విస్తరిస్తున్నది. అందరికి పదవులు ఇవ్వడం అనేది సాధ్యమయ్యేపనికాదనేది వాస్తవచ్చు. అసలు ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానంతో పదవులు ఎంపికచేసే రోజులకు కాలం చెల్లిపోయింది. గెలుపు గుర్రాలకోసమే అన్వేషణ. ఆర్థిక స్తోమత ఉందా? ఖర్చు పెట్టగలిగే శక్తి ఉందా? కులబలం ఏమిటి? ఏ నాయకుడికి తోకగా, బాకాగా, బంటుగా వ్యవహరిస్తున్నారనే చూస్తున్నారు తప్పప్రజలకు, పార్టీకి అంకిత భావంతో పని చేసే వారిని పట్టించుకునే రోజులు పోయాయి. రాజకీయమే ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. పెట్టుబడులు పెట్టడం, ఎన్నికల్లో గెలవడం, తిరిగి రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా మారింది. ఆర్థిక, అంగబలం ఉన్నవారు మాత్రమే ఈ విషవలయంలోకి రాగలుగుతున్నారు. సామాన్యులెవరూ ఆవైపు కన్నెత్తిచూసే ధైర్యం చేయలేకపోతున్నారు.

**ఒక్క మాట**

ప్రజలతో సంబంధం లేనివారునేరుగా మంత్రులైపోతున్నారు. ఇక్కడా, అక్కడా అని కాదు. దేశవ్యాప్తంగా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. వార్డు మెంబర్‌గా కూడాపోటీ చేసి గెలవలేనివారు రాజ్యసభ సభ్యులుగా ఎదిగి ఢిల్లీ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. ఇదేదో కొత్త విషయంకాదు. అందరికి తెలిసిందే. కానీ ఈ సంప్రదాయం రానురాను శృతిమించిపోతున్నది. రాత్రికిరాత్రే పార్టీలు మార్చే సంప్రదాయం పెరిగిపోతున్నది. ప్రత్యర్థిపార్టీలోఉండి విమర్శలు కురిపించి తెల్లవారేసరికి పార్టీమార్చి అధికారంవైపు మొగ్గచూపుతున్నారు. ఈశిక్షణలు, సిద్ధాంతాలు, మేనిఫెస్టోలుఎందుకు అనే అనుమానాలు రాకతప్పదు. ఒకవేళ పార్టీ సిద్ధాంతాలను, క్రమశిక్షణ, ప్రజాసేవల గురించి శిక్షణ ఇవ్వాల్సి వస్తే ముందుగా పదవులు వెలగబెడుతూ, పార్టీపరువు, ప్రతిష్టను బజారున పెడుతున్న పెద్దలకు ఇవ్వాలి. పార్టీలోనే ఉంటూ గోతులు తవ్వే నాయకులకు ఇవ్వాలి. అవకాశం రాకపోతే కప్పదాట్లకు సిద్ధపడే నేతలకు ఇవ్వాలి. కానీ ఎన్ని శిక్షణలు ఇచ్చినా, ఎన్ని నిబంధనలు పెట్టుకున్నా పాటించేవారే లేకుండాపోతున్నారు. దశాబ్దాలపాటు రాజకీయాల్లో ఉండి ప్రజాభిమానం చూరగొని ఎన్నికైన సీనియర్ నేతలుకూడా కప్పదాట్లకు పాల్పడుతుండడం అత్యంత దురదృష్టకరం. కొందరు నేతలు తమవ్యాపారాల రక్షణ, విస్తరణ కోసం, మరికొందరు వారసులపై వాత్సల్యంతో వారిని ఎన్నికల్లో దింపేందుకు తమ వంతుకృషి చేస్తున్నారు. ఇలా రకరకాల కారణాలతో పార్టీలు మార్పిడికి తెగబడుతున్నారు. ఇక సభ్యత్వ కార్యక్రమం అంటూ కార్యకర్తలతో అన్ని పార్టీలు చేయిస్తున్నారు. వాస్తవంగానే ఎంత మంది ప్రజలు పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకొని మనస్ఫూర్తిగా విశ్వసించి ఆకర్షితులై సభ్యత్వం తీసుకుంటున్నారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే అర్థం అవుతుంది. ఈ సభ్యత్వరుసుము ఎవరు కడుతున్నారు? నిజంగా పార్టీలో చేరుతున్నవారే కడుతున్నారా? వారి పేర్లపై మరెవరైనా కడుతున్నారా? తదితర అంశాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించగలిగితే ఎన్నో వాస్తవాలు తెలుస్తాయి. ఈ పార్టీ, ఆపార్టీ అని కాదు. అన్ని పార్టీల్లోనూ దాదాపు ఇదేపరిస్థితి నెలకొనిఉంది. ఇక క్రమశిక్షణఅన్నది చాలాపార్టీలు ఏనాడో మరిచిపోయాయి. అంతర్గత ప్రజాస్వామ్యానికి అది సంకేతమని సర్దిచెప్పుకుంటున్నా క్రమశిక్షణ నేతిబీరకాయలోని నీతిచందంగా మారిపోయింది. ఒక్కవిషయం పార్టీకి నష్టం తెచ్చేవారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా మనవాడే కదా అని సర్దుకుపోతే మళ్లీ మళ్లీ ఇవి జరుగుతూనే ఉంటాయి. పార్టీ ప్రజల్లో చులకన అవుతుంది. ఇంటి దీపం అని ముద్దుపెట్టుకుంటే మూతి కాలక తప్పదనే విషయం విస్మరించకూడదు. క్రమశిక్షణ విషయంలో విఫలమై ప్రజలకు దూరమైనపార్టీలు, నేతలు ఎందరో ఉన్నారు. ప్రజల్లో ఎంతోచైతన్యం వచ్చింది. ప్రతినాయకుడిపార్టీని కదలికలు ప్రవర్తన చర్యలు ప్రజలు వెయ్యికళ్లతో గమనిస్తున్నారు. ముఖ్యంగా కష్టం కలిగినప్పుడు పార్టీని వదిలివెళ్లి, ఇష్టం వచ్చినప్పుడు తిరిగి రావొచ్చనే దుస్సంప్రదాయానికి అడ్డుకట్ట వేయాలి. అధికారంలో ఉన్నప్పుడు సకల సౌకర్యాలు అనుభవించి ఆర్థికంగా స్థిరపడి అధికారం కోల్పోగానే అంతవరకు తాము విమర్శించిన, వ్యతిరేకించిన పార్టీలోకి దూకేది కార్యకర్తలుకాదు కొందరు నేతలే. తాజాగా దేశంలో జరుగబోతున్న ఎన్నికల సందర్భంగా ఈ పార్టీమార్పులు ఏ స్థాయిలో జరుగుతున్నాయో ప్రత్యేకంగా చర్చించాల్సిన పని లేదు. పేర్లురాసి ఇబ్బంది పెట్టడం ఎందుకుకానీ వారె వరో? వారి చరిత్రఏమిటో ప్రజలకు తెలియందేమీకాదు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు ఆలోచించాలి. పార్టీని నమ్ముకొని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండామోస్తూ పార్టీకి, ప్రజలకు సేవ చేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏ కోణంలో చూసినా ధర్మంకాదు. కనీసం మార్కెట్ కమిటీలు, అలాగే దేవాలయాల ధర్మకర్తల మండళ్లు, కార్పొరేషన్ల ఛైర్మన్‌ల తదితర పదవుల ఎంపికల్లోనూ ఏళ్లతరబడి సేవలు అందిస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అలాంటి పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినో, వారసులనో అందలమెక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి. కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీపరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియంది కాదు. కార్యకర్తలులేని పార్టీ పునాదులు లేని భవనంలాగా ఎప్పటికైనా కూలిపోయి కనుమరుగుకాక తప్పదు. •

# పౌరసత్వ చట్టం అమలు సబబే!


కనుమ ఎల్లారెడ్డి

ఇటీవల భారతీయ జనతాపార్టీ తీసుకువచ్చిన పౌరసత్వ చట్టం తీసుకువచ్చింది. తరతరాలుగా పాక్, బంగ్లా, అఫ్ఘానిస్థాన్ దేశాలలో మైనారిటీలు చాలా బాధలకు గురవుతున్నారు. వారి స్వేచ్ఛకు ఆటంకం కలుగుతోంది. హక్కులు అనుభవించలేకపోతున్నారు. ఈ దిశలో భారత్ వారిని అక్కున చేర్చుకోవటంలో తప్పేముంది. మానవతా దృక్పథంతోనే బిజెపి ఈచట్టం చేసింది. వాళ్లు ఆయాదేశాలలో అణచివేయబడుతున్నారు. వారి బాధలు, ఇక్కట్లు చూడలేక వాళ్లకు భారత పౌరసత్వం ఇవ్వడానికి చట్టంచేసింది. అలాగే ఈ చట్టంలో మహమ్మదీయులకు కూడా అవకాశం కల్పించి ఉంటే బాగుండేది. వాళ్లు భారత పౌరసత్వం తీసుకోవచ్చు అనిచెబుతూ ఈ చట్టంలో వాళ్లని తప్పించడం ఒకటే లోపం. ఏదో కారణాల వలన ఆయా దేశాలకు వెళ్లిన క్రైస్తవులు, బౌద్ధులు, పార్శీలు, హిందువులు తిరిగి భారత్‌లో కలవటం, భారత్‌లో ఉండే మతసహనం, స్వేచ్ఛ వారికినచ్చి భారత పౌరసత్వం పొందుతున్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం గమనించే వారికి న్యాయం చేసింది. ముస్లిం వాళ్ల మత స్వేచ్ఛకు అనుగుణంగానే ఆయా దేశాలలో ఉన్నవారు వారికి వచ్చినముప్పేమీ లేదు. ముఖ్యంగా హిందువులు, క్రైస్తవులు, వివక్షకు గురవుతున్నారు. హిందూ లేదా క్రైస్తవ అమ్మాయిలను బలవంతంగా వివాహం చేసుకోవడం, ఎత్తుకుపోవడం వివిధ ప్రసార, ప్రచార మాధ్యమాలలో చూస్తున్నదే. పాక్‌లో గతంలో ఒకే హిందువు డానిష్ కనేరియా మాత్రమే క్రికెట్‌లో ఉన్నాడు. తరువాత మరో హిందువు కాని, క్రైస్తవుడు కాని లేరు. ఆ బాటలోనే బంగ్లా, అఫ్ఘానిస్థాన్ దేశాలలో ఒక్క హిందువు కాని క్రైస్తవుడు కాని కనపడరు. పాక్‌లో ఈ మధ్యకాలంలో ఎవరూ అగుపడటం లేదు. అంటే వాళ్లలో ప్రతిభ ఉన్నా, అక్కడి ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయి. భారత్‌లో అటువంటిది ఏమీలేదు. అన్నిమతాల వారికి ప్రతిభ ఉంటే వెలుగులోకి వస్తున్నారు. వారిని ప్రోత్సహిస్తున్నారు. క్రీడలలో మనం ఇది చూస్తున్నదే. ఆటలలోనే ఈ విధంగా చిన్నచూపు ఉంటే, ఇక వారి హక్కులకు అక్కడి దేశాలు ఏ మాత్రం విలువ, గౌరవం ఇస్తున్నాయి. భారత్‌లో హిందువు కాని, ముస్లిం కాని, క్రైస్తవులు కానీ ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవడం లేదు. మతస్వేచ్ఛ, మత సహనం, సామరస్యం ఇక్కడ ప్రధానం. అన్ని మతాల వాళ్లు కలిసి ఉంటారు. వారి వారి ప్రార్థనా స్థలాలకు కూడా వెళతారు. అదే ఆయా దేశాలలో ఇటువంటి సహనం లేదు. కొన్ని కట్టుబాట్లతో వాళ్ల ఇష్టాయిష్టాలను హరించి వేశారు. అది తాళలేకనే చాలా మంది భారత్‌వైపు చూశారు. భారత్‌లోకి వచ్చారు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం గమనించి వారి ప్రయోజనాలను కాపాడాలి. వారి హక్కులకు భంగం వాటిల్లకూడదని వారికి భారత్‌లో ఉండటానికి, ఆస్తులు కొనుగోలు చేయడానికి, స్థిరనివాసం ఏర్పరచుకోవడానికి బిజెపి ప్రభుత్వం పౌరసత్వం చట్టంతెచ్చింది. ఇందులో భయపడవలసిన విషయం ఏముంది? మన భారతీయులు ఎంతో మంది ప్రస్తుతం వివిధ దేశాలలో పౌరసత్వం కోసం ఎదురుచూస్తున్నారు. వారికి పౌరసత్వం రావాలి అంటే కొన్ని యేళ్లుపడుతుంది. కాని మనదేశంలో నిర్దిష్టంగా కొన్ని సంవత్సరాలు నివాసం ఉంటే వారికి భారతపౌరసత్వంఇస్తున్నారు. అటువంటిదే ఈ సిటిజన్ అమ్మెండ్‌మెంట్ యాక్ట్ (సిఎఎ). ఇది ఎన్నికల స్టంట్ అని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అది వాటికి మామూలే. వివిధ సంస్కరణలు చేయమంటారు. చేస్తే గగ్గోలు పెడతారు. 370 ఆర్టికల్‌పై అదే విధంగానే విమర్శ. కాని ప్రజాప్రయోజనాల దృష్ట్యా బిజెపి విమర్శలు సహించి, అమలు చేసింది. ప్రతి దానికి అడ్డు చెప్పడం కొన్నిపార్టీలకు అలవాటే. ఏదిఏమైనా పౌరసత్వ చట్టం వీగిపోదు. •

# సమాజ గతికి చోదకశక్తి పుస్తక పఠనమే!

డాక్టర్ నీలం సంపత్


కాలం వాయువేగ, మనోవేగాలను మించిన వేగంతో మారుతోంది. సమాచార సేకరణ కోసం, విజ్ఞాన సముపార్జన కోసం, వ్యక్తిత్వ వికాసం కోసం, తమ జీవిత లక్ష్యాల సాధన కోసం ఎంపిక చేసుకున్న మార్గాల్లో విజయవంతంగా పయనించడానికి అవసరమైన తోడుగా కొనసాగే పుస్తకపఠనంపై ఆధారపడే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. యాభై అరవై ఏళ్ల క్రితం కాసింత చదువరులైన వారి ప్రతి ఇంట్లో దినపత్రికలూ, ఆర్థిక వెసులుబాటును బట్టి వారపత్రికలూ, మాసపత్రికలు సైతం కనబడేవి. తెలుగు రాష్ట్రాలలో ప్రతి ఇంట్లో పెద్ద బాలశిక్షతోపాటు ఇంగ్లీష్ తెలుగు భాషలకు సంబంధించిన శబ్దకోశాలు, వ్యాకరణ పుస్తకాలు, పురాణాలు, ఇతిహాస గ్రంథాలు, నవలలతోపాటు వారు అవలంబిస్తున్న మతానికి సంబంధించిన పవిత్ర మత గ్రంథాలు సైతం బుక్ షెల్ఫ్‌లలో కనపడితమ దర్పాన్ని ప్రదర్శించేవి. చివరకు ఆ రోజుల్లో ప్రయాణాలు చేసేటప్పుడు సైతం ప్రతి చదువరి చేతిలో అనివార్యంగా దినపత్రిక లేదా మరోమ్యాగజైన్ లేదా పుస్తకం హస్త భూషణంగా కొనసాగేది. మానజీవనం నుండి పుస్తకాలు కనుమరుగయ్యే పెనుప్రమాదం ముంచుకొస్తోంది. వాటి స్థానంలో వచ్చిన ఇంటర్‌నెట్ ఆర్టిఫీషియల్ ఇంటలీజెన్స్ ఊపిరిగా ఐదుగెగా బెట్లూ, అంతకు మించిన వేగంగా ఆండ్రాయిడ్ ఫోన్లూ, ట్యాబులూ, కంప్యూటర్లూ, ల్యాప్‌టాప్‌లోనికి చొరబడి పుస్తక పఠనం అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. మొబైల్ ఫోన్లే హస్తభూషణంగా మారి ముఖపుస్తకం మోజు పడుతున్న మెజార్టీ రీడర్ల అసలు పుస్తకాలను కాదని ఆన్‌లైన్ వలలోపడి విలవిల్లాడుతున్న వైనం ఆందోళన కలిగిస్తుంది. పిల్లల జీవితాల్లో తొలి బడిగా భావించే అమ్మబడిలోనే నాన్నతోడుగా అక్షరాభ్యాసం ప్రారంభమైన క్షణం నుండి అత్యున్నత మానవీయ, నైతిక విలువలను అందించే బొమ్మల కథలతో కూడిన చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు లాంటి మ్యాగజైన్‌లను బాల్యం నుండే పిల్లలు చదివేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ముందుగా తల్లి దండ్రులదే. ఆ తర్వాత పాఠశాలల్లో ఉపాధ్యాయులదేనని చెప్పక తప్పదు. మనో విజ్ఞానశాస్త్ర నియమాల ప్రకారం పుస్తక పఠనం ఐదు జ్ఞానేంద్రియాలను ఉత్తేజపరిచి చదువరుల మేధోవికాసానికి, మనోవికాసానికి బాటలు వేస్తుంది. మానవ జీవన పరిణామ క్రమంలోతుల్లోకి తొంగి చూసి గత చరిత్రను అధ్యయనం చేయడం ద్వారా వర్తమానంలో అత్యుత్తమ మానవులుగా ఎలా జీవించాలో తెలియజేస్తూ భవిష్యత్‌లో మరింత గొప్ప ఆదర్శవంతమైన జీవితాలను గడవడానికి అవసరమైన పునాదులను వేసే శక్తి పుస్తక పఠనానిదే. వినోదం కోసం, విజ్ఞానం కోసం, మానసిక ఉల్లాసం కోసం గతంలో పుస్తక పఠనమే ఏకైక ఆధారంగా వుండేది. కాని ఇప్పుడా స్థానాన్ని ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లు పూర్తిగా తమ స్వాధీనంలోకి తీసుకున్నాయనే సత్యాన్ని అంగీకరించక తప్పదు. సోవియట్ యూనియన్లో ఓ వినూత్న మార్పుకు శ్రీకారం చుట్టిన అమ్మ నవలా రచయిత మక్సీ



మ్ గోర్కీ మాటల్లో నేను చదివిన పుస్తకాలు నా మనస్సుకూ, హృదయానికి రెక్కల నిచ్చాయి. నేను బురద నుండి బయట పడడానికి ఎంతో తోడ్పడ్డాయి. పుస్తకాలు చదవకపోతే నాచుట్టూ వున్న మౌఢ్యంలోనూ, నీచంలోనూ మునిగిపోయి వుండే వాడిని, విశాలమైన ప్రపంచ దృశ్యాలను నా ముందు పరిచాయి కాబట్టే ఆ పుస్తక పఠనం ద్వారానే నేను స్థాయికి ఎదిగానని చెప్పడం పుస్తకపఠనం సామాన్య వ్యక్తులను సైతం గొప్ప మేధావులుగా తీర్చిదిద్దుతుందనే సత్యం తేటతెల్లమౌతోంది. మానవ నాగరికత పరిణామ క్రమంలో అడుగడుగునా ఆ కాలపు మానవులు తమ మనుగడను సుస్థిరం చేసుకోవడానికి ఉపయోగించుకున్న ఆచారవ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదాయాలతో పాటు తమ వికాసానికి అవరోధంగా నిలిచిన అనేక సామాజిక దుర్మతలపై పోరాడిన తీరు తెన్నులను, అందుకు ఎంపిక చేసుకున్న విధానాలను చరిత్ర అధ్యయనం ద్వారానే తెలుసుకునే అవకాశమున్న నేపథ్యంలో చరిత్ర గతిని తెలుసుకోవడం కోసం పుస్తక పఠనం అనివార్యంగా భావించక తప్పదు. భారతీయ వారసత్వం, సంస్కృతీ సాంప్రదాయాల ఔన్నత్యంతో పాటు శాస్త్రీయ విజ్ఞానంలో సాధించిన అద్భుత చారిత్రక విజయాలను సింహావలోకం చేసి రేపటి తరానికి వెలకట్టలేని వారసత్వ సంపదగా అందించాలంటే బుక్ రీడింగ్ ఏకైన మార్గంగా భావించ తప్పదు. బ్రిటీష్ పాలకుల సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో ఐరోపా, యూరప్ దేశాలలో జరిగిన స్వాతంత్ర్య పోరాటాలను, తద్వారా సాధించిన విజయగాథలనూ గ్రంథాలయ ఉద్యమం ద్వారా దేశ ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యవంతులుగా మార్చి స్వాతంత్ర్య సాధన కోసం సంసిద్ధులను చేసిన క్రమం బహిరంగ రహస్యమే. మానవ మేధస్సుచే ఆవిష్కరించబడిన శాస్త్రీయ విజ్ఞానాన్ని, ద్వారా సృష్టించబడిన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, దాని అద్భుత సృష్టిగా రూపుదాల్చుకున్న ఆర్టీ ఫీషియల్ ఇంటలీజెన్స్‌ని గరిష్ఠ స్థాయిలో ఉపయోగించుకోవడం ద్వారా సామాజిక నిర్మతినీ, నాగరికత పరిణామక్రమంలో భాగంగా మానవాళి తమను తాము మరింత మంచి మానవులుగా తీర్చిదిద్దుకోవడానికి అవసరమైన మేరకు విద్యా సముపార్జన కోసం, అద్భుతమైన కెరీర్‌ని ఎంపిక చేసుకొని దానిని సాధించడం కోసం, పరిశోధనల కోసం సదరు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సమాచార సేకరణ, విశ్లేషణ ద్వారా సమగ్ర ప్రణాళికల రూపకల్పన జరగాల్సిందేననే దానిపై భిన్నాభిప్రాయాలకు ఆస్కారమేలేదు. అయితే ఈ నేపథ్యంలో ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందిన దేశాలలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధిచెంది గదికో ప్లాస్మా టి.వి. మనిషికోఐఫోన్, అత్యంత వేగవంతమైన ఇంటర్‌నెట్ సదుపాయం అందుబాటులో వున్నప్పటికీ పుస్తక పఠనంపట్ల వారిఆసక్తి చెక్కుచెదరలేదనడానికి వారింట్లో షెల్ఫ్‌లలో కుప్పలు కుప్పలుగా కొలువు తీరిన పుస్తకాలే ఉదాహరణగా చెప్పక తప్పదు. ప్రతి విషయంలో వేలం వెర్రిలా ప్రాచ్య, పాశ్యాత్య నాగరితకలను అనుకరించే భారతీయులు పుస్తకపఠనం విషయంలో వారు చూపుతున్న శ్రద్ధాసక్తులను గమనించి ఆచరిస్తే మంచిదనే బుద్ధి జీవుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ఆధునిక ప్రపంచంలో పుస్తక పఠన ప్రయోజనాలు ఈతరం పిల్లలకు చేరాల్సిన బాధ్యతలో భాగంగా పాలకులు పుస్తక పఠనాన్ని అనివార్యంగా పాఠ్యప్రణాళికలో చేరాల్సిందే. అదే విధంగా దేవాలయాలకు మించి గ్రంథాలయాల సమగ్ర అభివృద్ధి కోసం సమృద్ధిగా నిధులను కేటాయించాలి. అన్ని విద్యా సంస్థల్లోనవిద్యార్థుల్లో బుక్ రీడింగ్‌నీ, విశ్లేషణనూ, రివ్యూ రైటింగ్‌ను ప్రోత్సహిస్తూ విజేతలకు బహుమతులుగా మంచి పుస్తకాలనే అందించాలి. •

# రూ.కోట్లు విలువచేసే ఇంటి స్థలాలను పేదలకు అందించాం : వైకాపా ఎం.పి, ఎమ్మెల్యే

నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణంలో కోట్ల రూపాయల విలువ చేసే ఇంటి స్థలాలను పేదలకు అందజేసిన ఘనత వైకాపాకే దక్కుతుందని ఎం.పి.ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శుక్రవారం పల్నాడు రోడ్డులోని చెక్‌పోస్ట్ వద్ద కాకుమాను చిన్నపేరిరెడ్డి విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పేదలకు ఇళ్ళ పట్టాలను వారు అందజేశారు. అనంతరం ఎం.పి, ఎమ్మెల్యేలు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని అభివృద్ధిని, సంక్షేమాన్ని పేదల ఇళ్ళకు నేరుగా



అందించిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డిది అన్నారు. ఇళ్ళ పట్టాలు ఇవ్వడంతో పాటు వారి భవిష్యత్తు అవసరాలను తీర్చే విధంగా ఇంటి స్థలాలు ఉపయోగపడాలని, ప్రభుత్వమే తన సొంత ఖర్చుతో రిజిస్ట్రేషన్ వైకాపా ప్రభుత్వం చేసి ఇస్తుందన్నారు. విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు మన రాష్ట్రాన్ని చూసి దేశంలోని ఇతర రాష్ట్రాలు, పార్టీలు అనుసరించేందుకు ముందుకు రావడం గొప్ప విశేషమని ఎం.పి.అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు తెలియజేశారు. అదే విధంగా మాజీ కౌన్సిలర్ కాకుమాను చిన్నపేరిరెడ్డి విగ్రహావిష్కరణ ఎంతో సంతోషమన్నారు. ఆయన ప్రజా ప్రతినిధిగా, పట్టణ ప్రముఖునిగా అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు. కార్యక్రమంలో మానవహక్కుల కమీషన్ మాజీ ఛైర్మన్ కాకుమాను పెదపేరిరెడ్డి, కాకుమాను సదాశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన 'కన్నా'

సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త : మండలంలోని రెంటపాళ్ళ గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందన్నారు. దౌర్జన్యాలను సహించబోమన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిదే



విజయమన్నారు. రాష్ట్రాన్ని మోయలేనంత అప్పులపాలు చేశారని తెలిపారు. ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవగాహన...లో కవయిత్రి మొల్లమాంబ జయంతి

గుంటూరు కల్చరల్, మార్చి 15,ప్రభాతవార్త : రామాయణాన్ని సాధారణ ప్రజలకు అర్ధమయ్యే రీతిలో తెలుగులో రచించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ అని అవగాహన మహిళా విభాగం సభ్యులు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో కవయిత్రి మొల్లమాంబ జయంతిని మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు మహిళా గాయనీమణులు నిర్వహించారు.రచయిత్రి ఎవికె సుజాత ప్రారంభిస్తూ ఆ రోజుల్లో 871శ్లోకాలు,8ఖండాలుగా పాఠకులకు ఇతర చదువరులకు అర్ధమయ్యే విధంగా తాళపత్ర గ్రంధాలపై మొల్లమాంబ రామాయణాన్ని లిఖింపచేశారన్నారు.



రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ మొల్ల అసలు పేరు ఆతుకూరి మొల్లమాంబ అని ఆమె 16వ శతాబ్ధపు తెలుగు కవయిత్రి అని ఆమె రచనాశైలి చాలా సరళమైందని,ఆమె రాసిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిందని ఈ కావ్యాన్ని మొత్తం 5రోజుల్లో రాసిందని మొల్లరచన ఆనాటి పద్దతికి విరుద్ధంగా వాడుక భాషకు దగ్గరగా ఉండేదన్నారు.కార్యక్రమంలో గాయనీమణులు,అనురాధ,లావణ్య,పద్మావతి కమల కుమారి,రమణి తదితరులు మొల్లరామాయణంలోని శ్లోకాలను ఆలాపించారు.

## శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

గుంటూరు కల్చరల్, మార్చి 15,ప్రభాతవార్త : స్థానిక మారుతీనగర్‌లోని శ్రీకంచి కామకోటి పీఠ శ్రీమారుతీ దేవాలయ 38వ వార్షిక బ్రహ్మోత్సవాల సంధర్భంగా 4వరోజు నాటి కార్యక్రమంలో భాగంగా యాగశాల్లో నిత్య జపా అనుష్టోపాటు శ్రీమహావిద్య శ్రీచండీ సప్తశతి హోమాలు నిర్వహించడం జరిగింది.ఉదయం 10గంటలకు సామూహిక లలితాసహస్రనామ సహిత



కుంకుమార్చనలు నిర్వహించారు.విశేషించి శ్రీగాయత్రి అమ్మవారికి అభిషేకం జరిగింది,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సామూహిక కళ్యాణ మహోత్సవం జరిగింది.40మంది దంపతులు పాల్గొని కళ్యాణం నిర్వహించారు.భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.సాయంత్రం 5గంటలకు మొట్టమొదటిసారిగా దేవాలయంలో ప్రారంభ సూచనగా నందీశ్వరునికి అభిషేకం నిర్వహించారు.అనంతరం 7గంటల నుంచి తిరుమలి తిరుపతి దేవస్థానాలు హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఏలూరు సప్పా భారతీ చే హరికథా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం సువాసినీ పూజ హారతి నిరాజనం మహామంత్ర పుష్పం వేదసభ నిర్వహించారు.కార్యక్రమాలను కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# గుంటూరు వార్త

## యార్డుకు 1లక్షా 15వేలకు పైగా మిర్చిబస్తాల రాక



గుంటూరు,మార్చి 15, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 1,15,599 బస్తాల మిర్చి శుక్రవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 1,32,064 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 77,285 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.8,500నుంచి 19,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.12,000నుంచి 17,000 వరకు, 273 నంబర్ రకం రూ.10000 నుంచి రూ.15,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,000 నుంచి 19,500 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.21,000వరకు, బాడిగి రూ.10,000 నుంచి 19,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.12,500 వరకు ధరపలికింది.

# జగన్ సర్కారు గడువు ముగిసినట్టే

### బొప్పూడి ప్రజాగళం సభ ఏర్పాట్లను పరిశీలించిన అచ్చెన్నాయుడు, మనోహార్, పాతూరి, ప్రత్తిపాటి, ఉండవల్లి, నన్నపనేని

చిలకలూరిపేట,మార్చి15,ప్రభాతవార్త: అరాచక, నియంత జగన్‌రెడ్డి ఎక్స్‌పైరీ గడువు ముగిసిందని, ఇంకా వాడితే అజీర్ణమని ప్రజలకు అర్ధమైందని మాజీమంత్రి ప్రత్తిపాటి, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తెలిపారు. బిజెపి,టిడిపి,జనసేన నాయకులతో కలసి శుక్రవారం సాయంత్రం బొప్పూడి వద్ద ఉమ్మడి మహాసభ ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో దేశంలో ఎన్‌డిఎ తిరిగి అధికారంలోకి రానున్నదని, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి ప్రభుత్వం రానున్నదని తెలియచేశారు. 17వతేదీన జరగనున్న ఈ మహాసభకు ప్రజాగళం అనే పేరు నామకరణం చేయడం జరిగిందని అన్నారు. ఈ సభలో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలనుండి 10లక్షలకు పైగా మూడు పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు హజరు కానున్నదని అచ్చెన్నాయుడు వివరించారు. జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ మూడు పార్టీల ఐక్యతతో





రాష్ట్రానికి పట్టిన పీడ వదులుతుందని తెలిపారు. రాష్ట్రం అన్నిరంగాలలో 5 సంవత్సరాల కాలంలో పూర్తిగా వెనుకబడిపోయిందని అన్నారు. రూ10లక్షల కోట్లు అప్పును జగన్‌రెడ్డి తీసుకొచ్చారని, అది రానున్న కాలంలో ప్రజలపై భారంగా పడనున్నదని వివరించారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ సభ ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా వేదిక, హెలీప్యాడ్, విఐపి గ్యాలరీ, వాహనాల పార్కింగ్ బారికేడ్ల ఏర్పాట్లు తుదిదశకు చెరుకున్నాయన్నారు. 300 ఎకరాలలో జరిగే సభ హాజరయ్యే విఐపిలో కోసం మొత్తం 7 హెలీప్యాడ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన వేదిక, గ్యాలరీల పనులు రేపటిలోగా పూర్తయ్యేలాగా ప్రణాళిక ప్రకారం పనులు చేస్తున్నారని వివరించారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల నుంచి ఒక్కొక్క నియోజకవర్గంనుంచి 5వేలనుండి 10వేల వరకు బైకులపై కార్యకర్తలు రావాలని చంద్రబాబు ఆదేశించారని వివరించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి మధ్య ఎలాంటి విభేదాలు లేకుండా సీట్లు సర్దుబాటు ముగిసేసరికి జగన్‌బ్యాచికి ఏం చేయాలో తోచడంలేదని ఎద్దేవా చేశారు. కొన్ని సీట్లలో అభ్యర్ధులు కూడా దొరకని పరిస్థితి వైకాపాకు దాపురించిందని అన్నారు. జనంలో జగన్‌పై ఉన్న వ్యతిరేకత సర్వేల రూపంలో వెల్లడి అవుతుందని అన్నారు. జాతీయ సంస్థలు నిర్వహించే ప్రతి సర్వేలోనేఊ తెలుగుదేశం కూటమి ఘనవిజయం సాధిస్తుందని తెలుపుతున్నాయన్నారు. సి ఓటర్ సర్వే ప్రకారం ఎన్‌డిఎ కూటమియి 20 లోక్‌సభ స్థానాలు వస్తాయని తెలిందని అన్నారు. ఇంకా ప్రచారం చేయకుండానే పరిస్థితి ఇలా ఉందంటే పోలింగ్‌నాటికి జగన్‌కు ఒక్క యంపి సీటుకూడా దక్కదని ప్రత్తిపాటి జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, మాజీమంత్రి నన్నపనేని రాజకుమారి, తాడికొండ శాసనసభ్యురాలు ఉండవల్లి శ్రీదేవి, జనసేన నాయకులు పెంటేల బాలాజీ, టిడిపి నాయకులు రావెళ్ల రవికుమార్, తోట రాజారమేష్, బిజెపి నాయకులు డాక్టర్ నలమోతు వెంకట్రావు, నరసరావుపేట టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, స్థానిక బిజెపి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య విధానంలో విప్లవాత్మకమైన సంస్కరణలు

### --డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య వర్సిటీ విసి డాక్టర్ కె.బాబ్జి

### --ఏఎన్‌యు లో ప్రారంభమైన మూడురోజుల అంతర్జాతీయ సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 15,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ వైద్యవిధానంలో విప్లవాత్మకమైన సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ కె.బాబ్జి అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో "ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటిస్ ఇన్ హెల్త్ కేర్ మెనేజ్‌మెంట్" అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది.ఈ సదస్సుకు డైరెక్టర్,విభాగాధిపతి డాక్టర్ భట్టు నాగరాజు




అధ్యక్షత వహించారు.ముఖ్యవక్తగా పాల్గొన్న డాక్టర్ బాబ్జి సంక్రమణ వ్యాధును వైద్యరంగం సమర్థవంతంగా ఎదుర్కొంటూనే అసంక్రమణ వ్యాధుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఆస్పత్రి నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆరు మెడికల్ కాలేజీలను నూతనంగా అందుబాటులోనికి తీసుకురానుందని పేర్కొన్నారు.ఏఎన్‌యు విసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ హెల్త్‌కేర్ వ్యాపారం రానున్న కాలంలో బహుముఖంగా విస్తరించి ఉందని పేర్కొన్నారు.వైద్యం,ఔషధాలు ఆస్పత్రుల ప్రమేయం అవసరం లేని ఒక వ్యక్తి కూడా ఈ భూమిపై లేరని వివరించారు.ఆరోగ్య విఫణిలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్‌లు సిద్ధంగా ఉండాలని సూచించారు.అలాగే కృత్రిమ మేధస్సు శరవేగంగా విస్తృతి చెందుతుందని అది వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులతోపాటు అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు.విశిష్ట అతిధిగా పాల్గొన్న శ్రీవేంకటేశ్వర హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వాడుకోని రంగమే నేడు లేదని పారిశ్రామిక వ్యాపార రంగాలు సాంకేతిక పరిజ్ఞానంతో పెనవేసుకున్నాయని పేర్కొన్నారు.గత కొద్దికాలంలో సిమ్స్‌లో జరిగిన కిడ్నీ,కాలేయ,గుండె పరికరాల మార్పిడి ఆపరేషన్ అని పేర్కొనా న్నరు.సదస్సు డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సుకు దేశం నలుమూలల నుండి 140పరిశోధన పత్రాలు వచ్చాయని వివరించారు.సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి,తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఏ.చంద్రమోహన్,భోపాల్ లోని ఎయిమ్స్ ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్,మంగళగిరి ఎయిమ్స్ ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డాక్టర్ రామ్మోహన్,వివిధ దేశాల నుంచి పలువురు పరిశోధకులు,ఎంబిఏ హాస్పటల్ విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.శ్రీనివాస్,డాక్టర్ సాదిక్ సయ్యద్,డాక్టర బి.శ్రీధర్‌రెడ్డి,డాక్టర్ చండీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

గుంటూరు విద్య, మార్చి 15,ప్రభాతవార్త : విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని,విద్య యొక్క ఆవశ్యకతను గుర్తించి విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎస్‌విఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,గణిత ఉపాధ్యాయులు గేరా మోహనరావు పేర్కొన్నారు.కీ.శే.గేరా పెద్దన్న,విజయమ్మల జ్ఞాపకార్థం పాఠశాల్లోని 25మంది 10వ తరగతి విద్యార్థులకు (పరీక్ష ప్యాడ్ ,జామెంట్రీ బాక్స్,లాంగ్ స్కేల్,పెన్ను,పెన్సిల్)వంటి పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో హెచ్‌ఎం షేక్ ఫాహిం అధ్యక్షతన నిర్వహించారు.విద్యార్థి



జీవితంలో 10వ తరగతి అత్యంత కీలకమని,విద్యార్థులందరూ ప్రణాళికా బద్ధంగా కృషి,పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని తల్లిదండ్రులకు,పాఠశాలకు,గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు.సుమారు రూ.5000ల విలువ కలిగిన పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు ఉచితంగా అందజేసిన మోహనరావు మాస్టర్ ని అభినందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.లలిత,సిహెచ్ వెంకటేశ్వర్లు,షేక్ మస్తాన్‌వలీ,గేరా మోహనరావు,ఏసిహెచ్ వెంకట్రావు,బత్తుల సుందర్రావు,షేక్ గౌస్,విద్యార్థులు,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## జీవన విధానంలో యోగా ఒక భాగం కావాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 15,ప్రభాతవార్త : మానవ జీవన విధానంలో ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించేందుకు యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ సూచించారు.వర్సిటీలోని వ్యాయామ విద్య కళాశాల్లోని యోగవిభాగం ఆధ్వర్యంలో యుజిసి సహకారంతో రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది.యోగా ఫర్ హోలీ స్టిక్ డెవలప్‌మెంట్ అనే అంశంపై ప్రారంభమైన ఈ సదస్సులో పాల్గొన్న విసీ మాట్లాడుతూ యోగా వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలనైనా ఎదుర్కొనవచ్చుని




పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ యోగపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ప్రతివ్యక్తి జీవన మనుగడలో యోగ భాగస్వామ్యం అయితే వారు ఆరోగ్యకరమైన జీవనాన్ని అనుభవిస్తారని పేర్కొన్నారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న తమిళనాడులోని యోగా అసోసియేషన్ విభాగం కార్యదర్శి ప్రొఫెసర్ ఆర్.ఎలాంగోవన్ మాట్లాడుతూ భారతదేశ క్రీడగా యోగా విస్తృత అభివృద్ధి చెందుతుందని పూర్వకాలం నుంచి యోగాకు విశిష్టత ఉందన్నారు.సదస్సు డైరెక్టర్ ఏ.రాధిక సదస్సు ఉద్దేశ్యాలను వివరించారు.సదస్సులో వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.జాన్సన్,చెన్నైలోని వేదాద్రి మహర్షి యోగ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయప్రకాష్,కీలక ఉపన్యాసం చేశారు.వేదిక వెల్నెస్ విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ బి.శ్రీకుమార్,మెహర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సుబ్బలక్ష్మి,వర్సిటీ పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య వై.కిషోర్,యోగా విభాగం అధ్యాపకులు డాక్టర్ జె.రామ్మోహన్,యోగా కోఆర్డినేటర్ డాక్టర్ డి.సూర్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## 'ఉమ్మడి' ప్రభుత్వం రానుంది : పెంటేల బాలాజీ

చిలకలూరిపేట,మార్చి15,ప్రభాతవార్త: అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ఎన్నికలకు ముందే ప్రలోభాలకు తెరతీసిందని లొంగని వారిపై బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ ఆరోపించారు. శుక్రవారం



ఆయన తన కార్యాలయంలో ఏర్పాటుచేసిని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలలో అధికార వైసిపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో వ్యక్తమవుతున్న వ్యతిరేకతను గమనించి అడ్డదారిలో గెలవాలని ఆ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇందుకు వాలంటరీ వ్యవస్థను వాడుకుంటూ నిర్లజ్జగా ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని మండిపడ్డారు. నేరుగా ఎన్నికల కురుక్షేత్రంలో గెలవలేమని తెలిసి ప్రతి నియోజకవర్గంలో ప్రజలకు ముందే తాయిలాలు పంపిణీచేస్తున్నారని, ఎవరైనా ప్రశ్నించినా, వారికి వ్యతిరేకంగా మాట్లాడినా పథకాలు తొలగిస్తామని బ్లాక్‌మెయిల్‌కు దిగుతున్నారని వివరించారు. జనసేన సైనికులు, వీరమహిళలు అనునిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

## వినియోగదారుడా మేలుకో... ఆవిష్కరణ

చిలకలూరిపేట,మార్చి15,ప్రభాతవార్త: అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నరసరావుపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న స్పందన హాల్ నందు జరిగిన



కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ శ్యాంప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ గురించి వినియోగదారులు తీసుకొనవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రసంగించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం పల్నాడుజిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మురికిపూడి ప్రసాద్‌చే రచించన, మరియు సేకరించిన వినియోగదారుడా మేలుకో అనే పుస్తకాన్ని జిల్లా సివిల్ సప్లై అధికారి పద్మశ్రీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల సంఘాలకు, అధికారులకు, వినియోగదారులకు ఈ పుస్తకం దిక్సూచిగా ఉంటుందని, వినియోగదారుడు వస్తువును కొనేటప్పుడు తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి, నష్టపోయిన సందర్భాలలో రాబట్టుకునే విధానాన్ని. వినియోగదారుల కోర్టును ఏ విధంగా ఆశ్రయించాలి అనే విషయాలను వినియోగదారుల చట్టం ప్రకారం ఈ పుస్తకంలో వివరించారని అదేవిధంగా ప్రస్తుతం వినియోగదారుడు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సేకరించి తెలియచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడుజిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సునీత, జిల్లా తూనికలు, కొలతల అధికారులు అల్లూరయ్య, శంకరరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, తదితర జిల్లా అధికారులు, పల్నాడుజిల్లా విజిలెన్స్ కమిటిమెంబర్ పిల్లి యజ్ఞనారాయణ, కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా సెక్రటరీ రవినాయక్, వివిధ వినియోగదారుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## భాజపాలోకి ఆహ్వానం

చిలకలురిపేట,మార్చి15,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన మహత్మాజ్యోతిరావు పూలే చైతన్యసేవాసంఘం అధ్యక్షుడు ఉప్పాల భాస్కరరావును శుక్రవారం ఆయన నివాసంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకరబాబు, తదితర నాయకులు కలిశారు. ఈ సందర్బంగా భాస్కరరావును



ఆయన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి అనంతరం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు ఉండవల్లి కొటేశ్వరరావును పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కక్కెర శ్రీనివాస్ యాదవ్, పి శ్రీనివాసరావు, పోట్రు పూర్ణచంద్రరావు. శివ నాగేశ్వరరావు,కస్తూరి వెంకటేశ్వర్లు, టి జయరామిరెడ్డి, పి బ్రహ్మానందం, అంజిరాజు, గుడిపల్లి నాగభూషణం, ఆర్ఎస్ఎస్ శ్యాంమోహన్, టి సత్యనారాయణ, పి సుబ్బారావు, పి మహేష్, గురుస్వామి, లక్ష్మణ్, బంగారుబాబు, వెల్లంపల్లి రాము, బిసి సంఘం మహిళా నాయకులు, సంచార జాతుల సంఘం గౌరవ అధ్యక్షులు తెప్పలికాసులు, బిసి సంఘం టౌన్ అధ్యక్షురాలు గుంజి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పేట మార్కెట్‌యార్డు నూతన చైర్మన్‌గా గొంటు శ్రీనివాసరెడ్డి

చిలకలూరిపేట,మార్చి15,ప్రభాతవార్త: చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నాదెండ్ల మండలం చందవరం గ్రామానికి చెందిన గొంటు శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పాత మార్కెట్ యార్డ్ ఆవరణలో శుక్రవారం శ్రీనివాసరెడ్డి, ఇతర యార్డు డైరక్టర్లతో యార్డు కార్యదర్శి





యోగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు మల్లెల రాజేష్ నాయుడు ముఖ్య అతిధిగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియచేశారు. పార్టీ కోసం కష్టపడేవారికి ఎప్పటికి గుర్తింపు ఉంటుందనే దానికి నిదర్శనం శ్రీనివాసరెడ్డికి ఈ పదవి లభించడం అని రాజేష్‌నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంజుల వీరారెడ్డి, కొలిశెట్టి శ్రీనివాసరావు, జాలాది సుబ్బారావు, పెదవల్లి చినబాబు, యజ్ఞేశ్వరరెడ్డి, ఎవియం సుభాని, వెంగళరాయుడు, రత్నారెడ్డి, విజయభాస్కరరెడ్డి, శేషిరెడ్డి, వీరంజనేయులు, సాతులూరి కోటి, రవికుమార్, శ్రీనివాసరెడ్డి, తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, కాసా రామశ్రీను, ఎడుకొండలు, రామకృష్ణ, కొండవీటి ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపిటిసి సభ్యులు, వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొని అభినందనలు తెలియచేశారు.

## శ్రీవిఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు

యడ్లపాడు, మార్చి 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని కారుచోల మరియు గుత్తావారిపాలెం గ్రామాల మధ్యనున్న శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి 33వ తిరుణాల శు క్రవారం కన్నుల పండుగగా అయా గ్రామాల ప్రజలు నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక



పూజాకార్య క్రమాలను నిర వ్హించారు. ప్రత్యేకంగా స్వామి వారిని పూలతో అలంకరణలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించారు. చుట్టు ప్రక్కల పలుగ్రామాల ప్రజలు స్వామి వారిని దర్శించు కొని మొక్కులు ఉన్న వారు పొంగళ్ళు పొంగించి స్వామివారికి నైవేధ్యం సమర్పించటం జరిగిందని అలయ పూజారి జంధ్యాల మల్లిఖార్జున శర్మ తెలిపారు. దేవాలయం భక్తులతో నిండిపోయింది. రాత్రికి జరిగే తిరుణాలకు అన్ని ఏర్పాట్లుచేయటం జరిగిందని అలయ నిర్వాహక కమిటి తెలిపారు.

## జాతీయ ఇన్‌స్పైర్ ప్రదర్శనకు యడ్లపాడు జెడ్పీపాఠశాల విద్యార్థి ఎంపిక

యడ్లపాడు, మార్చి 15, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ జమీర్ జాతీయ ఇన్‌స్పైర్ ప్రదర్శనకు ఎంపిక కావటం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి విజయభారతి తెలిపారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ ఈ నెల 11,12 మరియు 13 తేదీలలో చిత్తూరు జిల్లా గంగవరం మండలం పలమనేరు లోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనలో పాఠశాల సైన్సు ఉపాధ్యాయిని జి రాధ అధ్వర్యంలో షేక్ అమీర్ తయారు చేసిన ప్రాజెక్టు జాతీయ



స్థాయి ప్రదర్శనకు ఎంపిక అయిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారికి అభినందనలు తెలపటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ప్రపంచ నీటి కాసుల అవగాహన ర్యాలీ

నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త : డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సివిజన్ కంటిఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ నీటి కాసుల అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ రామలింగారెడ్డితో పాటు డాక్టర్ పి.సరస్వతీ, డాక్టర్ ఎం.చెంచిరెడ్డి, డాక్టర్ ఎ.శాంతిశ్రీ, డాక్టర్ జి.షాలిని, డాక్టర్ వి.సూరిరెడ్డి, డాక్టర్ కె.ప్రకృతి ఈ కార్యక్రమంలో పాల్గొని



సందేశాలు అందించారు. మార్చి 10వతేదీ నుండి 16వతేదీ వరకు ప్రపంచ వ్యాప్తంగా నీటికాసుల వారోత్సవాలు జరుగుతున్నట్లు వారు తెలియజేశారు. వారోత్సవాల్లో నీటికాసుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం లక్ష్యమని తెలిపారు. మాములు కంటి జబ్బులలో కండ్లకలక, శుక్లాలు, పొరలు వంటి వ్యాధులలో ఉండే లక్షణాలను వెంటనే తెలుసుకొనవచ్చునన్నారు. కానీ నీటికాసుల లక్షణాలు చివరి వరకు అర్ధం కావన్నారు. కంటి పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేసుకొని కంటి చూపు కోల్పోకుండా జాగ్రత్త పడాలన్నారు. 40 సంవత్సరాలు నిండిన వారు, వంశపారంపర్యంగా నీటికాసుల వ్యాధి ఉన్నవారు ఆరు నెలలకు ఒకసారి పరీక్షలు చేయించుకోవాలని ఛైర్మన్ డాక్టర్ ఏఏవి రామలింగారెడ్డి తెలియజేశారు.

## ముత్తనపల్లిలో రూ.7 కోట్ల 63 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

రొంపిచర్ల, మార్చి 15 ప్రభాతవార్త : నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శ్రీకారం చుట్టారు. ముత్తనపల్లి గ్రామంలో 133 మంది



లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించారు. స్థానిక చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. ఆరు ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఇళ్ళ పట్టాలను అందజేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్థలాలతో పాటు ఇళ్ళు కూడా కట్టించి ఇస్తామని తెలిపారు. గ్రామాలే తమకు అత్యధిక ప్రాధాన్యత అని తెలిపారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గడపకు పెన్షన్లు, ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు, అమ్మఒడి, డ్వాక్రా రుణమాఫీ అందించడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గుర్తు చేశారు.

## ఏపి కనీస వేతన రాష్ట్ర సలహాదారునిగా రామిశెట్టి కొండా

నకరికల్లు, మార్చి 15 ప్రభాతవార్త : కార్మికశాఖకు సంబంధించి ఏపి కనీస వేతన రాష్ట్ర సలహాదారునిగా నరసరావుపేట పట్టణానికి చెందిన రామిశెట్టి కొండా నియమితులయ్యారు. ఈ



సందర్భంగా ఆయన శుక్రవారం రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయంలో ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. పల్నాడు జిల్లా కాపు సంఘం అధ్యక్షునిగా ఆయన ప్రస్తుతం కొనసాగుతున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికశాఖ కనీస వేతనలకు సంబంధించి తనకు గౌరవప్రదమైన అడ్వైయిజరీ కమిటీలో సభ్యునిగా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల కనీస వేతనాలు, వారికి సంబంధించిన వసతులు, వారి హక్కులు కాపాడేందుకు ప్రభుత్వ నిబంధనల మేరకు కృషి చేయడం జరుగుతుందని అడ్వైయిజరీ కమిటీ సభ్యులు రామిశెట్టి కొండా తెలియజేశారు.

## రాబోయే ఎన్నికల్లో వైకాపాకు ఓటమి : జివి



నకరికల్లు, మార్చి 15 ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో వైకాపా పాలనకు ప్రజలు ఓటమిని తమ ఓటుతో చూపుతారని టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఎన్నికల ఫలితాలపై ఏబీపీ–సీఓటర్, న్యూస్ 18, మెగా ఒపీనియన్ పోల్ సర్వే ఫలితాలు చూసి తాడేపల్లి దద్దరిల్లాందన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమికి ప్రజలు పట్టం కట్టనున్నట్లు జాతీయ మీడియా సంస్థలు అంచనలు వేశాయన్నారు. సర్వేల ప్రకారం 18 ఎంపీ స్థానలు కూటమికి వస్తాయని తెలియదన్నారు. వైకాపా పాలన ముగింపుకు చేరిందని, కౌంట్‌డౌన్ ప్రారంభమైందని టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి కన్నా

సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త : మండలంలోని ధూళిపాళ్ళ గ్రామంలో శుక్రవారం శ్రావణి హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ



అభ్యర్ధి కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలకు ఆరోగ్యం చాలా ముఖ్యమన్నారు. అదే విధంగా ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. శరీరంలో ఎప్పుడు ఎలా మార్పులు వస్తాయో చూసుకోవాలన్నారు. పేద ప్రజలకు సరైన సదుపాయాలు ఉండటం లేదన్నారు. ఇసిజి, గుండె స్కానింగ్, ఎకో, షుగర్ పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, పార్టీ నాయకులు ఉన్నారు.

## గన్నమనేని కన్‌స్ట్రక్షన్స్ సౌజన్యంతో విద్యార్థులకు పరీక్ష కిట్స్ పంపిణీ

సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త : గన్నమనేని కన్‌స్ట్రక్షన్స్ సౌజన్యంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. మేడికొండూరు మండలం కొర్రపాడు జిల్లా పరిషత్



పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. న్యాయవాది నరిశేటి వేణుగోపాల్, మన్నవ శారదాదేవి కార్యక్రమంలో పాల్గొన్నారు. దాతలు గన్నమనేని శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్ళాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జై భీమ్‌రావు భారత్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త : జై భీమ్‌రావు భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నలగడ్డ విజయ్‌కుమార్ పట్టణంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతుడైన తనకు అవకాశం కల్పించాలన్నారు. ప్రజలలో సామాజిక, ఆర్థిక, రాజకీయ చైతన్యం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత రాజకీయాలలోకి రావాలన్నారు. అమూల్యమైన ఓటును కోటు గుర్తుకు వేయాలన్నారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధి బాధ్యతగా స్వీకరించి అమలు చేస్తాం : డాక్టర్ అరవింద్‌బాబు



నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధి బాధ్యతగా స్వీకరించి అమలు చేస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై మేనిఫెస్టోను పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో పలు హామీలు ఇస్తూ విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ఉచిత కార్పోరేట్ విద్యను, వైద్యాన్ని అందిస్తామన్నారు. ఆపరేషన్‌లు, ఓపి, ఇతర ఖర్చులు అన్ని ఉచితమన్నారు. ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తామన్నారు. డాక్టర్ కోడెల ఆధ్వర్యంలో జరుగుతూ ఆగిన అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆటోనగర్‌ను నిర్మిస్తామన్నారు. జామియా మసీదు పూర్తి చేస్తామన్నారు. యువతీ యువకులకు ఉద్యోగాలకు సంబంధించి ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. కోటప్పకొండలో రోప్‌వే పూర్తి చేస్తామని, మెడికల్ కళాశాలను తీసుకువస్తామని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా తెలియజేశారు.

**టిడిపిలో పలువురు చేరిక...**

డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన నార్ల మారుతీబాబు, షేక్.జియావుల్ రహమాన్, మంజూర్‌వలి, కోట సుబ్రహ్మణ్యంలు టిడిపిలో చేరారు. పార్టీలో చేరినవారికి డాక్టర్ అరవింద్‌బాబు పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకటనరసయ్య, కొల్లి బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డి, కుమ్మెత కోటిరెడ్డి, కొట్టా కిరణ్, అత్తులూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు ప్రాధాన్యతను తెలుపుతూ 2కె వాక్

నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త : ఓటుహక్కు ప్రాధాన్యతను తెలుపుతూ కృష్ణవేణి డిగ్రీ విద్యార్థులు 2కె వాక్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు ర్యాలీకి అధ్యక్షత వహించారు. 2కె వాక్‌ను విద్యార్థులతో కలిసి ప్రారంభించిన అనంతరం కలెక్టర్



మాట్లాడారు. ఓటుహక్కు వినియోగం, దాని ప్రాధాన్యతను తెలుసుకోవాలన్నారు. తప్పనిసరిగా ఓటు వినియోగంపై శ్రద్ధ చూపాలన్నారు. ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజాస్వామ్యంలో హక్కులతో పాటు బాధ్యతలను తెలుసుకోవాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. పల్నాడురోడ్డు నుండి ప్రధాన వీధుల్లో విద్యార్థులు దేశభక్తి నృత్యాలతో అందరిని ఆకట్టుకున్నారు. ఇంగ్లీష్ టాలెంట్ ఎక్స్‌పో, హైడ్రో ఎలక్ట్రిక్ పవర్‌ప్లాంట్ అండ్ అగ్ని–5, ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్, ఎనాటమి, హీమోడయాలసిస్, పోషక విలువలు, కంప్యూటర్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ స్టాల్స్ అందరని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్ కె.నాసరయ్యతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.50 వేలు విలువ చేసే బెడ్ షీట్స్ అందజేత

నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త : స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి శుక్రవారం రూ.50 వేల విలువ చేసే 350 బెడ్‌షీట్స్‌ను ద్వారకామాయి అమ్మఒడి సేవా సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిదిగా పాల్గొని సంస్థ అధ్యక్షులు దుర్గాబాబుతో కలిసి పంపిణీ చేశారు. సంఘం ప్రతినిధులు చల్లా నారపరెడ్డి, జెడ్పీటీసీ చిట్టిబాబు, డాక్టర్ రంగారావు, డాక్టర్ మంత్రునాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పెద్ద ఆసుపత్రికి అన్ని ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో రోగులు రావడం జరుగుతుందన్నారు. ఆసుపత్రికి పెద్దమనస్సుతో దుర్గాబాబు దుప్పట్లు అందజేయడం సంతోషమన్నారు. దివంగత సిఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 2002లో సంస్థను ప్రారంభించడం, అప్పటి నుండి సేవలు వారు అందిస్తున్నారని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందించారు.



## పల్నాడు జిల్లా ఆసుపత్రికి రూ.30 లక్షల అత్యాధునిక వైద్య పరికరాలు

నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఆసుపత్రికి రూ.30 లక్షల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. జి ల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయా పరికరాలను ప్రారంభించారు. ఐఓసిఎల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగడం ఎంతో సంతోషమని కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో రూ.3 కోట్లతో ఏర్పాటు చేసిన ఆయిల్ బంక్ విజయవంతంగా నడుస్తుందన్నారు. రూ.30 లక్షల విలువ చేసే వైద్య పరికరాలతో పాటు గతంలో జిల్లాలోని 120 అంగన్‌వాడీ సెంటర్లకు రూ.60 లక్షల విలువ చేసే పరికరాలను,



ఇతర వసతులను ఐఓసిఎల్ ప్రతినిధులు అందజేశారని కలెక్టర్ ఎల్.శివశంకర్ గుర్తు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రూ.9 లక్షల విలువ చేసే ఇ.యన్.టి.విభాగానికి అవసరమైన ఆపరేటింగ్ మైక్రోస్కోప్ అందించారన్నారు. రూ.18 లక్షల విలువ చేసే న్యూనేరేటర్ వెంటిలేటర్‌ను అందించడం వలన శ్వాసకోశ ఇబ్బందులు ఉండే చిన్నారులకు, తల్లికి వైద్యసేవలను అందించే సదుపాయం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంటుందన్నారు. ఐఓసిఎల్ అందించిన సహకారానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ మంత్రునాయక్, డాక్టర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఇసిలో ముగిసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త : ఎన్ఇసిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు, ఏషియన్ హాస్పటల్స్ డైరెక్టర్, గైనకా లజిస్ట్ డాక్టర్ త్రివేణి



హాజరయ్యారు. డాక్టర్ ఎం.శ్రీనివాసకుమార్ కార క్రమానికి అధ్యక్షత వహించారు. విద్యార్థినులకు పోస్టర్ ప్రజంటేషన్, మెహిందీ, క్విజ్, బెస్ట్ కాస్ట్యూమ్, ఎస్ఏ రైటింగ్ తదితర అంశాలలో పోటీలను నిర్వహించారు. విజేతలకు డాక్టర్ త్రివేణి బహుమతులను అందజేసి మాట్లాడారు. ఆడపిల్లలు చిన్నతనం నుండే ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అన్ని రంగాలలో అద్భుతంగా మహిళలు రాణిస్తున్నారని, ఇందుకు తగిన ప్రోత్సాహం మరింత అవసరమని డాక్టర్ త్రివేణి అన్నారు. ఈ కార్యక్రమంలో పి.లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకుని వేధింపులతో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త : మండలంలోని బృగుబండ గ్రామంలో యువకుని వేధింపుల కారణంగా యువతి ఒకరు ఆత్మహత్యాయత్నం చేశారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో బాధిత విద్యార్థిని ఇంటర్మీడియట్ చదువుతున్నారు. అదే గ్రామానికి చెందిన యువకుడు గత



కొద్దికాలంగా తనను ప్రేమించాలని వేధిస్తున్నాడు. అతని వేధింపులు పెరగడంతో ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆందోళనకు గురయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో ఆత్మహత్యాయత్నం చేశారు. తమ కుమార్తెకు రక్షణ కల్పించడం లేదని ఈ సందర్భంగా యువతి తల్లిదండ్రులు పోలీసులపై ఆరోపణలు చేశారు. కాగా విద్యార్థిని ఆరోగ్యం విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# సమన్వయంతో జాతరను విజయవంతం

దుర్గి, మార్చి 15, ప్రభాతవార్త : సమన్వయంతో జాతరను(తిరునాళ్ళ) విజయవంతం చేద్దామని అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఈ కార్యనిర్వహణాధికారి పి.సైదమ్మభాయి, దుర్గి తహశీల్దారు రజనికుమారులు ఉన్నారు. ఈ నెల 24న జరగనున్న అమ్మవారి జాతరకు రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేద్దామన్నారు. తిరునాళ్ళ ఏర్పాట్లలో అన్నిశాఖల మండలస్థాయి అధికారులు చేపట్టనున్న పనులపై శుక్రవారం దేవస్థానం నందు సమీక్షా సమావేశం జరిగింది. పోలీస్, అగ్నిమాపక, విద్యుత్‌శాఖ, ఆర్టీసి అధికారులు తిరునాళ్ళకు వచ్చే భక్తులకు తాము అందించే సేవలను వివరించారు. తిరునాళ్ళకు ఏర్పాటు చేయనున్న భజనబండ్ల విషయంపై



దుర్గి ఎస్సై కోటయ్య మాట్లాడుతూ ఎన్నికల కోడ్ రానుందని దానికి అనుగుణంగా బండ్లను ఏర్పాటు చేసుకోవాలని, బండ్లపై పార్టీ జెండాలు, డిజేలకు ఎట్టిపరిస్థితుల్లోను అనుమతులు ఇచ్చేది లేదన్నారు. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్‌శాఖాధికారులు కూడా భజనబండ్ల ఎత్తును తగ్గించుకొని ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండదని అందుకు వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తిరునాళ్ళకు వచ్చే భక్తులకు మాచర్ల, పిడుగురాళ్ళ, వినుకొండ డిపోల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామని ఆశాఖాధికారులు తెలిపారు. త్రాగునీటికి ప్రత్యేక సదుపాయం కల్పిస్తామని, ఆరోగ్యశాఖ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తిరునాళ్ళకు వచ్చే భక్తులు, భజన బండ్ల రాకలకు రహదారుల మరమ్మత్తులు చేపట్టనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి తిరునాళ్ళ విజయవంతం చేద్దామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కొమ్ము చంద్రశేఖర్, నాళి రామయ్య, అడిగొప్పల సర్పంచ్ చిన్నబ్బాయి, హుసేన్, పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి: అసిస్టెంట్ కలెక్టర్ కల్పనశ్రీ

కారంపూడి, మార్చి 15 ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి తన లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కల్పనశ్రీ కె.ఆర్. అన్నారు. శుక్రవారం స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు రూ.2 లక్షలతో గ్రోమోర్ సంస్థ కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సబుల్ (సీఎస్ఆర్) ఫండ్‌తో నిర్మించిన మంచినీటి వాటర్ ప్లాంటును ఆమె ప్రారంభించారు. మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించారు. ఈ నెల 18 నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి విద్యార్థులతో విద్యాబోధనపై ముచ్చటించారు. మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉందన్నారు. పరీక్షలను



సక్రమంగా రాయాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే సాధన ముఖ్యమన్నారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. తన చిన్నవయసు నుండే చదువును ఇష్టంగా చదివానని కల్పనశ్రీ అన్నారు. తన కుటుంబం వ్యవసాయ పనులు చేసేవారని, ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో మూడుసార్లు పరీక్షలకు సిద్ధమయ్యానని తెలిపారు. నాలుగోసారి కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చినట్లు విద్యార్థులకు తెలిపారు. కల్పనశ్రీ కెఆర్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి, తహశీల్దారు జయవర్ధన్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దారు కీర్తిసుధాస్రవంతి, వెలుగు ఏపీఎం శివకుమార్, ఏఈ యలమందారెడ్డి, ఎంఈఓలు రవికుమార్, కాంతారావు, వీఆర్వో కృష్ణప్రసాద్, సీసీ మల్లేశ్వరరావు, హెచ్ఎం అనంతశివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులను అగౌరవపరిచేలా శిలాఫలకం



కారంపూడి, మార్చి 15 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో గ్రోమోర్ సంస్థ సీఎస్ఆర్ ఫండ్ కింద మినరల్ వాటర్ ప్లాంటును నిర్మించారు. సుమారు రూ.2 లక్షలతో నిర్మించిన వాటర్‌ప్లాంటుకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకంపై మాత్రం స్థానిక గ్రోమోర్ సిబ్బంది ప్రోటోకాల్ మరిచారనేది స్పష్టంగా కనిపిస్తుంది. స్థానిక ఎమ్మెల్యే, గ్రామ ప్రథమ పౌరుడు, ఎంపీపీ, జడ్పీటీసీల పేర్లు కూడా శిలాఫలకంపై మరచిపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. అధికార పార్టీ నేతలను కూడా గ్రోమోర్ సంస్థ మరచిందని విమర్శలు వినిపిస్తున్నాయి. సంస్థకు సంబంధించిన వారు, అధికారుల పేరు మినహా ప్రజాప్రతినిధులు వారికి అవసరం లేదనే శిలాఫలకంలో స్పష్టంగా కనిపిస్తుంది. దీనిపై ఏ విధంగా రగడ జరుగుతుందో వేచి చూడాలి.

## శ్రీకృష్ణ రాకతో పసుపుమయం

కారంపూడి, మార్చి 15 ప్రభాతవార్త: నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు వైకాపా నుండి తెదేపా అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో ఇటీవల దాచేపల్లిలో జరిగిన రా.. కదలిరా సభలో పార్టీలోకి చేరారు. వైకాపాలోతనకు సముచిత స్థానం కల్పించలేదనే భావంతో శ్రీకృష్ణదేవరాయలు తెదేపా వైపు రావడంతో మాచర్ల నియోజకవర్గంలో ఇప్పటి వరకు వైకాపాలో ఉన్న నేతలు, ఇప్పటి వరకు బయటకు రాని నాయకులు శ్రీకృష్ణ అనుచరులు తెరమీదకు వచ్చారు. శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కారంపూడి మండలం పసుపు మయంగా మారింది. నరమాలపాడు గ్రామంలో పార్టీ కార్యకర్తలతో లావు శ్రీకృష్ణదేవరాయలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి సంభాషించారు. తెదేపా తీర్థం పుచ్చుకున్న తరువాత తొలిసారిగా నియోజకవర్గంలోకి రావడంతో తెలుగు తమ్ముళ్లలో ఉత్తేజం పెరిగింది. ఒప్పిచర్ల గ్రామంలోని బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి శ్రీకృష్ణ, బ్రహ్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్రం సెంటర్‌లో ఇప్పటి వరకు వైకాపా నేతలుగా ఉన్న చిరుమామిళ్ల బ్రదర్స్ తెదేపా తీర్థం



పుచ్చుకున్నారు. అడుగడుగునా కృష్ణదేవరాయలకు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. కారంపూడిలోని గంగమ్మ దేవాలయం వరకు వెళ్లారు. అక్కడ యాదవ సామాజిక వర్గం ఆయన సమక్షంలో పార్టీలోనికి వచ్చారు. సినిమా హాల్ సెంటర్‌లోని ఉన్నం రాఘవయ్య కాంప్లెక్సులో జరిగిన కార్యక్రమంలో పేటసన్నెగండ్ల ఎంపీటీసీ గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య తదితరులు పార్టీలోకి చేరారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రీకృష్ణ రాకతో పట్టణం పసుపుమయంగా మారింది. ఈ కార్యక్రమంలో పంగులూరి పుల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ల మధుబాబు, చప్పిడి రాము, కుర్రి శివారెడ్డి, పంగులూరి పుల్లయ్య, గమిడి పూర్ణయ్య, షేక్ మొద్దీన్‌సా, కటికల బాలకృష్ణ, గోరంట్ల నాగేశ్వరరావు, తండా మస్తాన్‌జాని, షేక్ నన్నేసా, తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింలకు వైకాపాలోనే సంక్షేమ ఫలాలు

## ఎంపీపీ ఆధ్వర్యంలో మసీదులో ఇఫ్తార్ విందు

విజయపురిసౌత్, మార్చి 15 ప్రభాతవార్త: స్థానికజమియతుల్ ఫిర్దోస్ మసీదులో మాచర్ల ఎంపీపీ తనయుడు బూడిద శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును శుక్రవారం ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు వైకాపా ప్రభుత్వంలో చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ గతేడాది ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు స్మశానవాటిక చుట్టూ 10 లక్షలతో ప్రహరీ నిర్మించామన్నారు. అక్కడక్కడా కొంత పని మిగిలి ఉందని, దానిని వెంటనే రూ.1.60 లక్షలతో పనులు చేయడానికి తన సొంత నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ముస్లిం సోదరుల చిరకాల కోరిక షాదిఖానాను ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే



రామకృష్ణారెడ్డి ఆదేశాల ప్రకారం సుమారు 20 లక్షలతో నిర్మిస్తామని తెలిపారు. ముస్లిం మతపెద్దలు బూడిద శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. వైకాపా పాలనలోనే స్మశానవాటికను ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. ముస్లిం సోదరులకు షాదిఖానా చిరకాల ఆకాంక్ష అన్నారు. రాబోయే ఎన్నికల్లో ముస్లిం సోదరులందరూ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు. అనంతరం బూడిద శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మతపెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిక

మంగళగిరి, మార్చి 15,ప్రభాతవార్త : మంగళగిరిని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న యువనేత నారా లోకేష్ నినాదంతో నియోజకవర్గంలో వలసల పరంపర కొనసాగుతోంది.మంగళగిరికి పట్టణం 16,19,20వార్డులకు చెందిన 75కుటుంబాలు,ఆత్మకూరు కు చెందిన 25కుటుంబాలు టిడిపిలో చేరారు.వారందరికీ యువనేత నారా లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.పట్టణానికి చెందిన జొన్నాదుల శివశంకర్,సాయిప్రసాద్,చిక్కా బాలసూర్యకుమార్,దామర్ల శివశంకర్,వీరస్వామి,వేమూరి మోహన్,కంభంపాటి చందు,కుపంటి




ప్రేమ్‌కుమార్,వేమూరి ప్రభుదాస్ తోపాటు 30కుటుంబాలు శుక్రవారం లోకేష్ సమక్షంలో పార్టీలో చేరారు.కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ,మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు,మంగళగిరి రూరల్ అధ్యక్షులు తోట పార్థసారధి,మంగళగిరి పట్టణ,రూరల్ ప్రధానకార్యదర్శులు రియాజ్,మల్లవరపు వెంకట్,మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు,మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో నేను 18రోజుల ముందు మంగళగిరికి వచ్చాను.ఓడిపోయినా ప్రజల్లోనే ఉంటూ సొంత నిధులు వెచ్చించి సేవ చేస్తున్నామన్నారు.చంద్రబాబు జయహో బిసి సభలో హామీ ఇవ్వగానే ఇప్పుడు యు-1 జోన్ ఎత్తేశారు.ప్రభుత్వ భూముల్లో ఇళ్ళుకట్టుకున్న వారికి పట్టాలు ఇవ్వాల్సి ఉంది,రెండునెలల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే వారందరికీ పట్టాలు ఇవ్వడమే గాక నియోజకవర్గంలో ఇళ్ళులేని పేదలకు 20వేల పక్కా ఇళ్ళు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.మంగళగిరిని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దే మాస్టర్ ప్లాన్ నావద్ద ఉంది,ఈసారి నాకు అవకాశం ఇవ్వండి మీ రుణం తీర్చుకుంటానని లోకేష్ పేర్కొన్నారు.

## 'స్వర్ణకార కార్పొరేషన్ సాధించేదాకా దీక్షలు '

మంగళగిరి, మార్చి 15,ప్రభాతవార్త : గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష ఐదవ రోజు కొనసాగింది.సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ స్వర్ణకార కార్పొరేషన్ సాదనే ధ్యేయంగా ఐదోరోజు నిరంతరాయంగా కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష కు మద్దతుగా సిపిఎం నాయకులు జంజనం రాఘవులు,పిల్లలమర్రి బాలకృష్ణ,ముసలి ఫకీరయ్య,ఏనుగుల కమలాకర్,సిపిఐ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు,గజవల్లి వెంకట కృష్ణారావు,తెలుగుదేశం నాయకులు వింజమూరి ఆశాబాల తదితరులు పాల్గొని మద్దతు



తెలిపారు.అలాగే శ్రీబ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు చిలుకూరి పవన్‌కుమార్ శాస్త్రి,కొడవలి రఘురామ్,కాకుమాను శ్రీనివాసమూర్తి,చావలి అవినాష్,కళ్యాణ్ ప్రసాద్ తదితరులు విచ్చేసి రిలే నిరాహారదీక్ష చేస్తున్న పారేపల్లి మహేష్‌ను వేదమంత్రాలతో ఆశీర్వదించి మా సంపూర్ణ మద్దతు తెలిపారు.అలాగే పారేపల్లి మహేష్ తలపెట్టిన కార్యక్రమం విజయవంతం కావాలని ఆశీర్వదించాచు.దీక్షకు మద్దతుగా దామర్ల మోహన్,దామర్ల నారాయణ,మంద్రు సత్యనారాయణ,కాటు ధనుంజయరావు కొల్లి నాగేంద్ర,బాలాజీ జంజనం వరప్రసాద్,వైసీపీ నాయకులు జంజనం వీరాస్వామి,నల్లబోతుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.ఐదో రోజు చేరిన ఈ ఉద్యమం స్వర్ణకార కార్మికుల్లో ప్రజల్లో ప్రతిపక్ష నాయకుల నుంచి అశేషమద్దతు లభిస్తుందని కానీ ప్రభుత్వం ఇంకా అలసత్వం ప్రదర్శిస్తుందని ఈ పరిణామం వల్ల అందరిలో ప్రస్తుత ప్రభుత్వం పట్ల నిరాశక్తి కలిగి రేపు జరగబోయే ఎన్నికల్లో ఆ ప్రభావం కనబడుతుందని కావున రేపటికల్లా ప్రభుత్వం స్వర్ణకార కార్పొరేషన్ మరియు ఇతర సమస్యలపై తక్షణమే స్పందించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని పారేపల్లి మహేష్ డిమాండ్ చేశారు.

## అవినీతి పాలన అంతమే కూటమి లక్ష్యం

రేపల్లె, మార్చి 15, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉన్న అవినీతి పాలనను తుదముట్టించేందుకు టిడిపి-బిజెపి-జనసేన కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బూడపాటి శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పి చరమగీతం పాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ నెల 17వ తేదీ చిలుకలూరిపేటలో ప్రధాన నరేంద్రమోడి ఆధ్వర్యంలో




నిర్వహిస్తున్న ప్రజాగళం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ స్వప్రయోజనాల కోసం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం బిజెపితో పొత్తు పెట్టుకొని కూటమిగా ఏర్పడి సైకో పాలనపై యుద్ధం చేస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కూటమి సైనికులు నిరంతరం ప్రజల్లోకి వెళ్ళి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మత్తి భాస్కర్‌రావు, బిజెపి నాయకులు సాంబశివరావు, టిడిపి నాయకులు జీవి నాగేశ్వరరావు, సుబ్రమణ్యం, తాతా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం వైకాపాతోనే

అమృతలూరు, మార్చి 15, ప్రభాత వార్త: రానున్న సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ సమయం దగ్గర పడుతున్నకొద్దీ వేమూరు నియోజకవర్గ వైయస్ఆర్‌సిపి సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు తన ప్రచారంలో దూకుడు పెంచారు.



2014లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన అశోక్‌బాబుకు ప్రజా సమస్యల పట్ల, రాజకీయాల పట్ల పూర్తి అవగాహన ఉంది. దీనిని గమనించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సిఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అభ్యర్థుల మార్పులు చేర్పుల్లో భాగంగా అశోక్‌బాబును వేమూరు నియోజకవర్గం వైయస్ఆర్‌సిపి సమన్వయకర్తగా ప్రకటించారు. దీంతో అశోక్‌బాబు వేమూరు నియోజకవర్గంలోని అమృతలూరు మండలం కూచిపూడి గ్రామంలో నివాసం ఉంటూ, గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసి ప్రజలకు, వైయస్ఆర్‌సిపి నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారిని సమన్వయం చేసుకుంటూ అతి తక్కువ సమయంలో నియోజకవర్గ ప్రజల్లో, నాయకుల్లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అశోక్‌బాబు అంటే మాట ఇస్తే మాట మీద నిలబడే నాయకుడు అనే గుర్తింపును ప్రజల్లో తెచ్చుకున్నారు. ఇప్పటికే పలు కార్యక్రమాల ద్వారా నియోజకవర్గంలోని అమృతలూరు, వేమూరు, చుండూరు, కొల్లూరు, భట్టిప్రోలు గ్రామల ప్రజలను, నాయకులు, కార్యకర్తలను కలుస్తూ అశోక్‌బాబు బిగిబిగిగా ఉన్నారు. అశోక్‌బాబుతో పాటు ఆయన భార్య లక్ష్మి కూడా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ మహిళలతో పరిచయాలు పెంచుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు.

# వరికపూడిశెల పూర్తి చేద్దాం....మాచర్లను అభివృద్ధి చేద్దాం

దుర్గి, మార్చి 15, ప్రభాతవార్త :పల్నాడు ప్రజల చిరకాలవాంఛ వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తిచేసుకొని మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులు అన్నారు. శుక్రవారం దుర్గిలో జరిగిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అభివృద్ధికి నేను...రక్షణకు జూలకంటి అండగా ఉంటామన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త పట్టువీడని సంకల్పంతో పనిచేసి విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. మీరు ఓటు వేయాల్సింది,



పనిచేయాల్సింది మాచర్లను అభివృద్ధి చేసుకోవటానికే. యుద్ధం చేసి గెలచి నీటిని తెచ్చుకుందాం, వరికపూడిశెల ప్రాజెక్టును సాకారం చేసుకుందామన్నారు. మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో పేదలను మోసం చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మద్యపానాన్ని నిషేధిద్దామని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి వాటి రేట్లను పెంచి పేదల రక్తాన్ని పీల్చారన్నారు. ఒక్కసారి పదవి ఇవ్వండి అని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడన్నారు. రానున్న ఎన్నికల్లో తనకన్న శ్రీకృష్ణదేవరాయులకు అధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. గ్రామానికొచ్చిన నాయకులకు అభిమానులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. నాయకులను గజమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో టిడిపినాయకులు చిరుమామిళ్ళ మధుబాబు, యాగంటి మల్లిఖార్జునరావు, మేకలదాసు, కుర్రి శివారెడ్డి, సింగు నాగేశ్వరావు, దుగ్గెంపూడి జానకిరామయ్య, ధారునాయక్; జనసేన నాయకులు పులి హరి, రుద్రాల రవి, రామాంజనేయులు, బిజెపి నాయకులు వెలిదండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

మాచర్ల, మార్చి 15 ప్రభాతవార్తః నియోజకవర్గ పరిధిలోని 22 మంది అనారోగ్య కారణాలతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వారికి రూ. 14.37 లక్షలు మంజూరయ్యాయి. ఈ నగదు చెక్కులను



శుక్రవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ప్రభుత్వవిప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

మాచర్ల, మార్చి 15 ప్రభాతవార్తః పట్టణంలోని జమ్మలమడక రహదారిలో గల బొంబాయి కంపెనీ బ్రిడ్జి వద్ద శుక్రవారం సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. పులి మల్లికార్జునరావు అనే వ్యక్తి వద్ద 16 మద్యం బాటిళ్లను గుర్తించారు. బాటిళ్లను స్వాధీనం చేసుకొని మల్లికార్జునరావుపై కేసు నమోదు చేశారు.

## మాచర్ల పట్టణంలో చోరీ

మాచర్ల, మార్చి 15 ప్రభాతవార్తః పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల ఓ గృహంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన దంపతులు బాలయ్య, పుల్లమ్మలు రాత్రి వేళ తమ కోడలు వద్ద నిద్రించేందుకు పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీకి వెళ్లారు. శుక్రవారం తిరిగి వచ్చి చూసేసరికి గృహంలోని తలుపులు తెరిచి ఉండడంతోపాటు బీరువా పగులకొట్టి ఉంది. దీనిపై పట్టణ పోలీసులకు



సమాచారం అందించగా వారు వచ్చి పరిశీలించి కేసు నమోదు చేశారు. రూ. 2.50 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలతోపాటు రూ. 20 వేల నగదు అపహరణకు గురైనట్లు బాధిత దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గురజాల బరిలో తెదేపా అభ్యర్థి 'యరపతినేని '

గురజాల, మార్చి 15 ప్రభాతవార్తః గురజాల నియోజకవర్గ టీడీపీ అసెంబ్లీ అభ్యర్థిగా యరపతినేని మరోమారు బరిలో నిలిచారు. ఏడోసారి తెలుగుదేశం తరుపున పోటీలోకి దిగుతున్నారు. నిన్నా మొన్నటి దాకా టీడీపీ తరుపున అభ్యర్థులుగా పలువురు పేర్లు వినిపించినా పార్టీ అధిష్టానం మాత్రం యరపతినేని వైపు మొగ్గు చూపింది. మరోమారు యరపతినేనిపై పూర్తి నమ్మకముంచింది. నియోజకవర్గంలో టీడీపీ



బలోపేతానికి యరపతినేని ఎంతగానో కృషి చేశారు. అధినేత చంద్రబాబు వద్ద కూడా ఆయనకు మంచి మార్కులే ఉన్నాయి. 1994, 2009, 2014లలో గురజాల నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు యరపతినేని. టీడీపీ హయాంలో పార్టీ కష్టకాలంలోనూ క్యాడర్‌కు అండగా నిలుస్తూ తానున్నానంటూ భరోసా కల్పించారు. రానున్న ఎన్నికల్లో యరపతినేని పేరు ఖరారు కావడంతో టీడీపీ నేతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. బాణా సంచా కాల్చి, కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గెలుపే ధ్యేయంగా ఇప్పటికే యరపతినేని తన వ్యూహాలకు పదునుపెట్టారు. అందుకు తగినట్టుగానే అమలు చేస్తున్నారు. యరపతినేని వ్యూహాలు పలిస్తాయో లేదో కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

## 18 నుంచి పది పరీక్షలు..ఏర్పాట్లు పూర్తి

కొల్లిపర,మార్చి 15 ప్రభాతవార్త: పదోతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయటంతో పాటు సంబంధిత కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నామని ఎంఈఓ సాల్మన్ రాజు అన్నారు.శుక్రవారం ఈ నెల 18 వ తేదీన పదవతరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఆయన పరీక్షా కేంద్రాలను పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలకు ఈ ఏడాది మండలంలో 493 మంది



విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.వల్లభాపురం హైస్కూల్‌లో 99 మంది విద్యార్థులు,కొల్లిపర హైస్కూల్‌లో 268 మంది విద్యార్థులు,అత్తోటలో 126 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు చెప్పారు.పరీక్ష సమయంలో సంభందిత కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.

## ఆనందబాబు విజయమే లక్ష్యంగా పని చేయాలి

కొల్లూరు, మార్చి 15, ప్రభాత వార్త : పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వేమూరు నియోజకవర్గ టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబబు గెలుపు కోసం కొల్లూరు మండల పరిధిలోని కిష్కిందపాలెం గ్రామంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటా



తిరిగి టిడిపి మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆనంద్‌బాబును గెలిపించాలంటూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ముమ్మనేని వెంకట సుబ్బయ్య, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన్ ప్రసాద్, కొల్లూరు మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు టిడిపిదే: మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో టిడిపి అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని అధికారాన్ని చేపట్టబోతుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా ఎంపికైన గళ్ళా మాధవి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో మీ గెలుపు తథ్యమని, వైకాపా పాలనపై ప్రజలు విసిగి వేశారి పోయారన్నారు. ఇక ఈ పార్టీని భరించే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. నరేంద్రకుమార్‌ను కలిసిన మాధవికి శుభాకాంక్షలు తెలిపారు. తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.



## బాధితులకు రెడ్‌క్రాస్ అండ అభినందనీయం

పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త: ఆపదలో ఉన్న బాధితులను ఆదుకొనేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ముందుకు రావడం అభినందనీయమని తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణ సింగ్ అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లిలో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు, అదే విధంగా పట్టణంలోని 19వ వార్డు, యానాది కాలనీలో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ సొసైటీ తరఫున నిత్యావసరాలు, దుప్పట్లు తదితరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సూర్యనారాయణసింగ్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ ఏ నాటి నుండో బాధితులకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కూడా ముందుక వచ్చి తమ వంతుగా స్పందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి.రామకృష్ణ, రెడ్‌క్రాస్ సొసైటీ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాసకిరణ్, జిల్లా కో ఆర్డినేటర్ షేక్ జానీ రసూల్, సీనియర్ అసిస్టెంట్ పులుగు ఆనందరావు, గ్రామ రెవెన్యూ అధికారి కిరణ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్‌విందులో పాల్గొన్న సీనియర్‌నేత

పెదకాకాని,మార్చి15ప్రభాతవార్త: పెదకాకానిలో ఎంపిటిసి సభ్యురాలు షేక్.గురుజార్ నివాసంలో శుక్రవారం సాయంత్రము సుమారు 7.30గంటలకు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో



ఉండేముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు పొన్నూరు నియోజకవర్గ అభ్యర్ధి అంబటి మురళీకృష్ణ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్మీయత మతసామరస్యానికి ప్రతీక గా ముస్లిం సోదరులు రంజాన్ మాస అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పఠాన్ మస్తాన్,గౌస్, మండల యువజన ఉపాధ్యక్షులు షేక్.బాషిద్,తదితరులు పాల్గొన్నారు.

## సంగీత సన్మండలి వార్షికోత్సవం

గుంటూరు కల్చరల్, మార్చి 15,ప్రభాతవార్త : గాయత్రి మహిళా సంగీత సన్మండలి 27వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 16,17తేదీల్లో బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై జరుపుకోనున్నట్లు ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి తెలిపారు.ప్రముఖ సంగీత విద్వాంసుల కచేరీలు జరుగుతాయని సంగీత సేవలో తరిస్తున్న పలువురిని సత్కరిస్తామని ఆమె తెలిపారు.

## కిక్ బాక్సింగ్‌లో యాసం కోటి నాగబాబు ప్రతిభ దేశానికే గర్వకారణం

--జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లరావు

గుంటూరు విద్య, మార్చి 15,ప్రభాతవార్త : గత నెలలో 3వ వాకో ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన కిక్ బాక్సింగ్‌పోటీల్లో 23దేశాలు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా,రేపల్లె మండలం,కారుమూరి గ్రామానికి చెందిన యాసం కోటి నాగబాబు ఇండియా తరఫున పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి 3వస్థానం సాధించడం గుంటూరు జిల్లాకే గర్వకారణం అని జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లరావు పేర్కొన్నారు.స్థానిక బి.ఆర్.స్టేడియంలో యాసం కోటి నాగబాబు కు సత్కారం జరిగింది.ఈ



సందర్భంగా మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ యాసం కోటి నాగబాబు కాంస్యపతకం సాధించడం దేశానికే గర్వకారణమన్నారు.కిక్ బాక్సింగ్ ఒక మార్షల్ క్రీడ అని,దీనికి ఫిట్‌నెస్ చాలా ముఖ్యమన్నారు.ఈ క్రీడను ఆదరాభ్యుదరాలు ఎంతోకోరని,దీనిలో ఫిట్‌నెస్ కొరకు చాలా ఖర్చు అవుతుందన్నారు.కానీ అతిసామాన్య కుటుంబం నుంచి వచ్చిన యాసం కోటి నాగబాబు కష్టపడి దేశం గర్వించే విధంగా పతకం సాధించడం ఆయన కృషి,పట్టుదలకు నిదర్శనమన్నారు.ఇలాంటి అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత కూడా స్పాన్సర్లపై ఉందని,దేశానికి మంచిపేరు తీసుకొస్తున్న అంతర్జాతీయ క్రీడాకారుడు కోటి నాగబాబును సహాయ సహకారం అందించేందుకు దాతలు,సంస్థలు,కంపెనీలు ముందుకు రావాలని కోరారు.త్వరలో వియత్నాంలో జరిగే ఏషియన్ చాంపియన్‌షిప్స్ లో నాగబాబు ఆడబోతున్నారని,అంతర్జాతీయ స్థాయిలో కూడా గుంటూరుకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందేలా కృషిచేస్తానని వెంకటేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా కోటి నాగబాబు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశీస్సులు అనుగుణంగా కోచ్ పవన్ కుమార్ పర్యవేక్షణలో పట్టుదలతో ఈ స్థాయికి ఎదిగినట్లు తెలిపారు.నాకు ఇప్పటివరకు ఇంతస్థాయికి వెళ్ళడానికి ఆర్థికంగా సపోర్టు చేసిన ఉగ్గిరాల సీతారామయ్యకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి వెళ్ళానని అన్నారు.భవిష్యత్తులో ఇంటర్నేషనల్,ఆసియా క్రీడలు ఆడేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సాహం,సహాయ సహకారాలు నాకు ఎప్పుడు ఉండాలని ఆర్థికంగా నాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారం అందిస్తే రానున్న రోజుల్లో ఇంకా మంచి పతకాలు సాధిస్తానని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.


## మంత్రి రజినీపై విమర్శలు తగదు



గుంటూరు విద్య, మార్చి 15,ప్రభాతవార్త : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి విడదల రజినిపై విమర్శలు తగదని మాల ఐక్యవేదిక సమితి రాష్ట్ర అధ్యక్షులు స్టాలిన్‌బాబు పేర్కొన్నారు.స్థానిక లక్ష్మీపురంలోని దళిత హక్కుల పోరాట సంఘం కార్యాలయంలో శుక్రవారం స్టాలిన్‌బాబు మాట్లాడారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాధన కోసం కృషిచేస్తున్న రజినీపై కాల్వ రవి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇది ఎంతమాత్రం తగదని తెలిపారు.అంబేద్కర్ దేవుడని విగ్రహాలు కట్టి గొప్పకీర్తి తెచ్చిన ఘనత విడదల రజినికే ఉందని వెల్లడించారు.ఎవరెన్ని విమర్శలు చేసినా గుంటూరుపశ్చిమంలో గెలిపించుకొని తీరుతామని స్పష్టంచేశారు.చిలకా డేవిడ్,లక్ష్మయ్య, రమాకాంత్,నరేష్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కులపంపిణీ

తెనాలి, మార్చి 15, ప్రభాత వార్త : వివిధ అనారోగ్య సమస్యలతో ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న తెనాలి నియోజకవర్గంలోని 18మందికి ఎమ్మెల్యే శివకుమార్ సిఫార్సు మేరకు రూ.28లక్షల73వేల రూపాయలు సిఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరయ్యాయి. ఈ క్రమంలో



శుక్రవారం ఎమ్మెల్యే శివకుమార్ దరఖాస్తు చేసుకున్న వారికి వచ్చిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ధర్మరాజుల చెన్నకేశవులు, ఎన్‌సిసి శ్రీను, కాళిదాసు వెంకటేశ్వరరావు, 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోనగర్ వద్ద ఆర్టీసి బస్సును ఢీ కొన్న ఆటో

తెనాలి, మార్చి 15, ప్రభాత వార్త : తెనాలి-విజయవాడ ప్రధాన రహదారిపై ఆటో నగర్ సమీపంలో శుక్రవారం సాయంత్రం ఆర్టీసి బస్సు ను ఆటో ఢీ కొన్న ప్రమాదంలో 10మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో ఆటోలో 12మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వీరులో 3ముగ్గురు పరిస్థితి విషమంగా ఉందని, గాయపడిన వారిలో ఇరువురు చిన్నారులు,



పలువురు మహిళలు ఉన్నారు. బాధితులంతా కొల్లిపర మండలం మున్నంగి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. కఠెవరంలో బంధువు మృతి చెందితే ఆ కార్యక్రమానికి వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. క్షతగాత్రులు తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు పొందుతుండగా ఆటో డ్రైవర్ పరిస్థితి విషమయంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన భూ హక్కు చట్టం 27-23 తక్షణమే రద్దు చేయాలి

తెనాలి, మార్చి 15, ప్రభాత వార్త : నూతన భూ హక్కు చట్టం కార్యచరణ ప్రజల ఆస్తులకు భద్రలేని తీరుగా ఉందని తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక కోర్టు హాలు ఎదుట న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా శుక్రవారం ప్రముఖ న్యాయవాది యర్రంశెట్టి శివరామకృష్ణ రిలే దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు




చేసిన టైటిల్ యాక్టు వల్ల ప్రతి ఒక్కకి నష్టం జరుగుతుందని,ఈ యాక్టు ప్రభుత్వ ఉద్యోగుల చేతుల్లోకి వెళ్ళడం ద్వారా రాజకీయ నాయకుల కనుసన్నల్లో ఉండటం వల్ల సామాన్య మానవునికి తీరని నష్టం జరుగుతుందని ప్రజాక్షేమం దృష్టిలో ఉంచుకుని న్యాయవాదులందరూ జిల్లా ఫెడరేషన్ పిలుపు మేరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. దీక్షా శిబిరంలో పలువురు నాయ్యవాదులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ,బీసీ కాలనీలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పెదకాకాని,మార్చి15,ప్రభాతవార్త: మండల పరిధిలోని వెనిగండ్లగ్రామంలో గల యాదవపాలెం,రజకపాలెం,సుగాలి కాలనీ,జంగాలకాలనీ,ఎస్సీ,ఎస్టీ,బీసీ కాలనీ ప్రజానికంతో శుక్రవారం ముఖాముఖి(కార్నర్)సమావేశంలో హజరై వారు ఎదుర్కొంటున్న సమస్యలైను మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ముఖాముఖిగా అడుగుతున్నారు.ఈ సందర్భంగా పలు



కాలనీవాసులు మాట్లాడుతూ త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే ఈసమస్యను పరిష్కరించాలని నరేంద్రకుమార్ కోరారు.కాలనీలో గత ప్రభుత్వంలో ఇచ్చిన పింఛన్లు జగన్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన తరువాత కొంతమంది కొన్ని కారణాలు వల్లన తీసివేసిందాని తీసివేసిన పింఛన్లను మరల ఇప్పించవలిసిందిగా కోరారు.ఎస్సీకాలనీలో వున్న గ్రంథాలయము శిధిలవ్యవస్థలో ఉన్నదానిదానిని మరమతులు చేయుంచాలని,యాదవపాలెంలో ఎవరూ అయనా మరణించిన తరువాత జరుగు కార్యక్రమం గాజుపూసలు తీసుకొన్నెందుకు ఒక్క షెడ్డు కట్టించాలని, రజకల చెరువును అభివృద్ధిచేసి దాని చుట్టూ పినిషింగ్,చెరువుచుట్టూ వాకింగ్ టాక్ ఏర్పాట్లు చేయాలని, రజకచెరువు ప్రక్కన వున్న స్థలంలో నికుపేదలు అనధికారకంగా ఏర్పాటు చేసుకున్న ఇండ్లకు ఇంటిపన్ను, కరెంట్ మీటర్లు ఏర్పాటు చేయాలని కొరారు.ఈసమస్యలపై సానుకూలంగా స్పందించిన ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అధికారంలోకి రాగానే సమస్యలను సత్వరమై పరిష్కారానికి కృషి చేస్తానని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో పొన్నూరు జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రణం మార్కొండేయులుబాబు, ఉగిరాల సీతారామయ్య,గ్రామంలోని గుంటూరుజిల్లా బిసిసెల్ అధికార ప్రతినిధి గద్దంశ్రీనువాసు,మండల అధ్యక్షులు వలివేటి మురళి,జిల్లా నాయకులు దర్శి భాస్కరరావు,అలపాటి సత్యం, కె.మల్లిఖార్జునరావు,తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు

గుంటూరు విద్య, మార్చి 15,ప్రభాతవార్త : స్వావలంభి భారత్ అభియాన్ ఆధ్వర్యంలో గుంటూరు ఇంజనీరింగ్ కళాశాల్లో ఇంజనీరింగ్ విద్యార్థులకు వ్యాపార,ఉదో ్యగ అవకాశాల కల్పన మీద అవగాహన సదసు ్స నిర్వహించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకోటయ్య,కళాశాల



ఈ-సెల్ కన్వీనర్ ఏ.రాఘవ, మోటివేషనల్ స్పికర్ ట్రైనర్ ,బిజినెస్ కోచ్ శ్రీధర్‌బాబు సిహెచ్ఎస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సీఈవో సిహెచ్ శ్రీధర్, గుంటూరు జిల్లా పరిశ్రమల కేంద్రం జాయింట్ డైరెక్టర్ మదన్మోహన్‌శెట్టి కార్యక్రమంలో పాల్గొని..మాట్లాడుతూ యువత ఉద్యోగాలే కాకుండా కొత్త పారిశ్రామిక వేత్తలుగా కూడా ఎదగాలని ఉద్యోగం చేసే స్థాయి నుంచి ఉదో ్యగం ఇచ్చే స్థాయికి ఎదగాలని అందుకు గాను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాల పట్ల అవగాహన చెందినవాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు.కార్యక్రమంలో 250మంది విద్యార్థులు,10మంది కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.కార్యక్రమానికి స్వావలంభి భారత్ అభియాన్ గుంటూరు జిల్లా కన్వీనర్ జి.శ్రీనివాసరావు,పల్నాడు జిల్లా కన్వీనర్ డి.కోటేశ్వరరావు,జిల్లా ఆర్గనైజర్ డి.వేంకటేశ్వర్లు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు.

## కలిసి పనిచేద్దాం....జగన్‌ను ముఖ్యమంత్రిని చేద్దాం!!

-సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త: గతంలో జరిగిన సంఘటనలను, విషయాలను పక్కనపెట్టి కలిసి పనిచేద్దామని....జగన్‌ను ముఖ్యమంత్రిని చేద్దామంటూ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పార్టీకి దూరంగా ఉన్న నాయకులను కలిసి ఆహ్వానిస్తున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలోని వైకాపా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాసరావును కలిశారు. గతంలో ఏం జరిగిందో నాకు అయితే తెలియదు...ప్రస్తుతం నేను ఎన్నికల బరిలో



ఉన్నందున కలిసి పనిచేద్దాం రమ్మని ఆహ్వానించారు. నేను ప్రతి నాయకుడు, కార్యకర్తకు ప్రాధాన్యత ఇస్తానని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. మళ్ళీ పొన్నూరు గడ్డపై వైకాపా జెగురవేసి జగన్‌కు గిఫ్టుగా ఇవ్వాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు. ఈ సందర్భంగా సూరిశెట్టి శ్రీనివాసరావు అంబటిని, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావును సత్కరించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసి కర్లపూడి రమేష్, ఎఎంసి మాజీ ఛైర్మన్ బొనిగల వేణుప్రసాద్, ఉప్పరపాలెం, దండమూడి సర్పంచులు తిరుపతయ్య, భవనం వంశీరెడ్డి పలువురు గ్రామస్తులున్నారు.

## గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త: ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నూతనంగా పార్టీ పదవులు పొందిన పలువురిని అంబటి ఘనంగా సత్కరించారు. పార్టీకి అంకితభావంతో సేవలందించిన వారికి పదువులు వాటంతటవే వస్తాయనడానికి నేడు సన్మానితులే



కారణమన్నారు. ఈ ఐదేళ్ళలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేదల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారన్నారు. మళ్ళీ పేదలందరికీ ఆ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాలంటే తప్పనిసరిగా జగన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీ పదవులు పొందిన నాయకులంతా పార్టీ బలోపేతానికి కృషి చేయడంతోపాటు పార్టీకి దూరంగా ఉన్నవారిని కూడా పార్టీలోకి ఆహ్వానించాలని, వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికి వివరించాలన్నారు. అదే విధంగా ఇంకెవరైనా ఓటు హక్కుకు అర్హత సాధించి ఉంటే వారిచేత దరఖాస్తు చేయించాలని, వారికి ఓటు హక్కు విచ్చే విధంగా చూడాలన్నారు. నామినేషన్ల ముగింపు వరకు ఓటర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అదే విధంగా ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరిని ఓటు వినియోగించుకొనే విధంగా చైతన్యం తేవాలన్నారు. అనంతరం నూతనంగా పార్టీ పదవులు చేపట్టిన వారిని శాలువాలతో, బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాసరావు,రుద్రపాటి ఆదిశేషు, కర్లపూడి రమేష్, షేక్ నాజర్, మల్లెల రాజు తదితరులున్నారు.

## గ్రామాల్లో సిఐఎస్‌ఎఫ్ దళాల కవాతు

పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చేబ్రోలు మండల పరిధిలోని చేబ్రోలు, శలపాడు, నారాకోడూరు గ్రామాల్లో సిఐఎస్‌ఎఫ్ దళాలు కవాతు నిర్వహించాయి. చేబ్రోలు ఎస్సై పరుచూరు మహేష్‌కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కవాతులో ఎస్సై మాట్లాడుతూ ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎవరూ భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికలు



ప్రశాంతంగా జరిగేందుకే వివిధ రకాల పోలీసులు దళాలు మీకు రక్షణగా ఉన్నాయన్నారు. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించబోమన్నారు. ఎంతటి వారైన ఎన్నికల నిబంధనావళిని పాటించాల్సిందేనన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే శిక్షింపబడతారని చెప్పారు. ప్రజలంతా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. మరీ ముఖ్యంగా విద్యనభ్యసిస్తున్న యువత గొడవల్లో కేసులు నమోదైతే జీవితాన్ని నష్టం చేసుకొన్నవారవుతారని చెప్పారు.

## ప్రతికార్యకర్తకు వైకాపాలోనే గుర్తింపు

పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త: అంకిత భావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు వైకాపాలోనే సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక అరటికాయల కొట్ల బజారులో ఇటీవల వైఎస్సార్‌టియుసి కమిటి



ప్రధానకార్యదర్శిగా నియమితులైన అంబటి పూర్ణచంద్రశేఖరరావుకు అభినందన సభ నిర్వహించారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఛైర్మన్ ఆకుల మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి పూర్ణ చంద్రశేఖరరావు చేసిన సేవలను పార్టీ పెద్దలు గుర్తించారన్నారు. రానున్న కాలంలో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. సన్మానగ్రహీత అంబటి పూర్ణచంద్రశేఖరరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ పదవి అప్పగించినందుకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు, సమన్వయకర్త అంబటి మురళీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబటి వెంకటేశ్వరరావు, మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు, ఫ్రూట్స్ వ్యాపారులు తదితరులున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ఎంతో ప్రయోజనకరం

పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త: పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమని నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని నండూరు గ్రామంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమంలో అంబటి పాల్గొని ప్రసంగించారు.ఎటువంటి జబ్బులున్నప్పటికీ ఈ కార్యక్రమంలో వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. అసవరాన్ని బట్టి కార్పోరేట్ హాస్పటల్స్‌లో కూడా వైద్య సేవలు అందిస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాలల్లోని రోగులు పట్టణాలకు వెళ్ళి వైద్య పరీక్షలు చేయించుకోవడం కష్టతరంగా ఉంటుందన్న ఉద్దేశంతోనే జగన్మోహనరెడ్డి ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఈ విధానం వల్ల ప్రతి రోగి యొక్క వివరాలు వైద్యాధికారుల వద్ద ఉంటాయన్నారు. దీని ద్వారా హఠాత్తుగా ఎలాంటి జబ్బులు వచ్చినా సులభంగా వైద్య సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, డాక్టర్ హేమలత, డాక్టర్ నాదెండ్ల వెంకటరమణ, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఎంపిటిసి నాగరాజు, సర్పంచి అక్కి నాగరాజు, మైనార్టీ నాయకుడు షేక్ నాజర్ తదితరులున్నారు.

16-3pg5exHMNWJQE.qxd:16-3pg5exHMNWJQE.qxd 01/01/01 10:15 AM Page 1



# వివాదానికి అతీతంగా పౌరసత్వ సవరణ చట్టం

## ఒక స్వతంత్ర దృక్పథం

పౌరసత్వ (సవరణ) చట్టం డిసెంబర్ 2019లో ఆమోదించబడినప్పటి నుంచి భారతదేశంలో కీలకమైన చర్చనీయాంశమైన చట్టంగా ఉద్భవించింది. ఇది తీవ్రమైన చర్చలను రేకెత్తించింది. విస్తృతమైన నిరసనలకు దారి తీసింది. పొరుగున ఉన్న పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి హింసించబడిన మైనారిటీలకు భారత పౌరసత్వాన్ని వేగవంతం చేయడానికి రూపొందించిన ఈ చట్టం మద్దతు మరియు వ్యతిరేక తను ఎదుర్కొంది. నేషనల్ రిజిస్ట్రర్ ఆఫ్ సిటీ జన్స్ నుంచి విడదీయబడిన సిఎఎ ని స్వతంత్రంగా చూడటం, దానికి వ్యతిరేకంగా నిరసనలతో ముడిపడి ఉన్న తప్పుడు సమాచారాన్ని గుర్తించడం చాలా కీలకం. సిఎఎలో ఎన్ఆర్సికి సంబంధించి ఎటువంటి నియమాలు లేనందున, ఈ చట్టం చుట్టూ ఉన్న సంక్లిష్టతలను విప్పడానికి సమాచార చర్చలను ప్రోత్సహించడం చాలా అవసరం.

పౌరసత్వ సవరణ చట్టాన్ని అర్థం చేసుకోవడంలో ప్రాథమిక అంశం ఏమిటంటే దానిని జాతీయ పౌరుల రిజిస్టర్ నుంచి విడిగా పరిగణించడం. 2019 గందరగోళ సంఘటనలతో తప్పుడు సమాచారం ముఖ్యమైన పాత్ర పోషించింది. అపోహల ఆధారంగా ప్రజలను వీధుల్లోకి నడిపించింది. సిఎఎ, ఎన్ఆర్సిలు విభిన్నమైన అంశాలు అని గుర్తించడం చాలా అవసరం. వాటిని కలపడం వాటి యొక్క సారాంశాన్ని అస్పష్టం చేయడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. అవగాహనతో కూడిన చర్చల కోసం వాదించడం, అపోహలను తొలగించడం, నిరసనలు ఖచ్చితమైన అవగాహనతో ఉండేలా చూసుకోవడంలో కీలకం. భారతదేశం బలమైన హిందూ మెజారిటీ దేశంగా, పొరుగు దేశాల నుంచి హింసించడబడిన మతపరమైన మైనారిటీలకు అభయారణ్యంగా నిలించింది. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లలో తీవ్రమైన హింసను ఎదుర్కొంటున్న హిందువులు, సిక్కులు. బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రైస్తవులు సిఎఎ ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుంది. ముస్లింలను మినహాయించడం భారతీయ సమాజంలో వారిని అట్టడుగున ఉంచే ప్రయత్నం కాదు. అయితే పొరుగు దేశాలలో అదేస్థాయిలో హింసను మెజారిటీ ముస్లిం జనాభా ఎదుర్కొలేదు అని గుర్తిస్తుంది. ముస్లింకు పౌరసత్వాన్ని సహజీకరణతో సహా ప్రత్యామ్నాయ మార్గాలు అందించబడ్డాయి.

పొరుగు దేశాలలో ప్రత్యేకించి పాకిస్థాన్‌లో మైనారిటీలను హింసించడం వల్ల ఉత్పన్నమయ్యే సంభావ్య సంక్షోభాల గురించిన ఆందోళన చెందవలసి ఉంది. ఈ సమస్యను మానవతా దృక్పదతో సంప్రదించడం చాలా అవసరం, మత మార్పిడి, మహిళలపై దౌర్జన్యాలు ఆ దేశాలలో ప్రబలంగా ఉన్నాయి. సిఎఎ మత మార్పిడి సంబంధిత అఘాయిత్యాలను ఎదుర్కొన్న వారికి ముఖ్యంగా మహిళలకు ఒక మార్గాన్ని అందించడానికి ప్రయత్నిస్తుంది. వారికి భారతదేశంలో ఆశ్రయం మెరుగైన జీవితానికి అవకాశం కల్పిస్తుంది.

భారతదేశం పౌరసత్వ సవరణ చట్టం సంక్లిష్టతలతో పోరాడుతున్నందున దానికి సూక్ష్మంగా సంప్రదించడం చాలాముఖ్యం. చట్టాన్ని ఎన్ఆర్సి నుంచి స్వతంత్రంగా చూడాలి. తప్పుడు సమాచారం వెదజల్లకుండా సమిష్టి ప్రయత్నాలు చేయాలి. హింసించబడుతున్న హిందూ మైనారిటీలకు స్వర్గధామంగా భారతదేశం పాత్రను గుర్తించడం, సంభావ్య సంక్షోభాల ఆందోళనలను మానవతా దృక్పథంతో పరిష్కరించడం చాలా అవసరం. సమాచార చర్చలను ప్రోత్సహించడం ద్వారా విలువలు, సానుభూతితో దేశం సిఎఎ అమలును ముందుకు జరిపించవచ్చు.

- ఇన్షా వార్సీ
ఫ్రాంకోఫోన్ మరియు జర్నలిజం అధ్యయనం
జామియా మిలియా ఇస్లామియా

# కొత్త ఓటర్లు, యువ జనాభాపై బిజెపి ఫోకస్

## పెహలా వోట్ మోడీకో వెబ్ సైట్ప్రారంభం



న్యూఢిల్లీ, మార్చి 15: సార్వత్రిక ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కు పొందిన యువకులు, ఇప్పటికే ఓటరుకార్డులుపొందినయువతకు బిజెపి గ్యాలం వేస్తోంది. వీరికోసం ప్రత్యేకించి లఘు విడియోలను రూపొందించి మోడీ ప్రభుత్వ కార్యాచరణలు, కొత్తకార్యాచరణలను వారికి అవగాహన పెంచేందుకు ప్రచారాస్త్రాలుగా వినియోగిస్తోంది. విద్య, ఆరోగ్యం, కమ్యూనికేషన్, స్టార్టప్స్ వంటి వాటికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు పార్టీ నాయకులు చెపుతున్నారు. అధికార పార్టీ ఇందుకోసం సోషల్‌మీడియాను విస్తృతంగా వినియోగిస్తోంది. ఇందుకోసం పార్టీ పరంగా "పెహలావోట్‌మోడీకో డాట్ బిజెపి డాట్ ఆర్గ్" అన్న వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించింది. ఎన్నికల్లో యువత మద్దతును సాధించేందుకు ఎక్కువ కృషిచేస్తోంది. దేశంలో యువజనాభాయే 44కోట్లకుపైగా ఉంది. మరీ ముఖ్యంగా 45 ఏళ్లలోపు ఉన్నవారయితే మూడొంతులవరకూ ఉన్నారు. వీరిలో ఓటు హక్కు పొందినవారు కూడా 50శాతానికిపైగా ఉన్నట్లు అంచనా. వీరి ఓట్లను కూడా రాబట్టుకోగలిగితే అబ్‌కీబార్ చార్ సౌపార్ అన్న నినాదానికి సార్థకత చేకూరుతుందని బిజెపి బలంగా విశ్వసిస్తోంది. పైగా శనివారమే ఎన్నికల షెడ్యూలు విడుదలవుతుండటంతో ఎన్నికల్లో మరింత విస్తృత ప్రచారానికి బిజెపి ఎన్డీయే కూటమి పార్టీలు శ్రీకారం చుట్టాయి. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్టార్టప్ ఇండియాను ప్రధానంగా ప్రచారంచేస్తోంది. దేశంలో ఇప్పటివరకూ లక్షకుపైగా స్టార్టప్‌లు వచ్చాయని, 100కుపైగా యూనికార్న్‌లు ఏర్పడ్డాయన్న అంశం ప్రజల్లోకి తీసుకెళుతోంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీతో మొత్తం విద్యా వ్యవస్థనుప్రక్షాళన చేసామన్న సంకేతాలు పంపిస్తోంది. అలాగే 390 కొత్త యూనివర్శిటీలు, ఏడు ఐఐఎంలు, ఏడు ఐఐటిలు, 15 ఎఐఐఎంలు గడచినపదేళ్లలోనే సాధించామన్న అంశాన్ని యువ ఓటర్లలోకి తీసుకెళుతోంది. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వీలుగా ఖేలో ఇండియాను తీసుకొచ్చామని, అలాగే టార్గెట్ ఒలింపిక్ పోడియమ్ స్కీమ్ (టాప్స్)ను ప్రవేశపెట్టామని, ఎక్స్‌ప్రెస్‌వేలు, వందేభారత్ రైళ్లు, వివిధ విదేశీ ఓడరేవులోతో లింకులు వంటి వాటితో భారత మౌలికవనరుల రంగం పూర్తిగా ప్రక్షాళన చేసినట్లు చెపుతోంది. సౌరవిద్యుత్ కెపాసిటీలో గడచిన పదేళ్లలోనే 2300శాతం వృద్ధిని సాధించామని, జి20 సదస్సును విజయవంతంగా నిర్వహించగలిగిన అంశాన్ని ప్రచారాస్త్రంగా చెపుతోంది. చంద్రాయన్3, మంగల్‌యాన్, ఆదిత్య ఎల్‌వన్ స్పేస్ మిషన్లు కూడా యువతను కట్టిపడేసే విధంగా ఎన్డీయే కూటమి ప్రచారాస్త్రాలుగా మారుస్తోంది. ఆరునెలల ప్రసూతి సెలవులు, 33శాతం మహిళా రిజర్వేషన్, బేటీ బచావో, బేటీ పఢావో వంటిపథకాలను హైలెట్‌చేస్తూ ప్రచారంలోనిమగ్నమవుతోంది. వీటన్నింటితోనూ యువతను, మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకునేవారిపై బిజెపి ఫోకస్ పెంచింది.

# ఎన్నికల బాండ్ల పూర్తి డేటా ఎందుకివ్వలేదు?

## ఎస్‌బిఐపై సుప్రీం ఆగ్రహం



న్యూఢిల్లీ, మార్చి 15: ఎన్నికల బాండ్ల వ్యవహారంలో భారతీయ స్టేట్ బ్యాంక్‌పై సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాల ప్రకారం బాండ్ల పూర్తి వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించింది. దీనిపై ఆ బ్యాంక్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 18కి వాయిదా వేసింది. ఎన్నికల బాండ్లపై కేంద్ర ఎన్నికల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌పై సిజెఐ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. బాండ్ల ఆల్ఫా న్యూమరిక్ నంబర్లను ఎస్‌బిఐ తమకు సమర్పించలదేని ఇసి న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. దీంతో బ్యాంకుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. బాండ్ల నంబర్లు లేకపోవడంతో ఎవరు ఎవరికి ఎంత ఇచ్చారన్నది స్పష్టంగా తెలియడంలేదు. అన్ని వివరాలను వెల్లడించాలని మేం తీర్పులోనే పేర్కొన్నాం. మీరు ఎందుకు ఇవ్వలేదు అని కోర్టు ప్రశ్నించింది. దీనిపై బ్యాంక్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 18కి వాయిదా వేసింది. ఆలోగా తమ ఆదేశాలు ఎందుకు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఎస్‌బిఐని ప్రశ్నించింది. ఎన్నికల బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను సోమవారం నాటికి ఇసికి అందచేయాలని స్పష్టం చేసింది. బాండ్ల నంబర్లతో రాజకీయ పార్టీలకు ఏ దాత ఎంత విరాళం ఇచ్చారనేది తెలుస్తుంది. ఎన్నికల బాండ్లపై మార్చి 11న ఇచ్చిన తీర్పును కొంత సవరించాలని కోరుతూ ఎన్నికల సంఘం ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. 2019 ఏప్రిల్ 12వ తేదీకి ముందు జారీ అయిన బాండ్లు, వాటిని ఎన్‌క్యాష్ చేసుకున్న రాజకీయ పార్టీల వివరాలను సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఇసి గతంలో రెండుసార్లు సీల్డ్‌కవర్‌లో సమర్పించింది. అయితే ఇటీవల ఏప్రిల్ 19 నుంచి ఫిబ్రవరి 15 వరకు గత అయిదేళ్లలో జారీ చేసిన బాండ్ల వివరాలను ఇసికి అందచేయాలని ఎస్‌బిఐని ఆదేశించిన సుప్రీం అంతకంటే ముందు నాటి బాండ్ల వివరాలను కూడా బహిర్గతం చేయాలని ఇసికి సూచించింది. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం కోర్టును ఆశ్రయించింది. గోప్యతను పాటించేందుకు నాటి బాండ్ల డాక్యుమెంట్లను మేం సీల్డ్ కవర్‌లో సమర్పించాం. వాటికి సంబంధించి ఇప్పుడు మా వద్ద ఎలాంటి కాపీలు లేవు. వాటిని తిరిగి ఇవ్వండి అని అభ్యర్థించింది. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది. గతంలో ఇసి ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని రిజిస్ట్రిని ఆదేశించింది. ఈ తర్వాత ఒరిజినల్ డాక్యుమెంట్లను ఇసికి ఇవ్వాలని సూచించింది. వాటిని శనివారం సాయంత్రం 5 గంటల్లోపు వెబ్‌సైట్‌లో బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.



# మైనర్‌పై అత్యాచారం ఆరోపణలు

## కర్ణాటక మాజీ సిఎంపై పోక్సో కేసు నమోదు

బెంగళూరు, మార్చి 15: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నేత బిఎస్ యడ్యూరప్పపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. గత నెలలో బెంగళూరులోని తన నివాసంలో మైనర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న అభియోగాలపై అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. 81 యేళ్ల యడ్యూరప్ప తన కుమార్తెపై అత్యాచారం చేశారని, తమకు న్యాయం చేయాలని, పూర్తి విచారణ కోరుతూ సిట్‌ను ఏర్పాటు చేయాలంటూ ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్యాచారం జరిగిన తర్వాత యడ్యూరప్ప క్షమాపణలు చెప్పారని, ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని కోరినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదుతో అధికారులు యడ్యూరప్పపై కేసు పెట్టారు. బెంగళూరులోని సదాశివనగర్ పోలీసులు పోక్సో చట్టంలోని సెక్షన్ 8 (లైంగిక వేధింపులకు పాల్పడటం), ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 354(ఎ) (లైంగిక వేధింపు) కింద కేసు నమోదు చేశారు. ఈ ఆరోపణలపై మాజీ సిఎం స్పందించారు. కొద్ది రోజుల క్రితం ఓ మహిళ తన కూతురిని తీసుకొని తన వద్ద వచ్చారని చెప్పారు. వారు సమస్యను పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. దీంతో తాను ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ నగర పోలీసు కమిషనర్‌కు ఫోన్ చేసినట్లు తెలిపారు. ఇంత జరిగినా వారు తనకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతున్నారో ఇప్పటికీ అర్థంకావడంలేదని యడ్యూరప్ప అన్నారు. వారి ఇబ్బందులు చూడలేక కొంత డబ్బు కూడా ఇచ్చినట్లు వివరించారు.

# బెంగాల్‌లో తృణమూల్‌కు షాక్: ఇద్దరు సిట్టింగ్ ఎంపిలు బిజెపిలోకి



కోల్‌కత్తా, మార్చి 15: లోక్‌సభ ఎన్నికలకు వివిధ పార్టీల్లో టికెట్లు రాని అభ్యర్థులు, సిట్టింగ్‌లు వెనుకాముందూ చూడకుండా పార్టీలు మారిపోతున్నారు. ప్రస్తుతం కోల్‌కత్తాలో ఇదే కొనసాగుతోంది. తృణమూల్ కాంగ్రెస్‌కు ఒక్కసారిగా షాక్ తగులుతోంది. ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి తమ్ముడు దివ్యేందు అధికారి బిజెపిలో చేరుతున్నట్లుప్రకటించారు. సువేందు సోదరుని తోపాటు టిఎంసి బారక్‌పూర్ ఎంపి అర్జున్ సింగ్ సైతం అధికారపార్టీని వీడి బిజెపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. 2021 అసెంబ్లీఎన్నికల్లోనే సింగ్ టిఎంసిలోలో చేరారు. ఇక దివ్యేందు అయదితే ప్రస్తుతం టిఎంసి ఎంపిగా తమ్లుక్ లోక్‌సభ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నరు. అంతకుముందు టిఎంసి సీనియర్ నాయకుడు సిట్టింగ్ ఎమ్మెల్యే తపస్ రాయ్ కూడా బిజెపిగూటికి చేరిపోయారు. పార్టీలోని అన్ని పదవులకు రాజీనామాచేసి బిజెపిలో చేరుతూ తాను పార్టీ మారడానికి కారణం టిఎంసి అధినేత్రి మమత బెనర్జీ, ఆపార్టీ అనుసరిస్తున్న విధానాలేనని విమర్శించారు. ఇడి అధికారులు తపై చేసిన దాడిలో తనను ఎంతమాత్రం టిఎంసి పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఉత్తర బెంగాల్ పర్యటనలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి ఈప్రాంతాలన్నింటిపైనా మంచిపట్టు ఉన్న వారు కావడం వల్లనే ఇద్దరు సోదరులను బిజెపి తనవైపు లాక్కుంటున్నది. ఉత్తర బెంగాల్ ప్రజలు నిరంతరం ప్రధాని మోడీతోనే ఉంటారని సువేందు ఈ సందర్భంగా ప్రకటించారు. మొత్తం 20 నియోజకవర్గాలకు అభ్యర్థులపేర్లను ప్రకటించిన టిఎంసి బారక్‌పూర్ స్థానానికి మాత్రం ప్రకటించలేదు. దీనితో నిరాశచెందిన సింగ్ తన సోషల్ మీడియా ఖాతా ప్రొఫైల్‌ను కూడా మార్చేసి మళ్లీ మోడీయే తథ్యం అన్న నినాదాన్ని పోస్టుచేసారు.

# దేశంలోనే తొలి అండర్ వాటర్ రివర్ మెట్రో ప్రారంభించిన ప్రధాని

కలకత్తా, మార్చి 15: దేశంలోనే నీటి అడుగున నడిచే తొలి మెట్రో మార్గాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. కోల్‌కత్తా లోని ఎస్ప్లానేడ్ నుంచి హౌరా మైదాన్ వరకు దేశంలోనే తొలి అండర్ రివర్ మెట్రో సర్వీసు ప్రారంభమైంది. ఈ మార్గంతో పాటు రూబీ–గారియా, తరటాలా–మజెర్ హట్ అనే మరో రెండు మార్గాలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అండర్ వాటర్ మెట్రోలో ప్రయాణించారు. ప్రధానిని చూసేందుకు ఉదయం నుంచే ఎస్ప్లానేడ్ మెట్రో స్టేషన్ వద్ద గుమి గూడారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సీవీ ఆనంద్ బోస్, ప్రతిపక్షనేత సువేందు అధికారి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత్ మంజుదార్ పాల్గొన్నారు. ఎస్ప్లానేడ్ మెట్రో స్టేషన్ నుంచి అనేక మెట్రో ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాత విద్యార్థులతో హుషారుగా, ఉల్లాసంగా సంభాషించారు. కార్యక్రమం ముగిసిన తర్వాత ప్రధాన మంత్రి ఎక్స్‌వేదికగా ట్వీట్ చేశారు.

'ఇది కలకత్తా ప్రజలకు చాలా ప్రత్యేకమైన రోజు. నగరంలో మెట్రో బాగా అభివృద్ధి చెందింది. ఇది కమ్యూనికేషన్ వ్యవస్థను వేగవంతం చేస్తుంది. ట్రాఫిక్ రద్దీని తగ్గి స్తుంది, అని అన్నారు.



# పౌరసత్వ సవరణ చట్టంపై అమెరికా ప్రకటన తీవ్రంగా తప్పబట్టిన భారత్




న్యూఢిల్లీ, మార్చి 15: పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) విషయంలో అగ్రరాజ్యం అమెరికా ప్రకటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ విషయం భారత అంతర్గత విషయమని స్పష్టం చేసింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మాట్లాడుతూ 2019కుచెందిన పౌరసత్వ సవరణ చట్టం దేశానికి సంబంధించిన అంతర్గత విషయమని, ఇది దేశసమగ్ర సంప్రదాయాలకు, మానవ హక్కుల విషయంలో తమ దీర్ఘకాల నిబద్ధతకు అనుగుణంగా రూపొందించినట్లు వెల్లడించారు. అఫ్గానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో హింసకు గురై 2014 వరకు భారత్‌కు వలస వచ్చిన హిందూ, సిక్కు, జైన, బౌద్ధ, పార్సీ, క్రైస్తవ వర్గాలకు చెందిన మైనారిటీలకు భారత పౌరసత్వం, భద్రతకల్పించే ఉద్దేశంతో ఈ చట్టం తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఈచట్టం ఏ పౌరుడి హక్కులను తొలగించదని అన్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. పౌరసత్వ సవరణ చట్టం పౌరసత్వం ఇవ్వడం, పౌరసత్వం తీసివేయడం గురించి కాదని అన్నారు. ఇది అందరికీ అర్థం కావాలన్నారు.

'ఇది ఏ దేశపు జాతీయత లేని వ్యక్తి సమస్యను పరిష్కరిస్తుంది. మానవ హక్కులకు మద్దతు ఇస్తుంది. మానవ గౌరవాన్ని అందిస్తుంది' అని పేర్కొన్నారు.

## జపాన్‌లో భూకంపం.. అణు ప్లాంట్ మూసివేత

టోక్యో, మార్చి 15: జపాన్‌లోని ఫుకుషిమాలో భూకంపం వచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు అణుకేంద్రాన్ని మూసివేశారు. జపాన్ అణుకేంద్రం ఉన్న ఫుకుషిమా ప్రాంతంలో మరోసారి భూకంపం వచ్చింది. దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఫలితంగా అక్కడ ఉన్న అణు విద్యుత్ప్లాంట్‌ను తాత్కాలికంగామూసివేశారు. 2011లో వచ్చిన సునామీ కారణంగా ఇది తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. 'ప్రస్తుతం ఏఎల్‌పీఎస్ ట్రీటెడ్ వాటర్ డిశ్చార్జ్ కేంద్రంలో ఎటువంటి సమస్య తలెత్తలేదు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్లాంట్‌ను మూసి వేశాం' అని టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో)శుక్రవారం ఎక్స్‌వేదికగా వెల్లడించింది. ఈ నిర్ణయంతో దైచీ అణు విద్యుత్తు కేంద్రం నుంచి వ్యర్థ జలాలను సముద్రంలోకి విడుదలచేసే ప్రక్రియ కూడా నిలిచిపోయింది. ఇక్కడ ఎటువంటి రేడియేషన్ లీకులను గుర్తించలేదని టెప్కో చెబుతోంది. మానిటరింగ్ పోస్టుల్లో రీడింగ్స్ కూడాసాధారణంగా ఉన్నట్లు పేర్కొంది. గతేడాది ఆగస్టులో టెప్కో ఇక్కడినుంచి శుద్ధి చేసిన వ్యర్థజలాలను మెల్లగా పసిఫిక్‌సముద్రంలోకి విడుదలచేయడం మొదలు పెట్టింది. ఈకేంద్రంలో 540ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్స్‌కు సమానమైన జలాలుఉన్నాయి. 2011 ప్రమాదం తర్వాత దైచీ అణుకేంద్రం నుంచి వీటిని సేకరించారు.



# గాజాలో ఆహారం అర్థిస్తున్న వారిపై కాల్పులు: 28 మంది మృతి!

జెరూసలెం, మార్చి 15: గాజాపై ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో తీవ్రగడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. కనీస వసతులు లేక అనేకమంది అల్లాడుతున్నట్లు ఐరాస చెబుతోంది. వారంతా సాయం కోసం వేచి చూస్తున్నారని తెలిపింది. ఈ క్రమంలో ఆహారం కోసం ఎదురు చూస్తున్న ఓ సమూహంపైకాల్పులు జరిగినట్లు సీఎన్ఎన్ పేర్కొంది. ఈ ఘటనలో కనీసం 28 మంది మరణించారని తెలుస్తోంది. మరో 155మంది తీవ్రంగా గాయపడ్డట్టు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గాజా లోని అల్‌ఫిషా ఆసుపత్రి అత్యవసర విభాగంలో పనిచేసే వైద్యుడు మొహమ్మద్ ఘ్రాబ్ వెల్ల డించారు. ఆసుపత్రికి వస్తున్న క్షతగాత్రులను పర్యవేక్షించడం సాధ్యం కావడం లేదని గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. సరైన వసతులు, ఉంటారని ప్రత్యక్ష సాక్షుల అనుమానం వ్యక్తం చేసినట్లు సీఎన్ఎన్ తెలిపింది. గాజా ఉత్తరభాగంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని సివిల్ డిఫెన్స్ అధికార ప్రతినిధి తెలిపారు. అలాంటి వారి ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసు కుంటోందని ఆరోపించారు. ఫిబ్రవరి 29న సైతం గాజాలో ఇదే తరహాలోని దాడి జరిగిన విషయం తెలిసిందే. మానవతా సాయం కోసం ఎదురు చూస్తున్న వారిపై ఇజ్రాయెల్ వైమానిక దాడి జరపడంతోపాటు కాల్పులకు దిగడంతో 104మంది మరణించారు. 760 మంది గాయ పడ్డారు. తొలుత వైమానిక దాడి జరిపిన ఇజ్రాయెల్ సైన్యం ఆ తరువాత ట్రక్కుల వద్ద ఆహారపదార్థాల కోసం ఎగబడిన వారిపై కాల్పులు జరిపిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మరోవైపు దాదాపు200టన్నుల ఆహార పదార్థాలతో సిప్రస్ నుంచి ఓ భారీనౌక బయలు దేరినట్లు ఎన్‌జీఓ వరల్డ్ కిచెన్‌సెంటర్ తెలిపింది. దాదాపు 60గంటల్లో అది గాజాకు చేరుకుంటుందని పేర్కొంది. స్వయంగా తమసిబ్బందే వాటిని పంచి పెడతారని చెప్పింది. 2023 అక్టోబర్ 7దాడికి ప్రతికారంగా ఇజ్రాయెల్ చేపట్టిన పోరువల్ల గాజాలో వేలాది భవనాలు ధ్వంసమైనట్లు ఐరాస తెలిపింది. వాటి శిథిలాలను తొలగించేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందని అంచనా వేసింది. మరోవైపు ఆయుధ ప్రయోగాలవల్ల శిథిలమైన భవనాల నుంచి ప్రమాదం పొంచి వుంటుందని ప్రజలను అప్రమత్తం చేసింది.

# ఆర్థిక సలహాదారుడికి పాలస్తీనా ప్రధాని పదవి!



రామల్లా(వెస్ట్‌బ్యాంక్), మార్చి 15: పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ తనకు సుదీర్ఘకాలంగా ఆర్థిక సలహాదారుగా చేసిన సన్నిహితుడిని తదుపరి ప్రధానిగా నియమించారు. అమెరికా ఇప్పటికే పాలస్తీనాలో సంస్కరణలు రావాలన్న ఒత్తిళ్లను అనుసరించి ఆర్థికరంగంలో అపారమైన అనుభవం ఉన్న మహమ్మద్ ముస్తఫాను నియమించింది. అమెరికాలో ఉన్నత చదువులు చదువుకున్న ఆర్థికవేత్త, రాజకీయ స్వతంత్ర నేత ఇపుడు ఇజ్రాయిల్ ఆక్రమించిన వెస్ట్‌బ్యాంక్ గాజాపాలనా వ్యవహారాలు చూస్తారు. రాష్ట్ర హోదా ఏర్పడేముందు పాలస్తీనా అధ్యక్షుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్‌లో సభ్యుడిగా ఉన్న ముస్తఫాకు ఉన్న అపారం అనుభవం కారణంగానే ఆయన్ను నియమించారని తెలుస్తోంది. ఇజ్రాయిల్‌పై దాడి అనంతరం ప్రధానిగా ఉన్న మహ్మద్ గత ఫిబ్రవరిలో తన పదవికి రాజీనామా చేసారు. మరోవైపు యుద్ధానంతరం గాజాలో ఎలాంటి పరిస్థితులు ఎంటాయోనని అమెరికా ఎప్పటి నుంచో అంచనా వేస్తోంది. అమెరికా ఒత్తిళ్లతోనే అధ్యక్షుడు ఈ నిర్ణయం తీసుకున్నారని అంచనా. అయితే కొత్తప్రధాని అధికారాలు ఇజ్రాయిల్ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో చాలాపరిమితంగానే ఉంటాయి. ధ్వంసం అయిన గాజాస్ట్రిప్ పునర్నిర్మాణం, పలు వ్యవస్థల్లో సంస్కరణల బాధ్యతలను ప్రధానికి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. 2014లో గాజాపై ఇజ్రాయిల్ దాడి తర్వాత పునర్నిర్మాణ పనుల్లో ముస్తఫా భాగం అయ్యారు. 2007 నుంచి గాజాస్ట్రిప్ హమాస్ నియంత్రణలోకి వెళ్లింది. వెస్ట్‌బ్యాంక్ పాలస్తీనా అథారిటీ అధికారంలో ఉంది. ఇక గత అక్టోబరు ఏడున ఇజ్రాయిల్‌పై హమాస్‌జరిపిన మారణకాండలో 1200 మంది చనిపోయారు. సుమారు 250 మందిని మిలిటెంట్లు బందీలుగా చేసుకున్నారు. దీనితో గాజాపైఇజ్రాయిల్ భీకరంగా విరుచుకుపడుతోంది. ఇప్పటివరకూ ఆదేశ బలగాలు జరిపిన దాడుల్లో 31వేలమందికిపైగా పాలస్తీనా ప్రజలు మృతి చెందారు.

# ప్రధాని మోడీ కోయంబత్తూరు ర్యాలీకి అనుమతి



చెన్నై, మార్చి 15: కోయంబత్తూరులో ప్రధాని మోడీ ఎన్నికల రాలీకి అనుమతించని తమిళనాడు పోలీసులకు మద్రాసు హైకోర్టు ర్యాలీకి అనుమతించాలని ఆదేశించింది. ప్రధానిమోడీ సాయంత్రం నాలుగు గంటలకు కోయంబత్తూరులో సోమవారం ర్యాలీ నిర్వహించాల్సి ఉంది. శాంతిభద్రతల సమస్యలు వస్తాయని పోలీసులు శుక్రవారం ఉదయం ర్యాలీకి అనుమతిని నిరాకరించారు. అంతేకాకుండా పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయని అందువల్ల అనుమతించడం సాధ్యంకాదని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీలకు కూడా అనుమతి ఇవ్వలేదని, ఎవరినీ టార్గెట్ చేసుకుని ఇలా అనుమతులు నిరాకరించడంలేదని ఎవ్వరికీ అనుమతించలేదని స్పష్టం చేసింది. అయితే ప్రధాని మోడీ నిర్వహించే ర్యాలీలకు రాష్ట్ర పోలీసులపాత్ర తక్కువే ఉంటుందని, ప్రధానికి స్పెషల్ ప్రొటెక్షన్‌గ్రూప్ భద్రత పర్యవేక్షణలో ఉంటారని కోర్టు ప్రశ్నించింది. అయితే ఎస్పీజీతోపాటే రాష్ట్ర పోలీసులకు కూడా సమాన బాధ్యత ఉంటుందని స్పష్టం చేసినప్పటికీ ర్యాలీకి అనుమతించాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. 2024 లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ప్రధాని మోడీ దక్షిణాది రాష్ట్రాలపై ఎక్కువ దృష్టి పెట్టారు. ఒక్క బిజెపి పార్టీకే 370 సీట్లు రావాలని అదే ఎన్డీయే కూటమికి 400 సీట్లకుపైగా సాధించాలన్న లక్ష్యంతో ఉన్న ప్రధాని మోడీ, బిజెపిలు రెండూ కూడా దక్షిణాది రాష్ట్రాలపై ఫోకస్ పెంచాయి.

# రష్యా అధ్యక్ష ఎన్నికల కోసం కేరళలో పోలింగ్!

తిరువనంతపురం, మార్చి 15: రష్యా అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా కేరళలోనూ పోలింగ్ కొనసాగుతోంది. రష్యా అధ్యక్ష ఎన్నికలకు శుక్రవారం పోలింగ్ ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రక్రియలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అయితే ఎన్నికల కోసం మనదేశంలో కేరళలోపోలింగ్ ఏర్పాట్లు చేశారు. ఈ రాష్ట్రంలో నివసించే రష్యన్ పౌరులు ఇక్కడి నుంచి అధ్యక్ష ఎన్నికల్లో తమ ఓటు హక్కు వేసేందకు వీలుగా దీన్ని ఏర్పాటు చేశారు. తిరువంతపురంలోని రష్యన్ హౌస్ (ఆనరరీ కాన్సులేట్ ఆఫ్ రష్యన్ ఫెడరేషన్‌లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ పౌరులు ఈ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని హౌస్ డైరెక్టర్ రతీశ్ నాయర్ తెలిపారు. 'రష్యా అధ్యక్ష ఎన్నికలకు కాన్సులేట్‌లో పోలింగ్ నిర్వహించడం ఇది మూడోసారి. ఇక్కడ స్థిరపడిన రష్యన్ పౌరులు, పర్యటకుల కోసం దీన్ని ఏర్పాటు చేశాం. ఇక్కడి నుంచే కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు పౌరులు ఉత్సాహం చూపిస్తుండటం ఆనందంగా ఉంద్లి' అని ఆయన వెల్లడించారు. మార్చి 17 వరకు రష్యా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. ఈఎన్నికల్లో అధ్యక్షుడు పుతిన్‌కు ప్రత్యర్థులుగా కేవలం ముగ్గురు అభ్యర్థులనే అక్కడి కేంద్ర ఎన్నికల కమిషన్ అనుమతించింది. లిబరల్ డెమోక్రటిక్ పార్టీకి చెందిన లియోనిడ్ స్లట్ స్కీ, న్యూ పీపుల్ పార్టీ వ్లాదిస్లవ్ డవాంకోవ్, కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన నికోల్‌య్ ఖిరతోనోవ్ పోటీలో ఉన్నారు. ఈ ముగ్గురూ క్రెమ్లిన్ అనుకూలురే అని తెలుస్తోంది. వ్లాదిమిర్ పుతిన్ రెండు దశాబ్దాలకు పైగా అధికారంలో కొనసాగుతున్నారు.

# ఆందోళనకు గురిచేస్తోన్న భారత పౌరసత్వ సవరణ చట్టం

## నిశితంగా పరిశీలిస్తున్నాం: అమెరికా కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్, మార్చి 15: పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) అమలు కోసం భారత్ ఇటీవల జారీ చేసిన నోటిఫికేషన్‌పై అగ్రరాజ్యం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ అంశం తమను ఆందోళనకు గురిచేస్తోందని పేర్కొంది. దీన్ని ఎలా అమలు చేయనున్నారో నిశితంగా పరిశీలిస్తున్నామని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ గురువారం అన్నారు. 'మార్చి 11న వచ్చిన సిఎఎ నోటిఫికేషన్‌పై మే ఆందోళన చెందుతున్నాం. దీన్ని ఎలా అమలు చేయనున్నారో నిశితంగా గమనిస్తున్నాం. మత స్వేచ్ఛ, చట్ట ప్రకారం అన్ని వర్గాల వారిని సమానంగా చూడడం ప్రజాస్వామ్య మూలసూత్రం' అని విలేకరులుఅడిగిన ఓప్రశ్నకు మిల్లర్ సమాధానమిచ్చారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు వీలుగా కేంద్రం సిఎఎ–2019ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

దీనికి 2019లోనే పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదం కూడా లభించాయి. కానీ, విపక్షాల ఆందోళనలు, దేశ్యాప్తంగా నిరసనల కారణంతో దీన్ని వెంటనే అమల్లోకి తీసుకురాలేదు. తాజాగా సార్వత్రిక ఎన్నికలకు ముందు దీని అమలు విధివిధానాలను పేర్కొంటూ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని వల్ల ముస్లింల పౌరసత్వం పోదని కేంద్రం స్పష్టం చేసింది.

16-3pg6exHMNWJQE.qxd:16-3pg6exHMNWJQE.qxd 01/01/01 10:16 AM Page 1



# అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారు

## పురావస్తు, మ్యూజియంశాఖ ముఖ్యకార్యదర్శి వాణీమోహన్



విజేతలకు బహుమతులు అందిస్తున్న వాణీమోహన్

**విజయవాడ, మార్చి 15, ప్రభాతవార్త :** మారుతున్న సమాజానికి అనుగుణంగా పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిం చటం శుభపరిణామమని పురావస్తు, మ్యూజియంశాఖ ముఖ్యకార్యదర్శి వాణీమోహన్ అన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్బంగా ఏపి ఎన్‌జిఓ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 13, 14తేదీల్లో రాష్ట్రప్రభుత్వ మహిళా ఉద్యోగులకు సాంస్కృతిక, క్రీడాపోటీలు నిర్వహించారు. ఈపోటీల విజేతలకు శుక్రవారం బహుమతి ప్రధానం చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన వాణీమోహన్ ప్రసంగిస్తూ గత మూడు దశాబ్దాలుగా అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు ఆర్దికంగా సామాజికంగా ఎంతో అభివృద్ధి సాధించారని కొనియాడారు. గతంలో ఉన్న లింగబేధాలు ఇప్పుడు లేవని, ప్రస్తుత తరం మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో పురుషులతో పోటీపడుతున్నారని తెలిపారు. విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగంలో మహిళాశక్తికి తిరుగులేదని నిరూపిస్తున్నారని ప్రశంసించారు. గతంలో మహిలళకు వివాహం చేయాలంటే తల్లిదండ్రులు ఎంతో ఇబ్బంది పడేవారని ప్రస్తుతం పరిస్థితి అందుకు

పూర్తి భిన్నంగా మరిందని గుర్తుచేసారు. యువతులకు వివాహం విషయంలోనూ తల్లిదండ్రులు స్వేచ్ఛనిస్తుండటం శుభపరిణామమన్నారు. మగపిల్లలను సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఏపిఎన్‌జిఓ మహిళా విభాగం అధ్యక్షులు వి.నిర్మలకుమారి, ఏపిఎన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు కె.వి.శివారెడ్డి, రాష్ట్రప్రభుత్వ సలహాదారు ఎన్.చంద్రశేఖరరెడ్డి, అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు ఏ.విద్యాసాగర్, జిల్లా కార్యదర్శి యం.డి.ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# వేదోక్తంగా శ్రీ వల్లీదేవసేనసమేత సుబ్రహ్మణ్యస్వామివార్ల కళ్యాణోత్సవం



దుర్గమ్మకు శ్రీచక్రానికి కుంకుమ పూజ నిర్వహిస్తున్న పండితులు

**ఇంద్రకీలాద్రి, మార్చి 15, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ వల్లీసదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణోత్సవాన్ని శుక్రవారం అర్చకస్వాములు వేదోక్తంగా నిర్వహించారు. మార్గశిరమాసం శుద్ధ షష్ఠి సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణోత్సవంలో ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను నూతన వధూవరులుగా ముస్తాబు చేసిన అనంతరం అప్పటికే చక్కటి పూల అలంకరణతో చూడముచ్చటగా వున్న వేదికపై శ్రీ స్వామి అమ్మవార్లను వేంచేపు చేసి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం మాంగళ్యధారణ, తలంబ్రాల వేడుక తదితర కళ్యాణ కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

**- దుర్గమ్మ సేవలో ఉపముఖ్యమంత్రి:** దుర్గమ్మను శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆయన దుర్గమ్మ దర్శనం చేసుకున్న తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఒ, చైర్మన్‌లు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మకు బంగారు కాసులపేరు కానుక:** అమ్మలగన్నయమ్మ బెజవాడ దుర్గమ్మకు విజయవాడకు చెందిన గంధం రాకేష్, ఆయన కుటుంబసభ్యులు శుక్రవారం 43 గ్రాముల బరువైన బంగారు కాసుల పేరును ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఇఒ కెఎస్ రామారావులకు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఒ, చైర్మన్‌లు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- వేదపాఠశాలలో మెరుగైన సౌకర్యాలు:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేదపాఠశాలను ఇఓ కెఎస్ రామారావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వేదపాఠశాలలో వేదవిద్య అభ్యాసం, విద్యార్థులకందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ చలువ పందిళ్ళు, తదితర మెరుగైన వసతులు కల్పించడానికి అవసరమైన పనులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వేదపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**- శుక్రవారం భక్తుల రద్దీ:** శుక్రవారం సందర్భంగా దుర్గమ్మను పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి దరి ్శంచుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అందుతున్న సౌకర్యాలను ఇఓ పరిశీలించారు. నిత్య ఆర్జితసేవలైన శ్రీ స్వామివారి అభిషేకం, శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, తదితర సేవల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదరికం లేని మంగళగిరి నా కల: గెలిచాక పేదలకు 20 వేల ఇళ్లు

## ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి పూర్తి హక్కులతో పట్టాలు

## నేను ఉండవల్లిలోనే ఉంటా.. మా ఇంటి తలుపులు ఎపుడూ తెరిచేఉంటాయి: లోకేష్

## పార్టీలోకి భారీగా చేరికలు: మంగళగిరిలో కొనసాగుతున్న వలసలు



**అమరావతి, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరిని నెం:1గా తీర్చిదిద్దటమే లక్ష్యమని టిడిపి జాతీయ ప్రధానకార్యదరినశ నారా లోకేష్ అన్నారు.. నియోజకవర్గంలో తాజాగా వలసలు ఊపందుకున్నారు. తాజాగా మంగళటిరి పట్టణం, 16,19,20 వార్డులు చెందిన 75కుటుంబాలు, ఆత్మకూరుకుచెందిన 25 కుటుంఆలు టిడిపిలోచేరాయి.. వీరందరికీ లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంగళగిరికి చెందిన కొదమల సైమన్ ఆధ్వర్యంలో జొన్నాదుల శివశంకర్, సాయి ప్రసాద్, చిక్కా బాలసూర్య కుమార్, వాకా మాధవ్ ఆధ్వరనయంలో 70కుటుంబాలు, బట్టు శివానందశాస్త్రి , చెల్లూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో దామర్ల శివశంకర్, వీరస్వామితోపాటు 25కుటుంబాలు, ఆత్మకూరు నుంచి పులివర్తి సుందరయ్య ఆధ్వర్యంలో వేమూరి మోహన్, కంభంపాటి చందు, కుపంటి ప్రేమ్‌కుమార్‌ప, వేమూరి ప్రభుదాస్‌తోపాటు 30కుటుంబాలు శుక్రవారం లోకేష్ సమక్షంలో పార్టీలోచేరాయి. ఈ కార్యక్రమంలో నియోజకవరనగ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ అధ్యక్షుడు తోట పార్ధసారధి, మంగళగిరి పట్టణ, రూరల్ ప్రధాన కార్యదర్శులు రియాజ్,మల్లవరపు వెంకట్, మంగళగిరి పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**ఓడినా ప్రజల్లోనే ఉండి సేవచేస్తున్నా: లోకేష్** ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, గత ఎన్నికల్లో నేను 18 రోజుల ముందు మంగళగిరికి వచ్చానని, ఓడిపోయినా ప్రజల్లోనూ ఉంటూ సొంత నిధులు వెచినచంది సేవ చేస్తున్నానని అన్నారు. మంగళగిరిలో వరుసగా రెండుసార్లు వైసిపిని గెలిపించినా కనీసం మంచినీళ్లు కూడ ఇవ్వలేదన్నారు. నేను చిరు వ్యాపారులకు నాలుగేళ్లుగా తోపుడు బండ్లు ఇస్తుంటే, వారు ఎన్నికల కెసం ఇపుడు ఇస్తున్నారని అన్నారు. పాదయాత్ర చేసే సమయంలో కూడ నా మనసు మంగళగిరిలోనే ఉందన్నారు. చంద్రబాబు 'జయహో బిసి' సభలోహామీ ఇవ్వగానే ఇపుడు యు1 జోన్‌ను ఎత్తేశారన్నారు. ప్రభుత్వ భూముల్లో ఇళ్లుకట్టుకున్న వారికి పట్టాలు ఇవ్వాల్సి ఉందని, రెండు నెలల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారందరికీ ఇళ్లపట్టాలు ఇవ్వటమే కాకుండా నియోజకవర్గవంలో ఇల్లులేని పేదలకు 20 వేల పక్కాఇళ్లునిర్మిస్తామని లోకేష్ తెలిపారు.. రెండుసార్లు ప్రజలు, ఆర్కేను గెలిపించారని, కానీ ఆయన ఇల్లు ఎక్కడుందో ఎవరికీ తెలియదు అని అన్నారు. నేను ఉండవల్లిలోనే ఉంటా అని, మా ఇంటి తలుపులు ఎపుడు తీసే ఉంటాయన్నారు.మన నాయకులు కూడ అందుబాటులోఉంటారని లోకేష్ తెలిపారు. మంగళగిరిని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దే మాస్టర్ ప్లాన్ నా వద్ద ఉందన్నారు. ఈ సారి నాకు అవకాశం ఇవ్వండి , మీ రుణం తీర్చుకుంటానని లోకేష్ పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నిత్యావసర వస్తువుల ధరలన్నీ విపరీతంగా పెరిగిపోయానని, బులుగు బటన్ నొక్కి 10 రూపాయలు అకౌంట్‌లో వేసి ఎర్రబటన్‌తో వంద కొట్టేయటం ఆయనకు వెన్నతోపెట్టిన విద్య అని అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దేందుకే మూడు పార్టీల కలయిక

## - టిడిపి, జనసేన, బిజెపి నేతల స్పష్టీకరణ

**జగ్గయ్యపేట, మార్చి 15, ప్రభాతవార్త :** ప్రభుత్వ యంత్రాంగంలోని అన్ని వ్యవస్థలను నాశనంచేసిన జగన్మోహనరెడ్డి పరిపాలనను సాగనంపేందుకు, రాష్ట్ర భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీలు ఈ ఎన్నికల్లో కలిసి పోటీచేస్తున్నట్లు ఆయా పార్టీల నేతలు స్పష్టంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీశేషాచల వెంకటేశ్వరస్వామి కళ్యాణ మందిరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మూడు పార్టీల సమాయత్త, సంఘీభావ సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), బిజెపి సీనియర్ నేతలు కీసర రాంబాబు, మన్నె శ్రీనివాసరావు, జనసేన నేతలు ఈమని కిషోర్, బాడిశ మురళీకృష్ణ, టిడిపి నేతలు మేకా వెంకటేశ్వర్లు, ముల్లంగి రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈనెల 17వ తేదీన పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడిలో జరుగనున్న ఉమ్మడి సభకు భారీ ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని విజ్ఞప్తిచేశారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమికి ప్రజలు పట్టం కట్టనున్నట్లు జాతీయ మీడియా సంస్థలు అంచనా వేస్తుండటంతో తాడేపల్లి ప్యాలెస్‌లోవున్న వారి వెన్నులో వణుకు మొదలైందన్నారు. జగన్మోహనరెడ్డి అక్రమ, అవినీతిపాలన ముగింపు దశకు చేరిందన్నారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు కట్టా వెంకటనరసింహారావు, వడ్లమూడి రాంబాబు, అమ్మనబోయిన రాణి, నాయని రజిని, టిడిపి కౌన్సిలర్లు, నాయకులు, జనసేన, బిజెపి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో డ్రాగన్ సాగుకు రూ.2.50 లక్షలు

## రైతులకు కేంద్ర ప్రోత్సాహం

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** తెలంగాణలో డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ప్రోత్సాహకాన్ని కేంద్రం అమలు చేస్తోంది. ఔషధ గుణాలు ఉన్న డ్రాగన్ పంట సాగును ప్రోత్సహించడంపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. ఇందుకు గాను డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ప్రోత్సాహం అందించనుంది. ఉపాధి హామీ పథకం ద్వారా మూడేళ్ల పాటు 2.50 లక్షల రూపాయల చొప్పున రైతులకు ప్రోత్సాహం ఇస్తోంది. అంతేకాకుండా ఈ పథకంపై రైతులకు అన్ని విధాలుగాను అవగాహన కల్పించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. కాగా దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ఇటీవల విడుదల చేసింది.



# అండగా ఉండాల్సిన అన్నే హంతకులకు రక్షణగా ఉన్నాడు

## చెల్లెళ్ల మీద ఎన్ని అభాండాలు వేసినా తట్టుకున్నాం

## సునీత చేస్తున్న న్యాయ, ధర్మ పోరాటానికి నేను అండగా ఉంటా

## ఆస్తి కోసం, అంతస్తు కోసం కాదు న్యాయం కోసం జరుగుతున్న పోరాటం : పిసిసి చీఫ్ షర్మిల

**కడప, ప్రభాతవార్తబ్యూరో, మార్చి 15:** చెల్లెళ్లకు అండగా ఉండాల్సిన అన్ననే హంతకులకు రక్షణగా ఉన్నాడని, కానీ సునీత చేస్తున్న న్యాయ ధర్మ పోరాటానికి నేను అండగా ఉంటానని వైఎస్ షర్మిల అన్నారు.కడప కేంద్రంలోని జయరాజ్ గార్డెన్ నందు మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా జరిగిన స్మారకోత్సవ, జ్ఞాపకార్థ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి హాజరు అయ్యారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, తేదేపా, భాజాపా నాయకులు, వివేక అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభనుద్దేశించి వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్ వివేకా ఒక మంచి మనిషి అని వివేకాది అద్భుతమైన వ్యక్తిత్వం అని అందరికీ సహాయపడే గుణం వున్న వారని, సునీత నేను కలిసే పెరిగామని, సహాయం అని అడిగితే వెంట పెట్టుకుని మరి తీసుకొని సమస్య పరిష్కారం అయ్యే వరకు అండగా ఉండేవారని అన్నారు. చిన్నాన్న నన్ను ఆఖరిగా కలిసినప్పుడు ఎంపీగా పోటీ చేయాలని అడిగాడని, నేను వద్దు అన్నా వినకుండా నన్ను ఒప్పించుకొని మరి వెళ్ళాడనీ షర్మిల అన్నారు. చిన్నాన్న చనిపోయి ఐదేళ్ళు గడిచిందనీ ఇప్పటికీ చిన్నాన్న మరణం నమ్మలేని నిజం అని రాజకీయ విష సర్పాల కోరల్లో చిక్కుకున్నారని అన్నారు. క్రూరాతి క్రూరంగా హత్య చేశారని, దారుణం నరికి చంపారని, వివేకా సమాజంలో పెద్ద మనిషి, వైఎస్ఆర్‌కి ప్రియమైన తమ్ముడు, అలాంటి వ్యక్తి హత్య విషయంలో ఇప్పటికీ న్యాయం జరగలేదనీ, ఈనాటికీ శిక్ష పడలేదని, అంతటి వ్యక్తికే న్యాయం జరగలేదు అంటే సమాజంలో మిగతా వారి పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు దోషులను గుర్తించలేదని, చిన్నాన్న హార్ట్ ఎటాక్‌తో చనిపోయారు అని చెప్పారని, సాక్షి కూడా ఇదే విధంగా కవరేజ్ ఇచ్చింది అని ఇక్కడకు వస్తేగాని అసలు విషయం తెలియలేదు అన్నారు. హత్య ఎవరు చేశారో అప్పుడు తెలియదు, కానీ ఇప్పుడు అన్ని విషయాలు తెలుసు, బంధువులే హత్య చేశారు అని అందరికీ తెలుసు, అందరూ వేలు ఎత్తి వీళ్ళే అని చూపుతున్నా చర్యలు లేకపోగా కేసు ముందడుగు పడలేదన్నారు.

అన్న అని పిలిపించుకున్న వాడే హంతకులకు రక్షణగా ఉన్నాడనీ, అందుకే ఇవ్వాళ్టి వరకు చిన్నాన్న విషయంలో న్యాయం జరగలేదన్నారు. వివేకా హత్యతో సునీత, సౌభాగ్యమ్మ ఇద్దరికీ నష్టం జరిగిందని వారికి న్యాయం చేయాల్సింది పోయి సునీత హత్య చేసింది అని చెప్తున్నారన్నారు. మీరు ఒకసారి అద్దం ముందు నిలబడండి మీ మనస్సాక్షి ఏం చెప్తుంది చూడండి అన్నారు.



# ప్రచార రథంపై సొమ్మసిల్లిన పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి, మార్చి 15 ప్రభాతవార్త** పుట్టపర్తి టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి శుక్రవారం మండల కేంద్రమైన కొత్తచెరువులో మధ్యహ్నం ప్రచార రథంపై ఎండ తీవ్రతకు సొమ్మసిల్లి పడిపోయింది.మొదటి రోజు ప్రచారంలో భాగంగా కేశాపురం సరిహద్దులో నుండి ప్రచార రథం పై కొత్తచెరువు చేరుకున్న ఆమె సొమ్మసిల్లి పడిపోవడంతో పక్కనే ఉన్న మామ పల్లె రఘునాథ్‌రెడ్డి సూచన మేరకు భర్త వెంకట కృష్ణకిషోర్ రెడ్డి తన చేతుల మీదకు తీసుకున్నారు. విద్యాసంస్థలు,ఇంటికే పరిమితమైన ఆమె ఒక్కసారిగా ఎన్నికల ప్రచారం చేసి ఎంత తీవ్రతను తట్టుకోలేని స్థితిలో నిరసించి సొమ్మసిల్లినట్లు తెలుస్తున్నది. సొమ్మసిల్లి పడిపోయిన ఆమె కొంతసేపు విశ్రాంతి తీసేకొన్న వెంటనే ప్రచార రథం ఎక్కి బుక్కపట్నం, జానకంపల్లి, కర్ణాటకనాగేపల్లి. పుట్టపర్తి, బ్రాహ్మణపల్లి మీదుగా సూపర్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి సమీపంలో ఉన్న స్వగృహానికి చేరుకున్నారు. సొమ్మసిల్లిన సింధూరరెడ్డి పరిస్థితిని చూపి అక్కడున్న నాయకులు కార్యకర్తలు కొంత అందోనలకు గురైయ్యారు.

# ప్రజలకు అధికారమే.. ప్రజా అధికార పార్టీ లక్ష్యం

## : పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మూలింటి సుదర్శనమ్

**విజయవాడ, మార్చి 15, ప్రభాత'వార్త' :** ప్రజల చేతికి అధికారమిచ్చి వారి అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తూ రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా అమలు చేయడమే తమ లక్ష్యంగా ప్రజా అధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మూలింటి సుదర్శనమ్ తెలిపారు. పార్టీ ఆవిర్భావ కార్యక్రమాన్ని శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేటి రాజకీయపార్టీల వైఫల్యాలను దృష్టిలో పెట్టుకుని ప్రజా అధికార పార్టీని స్థాపించామని, ఉత్తర ప్రదేశ్‌లోని బహుజన సమాజ్ పార్టీని నిర్మించి అక్కడ బహుజనులకు రాజ్యాధికారం చేతుల్లో పెట్టిన కాన్షీరాం స్ఫూర్తితో ఆయన జయంతి రోజున పార్టీని ఆవిర్భవిస్తున్నా మన్నారు. రాష్ట్రాన్ని స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి రెండేరెండు వర్గాలు, రెండు సామాజిక కులాలు మాత్రమే పరిపాలిస్తున్నాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం పుటలకు పరిమితం చేసి, బడుగు, బలహీనవర్గాలవారికి తాయిలాల పేరు చెప్పి మోసగిస్తు రాజకీయాన్ని వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. ఎల్‌కెజి నుండి పిజి వరకు ఉచిత విద్య, ఉచిత వైద్యం కల్పిస్తామన్నారు. నిరుద్యోగసమస్యకు శాశ్వత పరిష్కారం చేపడతామన్నారు. మహిళా సాధికారత, వ్యవసాయ రంగం ఆధునీకరణ, వంటి ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధి చేసి చూపుతామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్రప్రధాన కార్యదర్శి లామ్ జైబాబు, ముప్పసాని సుధాకర్, రత్నప్రదీప్, ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ జయరాం, డా కెఎస్‌ఎంవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మూలింటి సుదర్శనమ్

# బైరెడ్డి రాజశేఖరరెడ్డి కుమార్తె శబరి టిడిపిలో చేరిక

## - సాదరంగా ఆహ్వానించిన చంద్రబాబు



బైరెడ్డి శబరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబునాయుడు

**అమరావతి, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లాకు చెందిన పలువురు నేతలు టిడిపిలో చేరారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సమక్షంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కుమార్తె బైరెడ్డి శబరితోపాటు పలువురు టిడిపిలో చేరారు.. వీరికి పసుపు కండువా కప్పి చంద్రబాబు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.. కార్యక్రమంలో బైరెడ్డితోపాటు నంద్యాల జిల్లా టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ హోదా కోసం ఎదురుచూపులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గత ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపి ఎళ్లు గడుస్తున్న పశువైద్య పశు సంవర్ధక శాఖ లో పనిచేస్తున్న వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులకు గెజిటేడ్ హోదా కల్పించక పోవడంపై మనోవేదన చెందుతున్నారు. నూతనంగా 2020 పిఆర్సిలో 146 జిఒ ద్వారా మల్టిజోన్ పోస్టుగా ఆమోదం పొంది నటువంటి వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, వీరు అర్హులేనని పశువైద్య, పశుసంవర్ధశాఖ డైరెక్టర్, పశువైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరికి, మంత్రి వర్యులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే లేక అందజేశారు.

ప్రభుత్వంపై ఎలాంటి భారం పడని సమానవేతన ఫేస్కె లల్లో జీతభత్యాలు పొందినప్పటికి వేరే శాఖలలో గెజిటెడ్ స్థాయి ఉండి ఈ శాఖలో లేక పోవడం వలన ఈ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 211 మంది వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులు పశుశైద్య పశుసంవర్ధక శాఖలో విధులు నిర్వహిస్తున్నారు.

# రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓటు నిర్ణయం తీసుకోండి

## ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



తిరుమలగిరిలో జగనన్న ఇండ్ల పట్టాలు పంపిణీచేస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను.

**జగ్గయ్యపేట, మార్చి 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్నెన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు జరిగాయని, విప్లవాత్మక-చారిత్రాత్మక పనులు చేపట్టి వాటిని పూర్తిచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని తిరిగి సిఎంను చేయాలని, జగ్గయ్యపేట నియోజకవర్గంలో సైతం జరిగిన అభివృద్ధిని చూసిన తర్వాతనే ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఊరచెరు ్వను దాదాపు రూ.5 కోట్ల నిధులతో ఆధునీకరించి, ట్యాంక్‌బండ్ మాదిరిగా సుందరీకరణచేస్తూ చేపట్టిన పనులను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఉదయభాను ప్రారంభించారు. అలాగే మండలంలోని తిరుమలగిరి, రావిరాల, బూదవాడ గ్రామాల్లో జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల హక్కుపత్రాలను ఉదయభాను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామసీమల్లో పట్టాల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరుగుతోందని సంతోషం వ్యక్తంచేశారు. జగ్గయ్యపేట ఊరచెరువును ఆధునీకరించిన అనంతరం దానికి "గౌతమ సరోవరం" అని నామకరణ చేయటం అభినందనీయమని మున్సిపల్ కౌన్సిల్‌ను అభినందించారు. మండలంలోని తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో రూ.33 లక్షలతో షెడ్లు, రూ.24 లక్షలతో కళ్యాణ మండపం, రూ.10 లక్షలతో ఫూట్‌రోడ్డు ముఖద్వార నిర్మాణం ఆలయ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్ ఆధ్వర్యంలో కొనసాగుతాయంటూ ఆయా పనులకు శుక్రవారం శంకుస్థాపనచేశారు. కాగా మునేటి ముంపుతో పంటలు నష్టపోయిన తెలంగాణా రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు తాను చేసిన కృషి ఫలించిందని, పోలంపల్లి డ్యామ్ వద్ద వర్షాల, వరదల వల్ల నష్టాలు రాకుండా రూ.1.82 కోట్లతో చేపట్టిన పనులకు తెలంగాణా రైతులు అడ్డుపడుతుంటే గత టిడిపి ప్రభుత్వం పట్టించుకోలేదని వివరించారు. పెద్దమండవ గ్రామానికి చెందిన 51 మంది తెలంగాణా రైతులకు రూ.55 లక్షల పరిహారం చెక్కును సిఎం జగన్మోహనరెడ్డి తోడ్పాటుతో బ్యాంక్‌లో జమచేయటం జరిగిందన్నారు. రూ.3.50 కోట్లతో చేపట్టిన టిటిడి కళ్యాణ మండపం పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని ఇది జగ్గయ్యపేట పట్టణవాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

**రాంకో సిమెంట్స్ మంచినీటి ప్లాంట్ ప్రారంభోత్సవం :** జగ్గయ్యపేట మండలం రావిరాల గ్రామ ఎస్‌సి కాలనీలో రాంకో సిమెంట్స్ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన మంచినీటి ప్లాంట్, మూడు కిలోమీటర్ల డొంకరోడ్డును ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, యువనేత వెంకటకృష్ణప్రసాదు ప్రారంభించారు. కార్యక్రమంలో రాంకో యాజమాన్య ప్రతినిధులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

కాగా మండలంలోని రామచంద్రునిపేట గ్రామంలో రూ.75 లక్షలతో షేర్‌మహ్మద్‌పేట గ్రామం నుండి నిర్మించిన రోడ్డు, రూ.3.60 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ, పంచాయితీ భవనాలను ఉదయభాను ప్రారంభించారు.

16-3pg7exHMNWJQE.qxd:16-3pg7exHMNWJQE.qxd 01/01/01 10:17 AM Page 1





అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు

# ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు: మంత్రి తుమ్మల

**కార్పొరేషన్, మార్చి 15, ప్రభాతవార్త:** ఖమ్మం నగరాన్ని ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతామని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల కాలనీ వద్ద జరిగిన సిసిరోడ్డు సైడ్‌కాలువల శంకుస్థాపన సందర్భంగా నగర పాలక సంస్థ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. నగర పాలక సంస్థకు చెందిన లిక్విడ్‌వేస్ట్‌పై పనిచేసేవారికి మాన్యువల్ స్కావెంజింగ్ కాకుండా, మిషనరీతో క్లినింగ్ చేసేటట్లుగా నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్సియల్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై రుణసౌకర్యం అందించారు. ఈ యూనిట్ విలువ రూ.19.34లక్షలు కాగా సబ్సిడి మొత్తం రూ.8.50లక్షలు సబ్సిడీపోగా మిగతా మొత్తం వాయిదాల్లో చెల్లించాల్సి ఉం టుంది. కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ పునకొల్లు నీరజ, నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ సురభి, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, పిఆర్ఎస్ఇ చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ఆర్‌జెసి సెట్ దరఖాస్తు గడువు 31

## ఇప్పటివరకు 60వేల దరఖాస్తులు

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ లో అడ్మిషన్ల కోసం నిర్వహించే టీఎస్ఆర్‌జేసీ సెట్-2024కి సంబంధించిన దరఖాస్తు గడు వును పెంచారు. దరఖాస్తులను ఈ నెల 31 వరకు స్వీకరించనున్నట్టు టీఎస్ఆర్‌జేసీ సెట్- 2024 కన్వీనర్ రమణకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 35 రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ఈ సెట్ ను నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 60వేల దరఖాస్తులు వచ్చినట్టు కన్వీనర్ తెలిపారు. తల్లిదండ్రుల నుంచి విజ్ఞప్తులు వచ్చిన నేపథ్యంలో దరఖాస్తు గడువును ఈ నెల 31 వరకు పొడిగించినట్టు తెలిపారు. 35 కాలేజీల్లో ఎంపీసీ, బైపీసీ, ఎంఇసి ఇంగ్లీష్ మీడియం కోర్సు ల్లో ప్రేశాలను తీసుకోనున్నారు. 2023-24లో 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే వారు అర్హులని కన్వీనర్ పేర్కొన్నారు.

# ధాన్యం టెండర్లలోరూ. 1,110.51 కోట్ల లాభం

## ప్రభుత్వం చొరవతో భారీగా రాబడి

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం సేకరించిన ధాన్యం విక్రయించగా పౌరసరఫరాల కార్పొరేషన్‌కు రూ. 1110.51కోట్లు లాభం వచ్చింది. అకాలవర్షం కారణంగా తడిచిన ధాన్యంను తెలంగాణ ప్రభుత్వం సేకరణ చేయగా పౌరసరఫరాల కార్పొరేషన్ దానిని గత సంవత్సరం విక్రయించేందుకు టెండర్లను ఆహ్వానించింది. గత ప్రభుత్వం సివిల్‌సప్లయ్ కార్పొరేషన్‌కు వెయ్యి కోట్ల నష్టం కలిగేలా ప్రైవేట్ వ్యాపారులకు లాభంచేసేలా ప్రయత్నించింది. మెట్రిక్ టన్నుకు మూడు వేలకు పైగా తక్కువ టెంరడ్‌కు కట్టబెట్టారు. కొనుగోలుదారు టెండర్‌లో కోట్ చేసిన టన్నుకు వరిధాన్యం ధర రూ.1,7015.19 చెల్లించడానికి సకాలంలో ముందుకు రాలేదు. దీనితో ఎన్నికల తరువాత కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పాలకులు మళ్ళీ టెండర్ ప్రక్రియ జరుపగా టన్నుకు రూ. 20,225.67 కోట్లు చెల్లించడానికి కొత్తగా కొనుగోలుదారులు ఆసక్తి చూపారు. 34.59లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ కోసం పౌరసరఫరాలశాఖ రూ.5,885.55 కోట్లు వెచ్చించినది. కనీస మద్దతు ధర మెట్రిక్ టన్నుకు 20,660 రూపాయలు రైతులకు పౌరసరఫరాలశాఖ చెల్చించినది. పాత టెండర్ తోపోలిస్తే 3,210.48 రూపాయలు అదనంగా వచ్చింది. తాజా టెండర్ ప్రకారం రూ.6,996.06 కోట్లు వ్యయంచేసి ధాన్యం కొనుగోలు చేయడానికి పార్టీ ముందుకు వచ్చింది. గత పాలకులు చేసుకున్న టెండర్ ప్రకారం విక్రయిస్తే 1,239.99 కోట్లు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ నష్టపోయేదన్నారు.

# రికార్డుస్థాయిలో బొగ్గు అమ్మకాలు

## రూ.37వేల కోట్లకు చేరుకోనున్న సింగరేణి టర్నోవర్

## సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాంనాయక్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఈ నెలతో ముగియనున్న 2023-24 ఆర్థిక సంవత్సరంలో తన చరిత్రలోనే అత్యధికంగా రూ.37వేల కోట్లకు పైగా అమ్మకాలను సాధించబోతుంది. గత ఆర్థిక సంవత్సరం సాధించిన 33వేల కోట్ల రూపాయల టర్నోవర్ కన్నా ఇది 12శాతం అధికమని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం వివరించారు. ఇందులో బొగ్గు అమ్మకాల ద్వారా రూ.32,500 కోట్లు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఉత్పత్తి అవుతున్న విద్యుత్ అమ్మకాల ద్వారా రూ.4500 కోట్ల టర్నోవర్‌ను సాధించనున్నట్లు వెల్లడించారు. దేశంలో నవరత్న కంపెనీల కన్నా మిన్నగా సింగరేణి అద్భుత పని తీరును కనబరిచిందని అన్నారు. గత ఏడాది సాధించిన 33వేల కోట్ల టర్నోవర్‌ను గత ఫిబ్రవరి నాటికే సాధించడం విశేషం. ఈ ఆర్థిక సంవత్సరం 700లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో బొగ్గు రవాణ జరపాలని నిర్ణయించామని, ఈ దిశగా అన్ని ఏరియాలు రోజూ వారీ లక్ష్యాల సాధనకు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఇకపై రోజుకు 2లక్షల 45వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడం ద్వారా వార్షిక లక్ష్యాన్ని చేరుకోబోతున్నామని అన్నారు. వార్షిక లక్ష్యం సాధించినట్లయితే గత ఏడాది కన్న ఇంకా ఎక్కువ లాభాలు సాధించే అవకాశం ఉందని వివరించారు. 2017-18 ఆర్థిక సంవత్సరం తర్వాత తొలిసారిగా ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా నిర్దేశించుకున్న వంద శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సింగరేణి చేరుకోబోతుందని ఆయన వెల్లడించారు.

# ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించాలి

## నేటి నుంచి ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ మహాసభలు

## హాజరుకానున్న డిప్యూటీ సిఎం భట్టి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** నేటి నుంచి ఖమ్మంలో ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని వాటిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభి స్తారని ఆ సంఘం రాష్ట్ర,అధ్యక్షులు ఎస్.బాబు చెప్పారు. ఈ మహాసభలను రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, కొత్తగూడెం శాసన సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని ఆ సంఘం రాష్ట్ర, అధ్యక్షుడు ఎస్.బాబు చెప్పారు. శుక్రవారం సిపిఐ ఖమ్మంజిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంప్లాయీస్ యూనియన్ నేత బాబు

కార్మికులపై విపరీతమైన పనిభారం పడుతుందని విదుల నిర్వహణ కత్తిమీద సాములా మారిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఆర్టీసి కార్మికులకు పనిభారాన్ని తగ్గించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ల ఉనికి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. 2017 వేతన సవరణను ట్రేడ్ యూనియన్ లేకుండా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించిన బాబు, 21శాతం ఫిట్మెంట్ ప్రకటించడం వలన ఆర్టీసి కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. 21శాతం పెరిగిన తరువాత వేలకు వేలు పెరిగాయని హెచ్ఆర్ఎ తగ్గితే మళ్లీ తగ్గుతాయన్నారు.

**నేటి నుంచి రాష్ట్ర మహాసభలు**

ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ 3వ రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో ఈనెల 16,17 తేదిలలో ఖమ్మంలోని ఖమ్మంలోని టిఎన్‌జిఓస్ ఫంక్షన్ హాల్లో జరుగనున్నాయని బాబు తెలిపారు. ఈ మహాసభలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కొత్తగూడెం శాసన సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

# ప్రణీత్‌రావుపై విచారణకు కమిటీ

## ఎస్ఐబిలో కాల్‌డేటా, హార్డ్‌డిస్క్‌ల విధ్వంసం కేసు

## కస్టడీ పిటిషన్ సోమవారానికి వాయిదా

## ఎస్ఐబి మాజీ బాస్‌సహా మరికొందరికి తాఖీదులు?

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి)లో కాల్‌డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసంపై పూర్తిస్థాయిలో విచారణకు పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాన్ని నియమించారు. జూబ్లీహిల్స్ ఎసిబి వరాహగిరి వెంకటగిరి నేతృత్వంలోని ఈ బృందంలో పంజాగుట్ట, మధురానగర్, ఫిలింనగర్, జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్లు సభ్యులుగా వుంటారు. మరోవైపు ఈ విధ్వంసం కేసులో నేరగాడుగా వున్న ఎస్ఐబి మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావు కస్టడీ పిటి షన్‌పై నాంపల్లి కోర్టు విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు వెలుగుచూసిన సమాచారం ఆధారంగా ఎస్ఐబి నాటి బాస్ పాటు అప్ప ట్లో ఇక్కడ ఎస్‌పిగా పనిచేసిన ఓ అధికారి మరో ఇద్దరు అధికారులకు నోటీసులు ఇచ్చేందుకు ఈ కేసును విచారిస్తున్న పంజాగుట్ట పోలీసులు నిర్ణయించినట్లు తెలిసింది.

నిఘా విభాగం పరిధిలో వుండే ఎస్ఐబి మావోయిస్టు కార్యకలాపాలపై పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేయగా దీనిని కొంత కాలంగా అక్కడి అధికారులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు రావడం తెలిసిందే. ముఖ్యంగా ఎస్ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ విభాగం మావోయిస్టులు, హక్కుల సంఘాల నేతల ఫోన్‌కు బదులు ప్రతిపక్ష నేతలు, వారికి సన్నిహితంగా వున్న వారు, సెలబ్రటీలు, ప్రభుత్వంపై గుర్రుగా వుండే పోలీసు అధికారుల ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు అభియోగాలు వచ్చాయి. ఈ ఆరోప ణలను అప్పట్లో పోలీసులు ఖండించారు.

ఈ నేపథ్యంలో గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా ఫలితాలు వెలువడిన రోజున ఎస్ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ విభాగంలో విధ్వంసం జరిగినట్లు ఇటీవల అక్కడ విధుల్లో చేరిన కొత్త అధికారి గుర్తించారు. దీంతో ఈ విషయం బహిర్గతం అయ్యింది. దీనిపై సర్కారు తీవ్రంగా స్పందించి ఈ విభాగంలో అప్పట్లో డిఎస్‌పిగా వున్న దుగ్యాల ప్రణీత్‌రావు అలియాస్ ప్రణీత్‌కుమార్‌ను సస్పెండ్ చేసి, మొత్తం వ్యవహారంపై విచారణకు ఆదేశించింది. దీని తరువాత గత ఆదివారం నాడు ఈ ఘటనపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కాగా బుధవారం ఉదయం ప్రణీత్‌రావును అరెస్టు చేసి అదేరోజు రాత్రి న్యాయమూర్తి ఇంట్లో హాజరు పరిచి చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. ఇక ప్రణీత్‌రావు రిమాండు రి పోర్టులో ఈ కేసును విచారించిన పోలీసులు సంచలన విషయాలను వెల్లడించారు.

ఇక ఇదే కేసులో ప్రణీత్‌రావును పోలీసులు రెండు రోజుల పాటు అదుపులో తీసుకుని విచారించగా ఈ నేరా నికి తాను ఒక్కడే కారణం కానని, నాటి ఎస్ఐబి బాస్‌తో సహా ఇంకొందరు కూడా కారణమని చెప్పాడని తెలిసింది. మొత్తం 17 కంప్యూటర్లలోని సమాచారాన్ని ప్రణీ త్‌రావు ధ్వంసం చేసినట్లు పోలీసులు తేల్చారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కోసం ప్రణీత్‌రావు ఆన్‌లైన్‌లో కనెక్షన్లు తీసుకున్నట్లు తేలింది. పాత హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేశాక కొత్తవాటిని అక్కడ వుంచినట్లు తేలింది. మరోవైపు ప్రణీత్‌రావు తన ఫోన్‌ను ట్యాపింగ్ చేసి తనను తన కు టుంబాన్ని మానసిక క్షోభకు గురిచేశాడని ఓ వ్యాపారి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై పోలీసులు విచారణ చేబట్టారు.

**ప్రణీత్‌రావు సమక్షంలోనే విచారణ**

ఇదిలావుండగా ఈ కేసులో ఎస్ఐబి నాటి బాస్‌గా వున్న మాజీ ఐపిఎస్ అధికారి సహా మరో ఎస్‌పి ఇంకొందరు అధికారులకు ఈ కేసును విచారిస్తున్న పంజాగుట్ట పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు నిర్ణయించారు. ఒకటి రెండు రోజుల్లో వీరికి నోటీసులు అందే వీలుంది. దీని తరువాత వీరిని పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లోనే విచా రించే వీలుంది. ఈలోపు ప్రణీత్‌రావు కస్టడీ పిటిషన్‌పై కోర్టు తీర్పును ఇచ్చి కస్డడీకి ఇస్తే అతని సమక్షం లోనే వీరిని కూడా ఎదురెదురుగా వుంచి విచారిం చాలని పంజాగుట్ట పోలీసులు భావిస్తున్నారు.

# మహిళా ఆర్థిక స్వావలంబన రాహుల్ ప్రాధాన్యత అంశం

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** మహిళా ఆర్థిక స్వావలంబన రాహుల్‌కు అత్యంత ప్రాధాన్యత అంశం అని దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 50శాతం రిజర్వేషన్ సౌకర్యం మహిళలకు కల్పిస్తామని తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షరాలు మొగిలి సునీతారావు తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ భారత్ న్యాయజోడో యాత్రలో భాగంగా ఐదు గ్యారెంటీలను ప్రకటించడంతోపాటు నారీ న్యాయ కింద మహిళకు లక్ష రూపాయలు ఇస్తామని రాహుల్ ప్రకటించారని ఆమె వివరించింది. రాహుల్ మహిళా పక్షపాతి అని ఆమె తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికూడా మహిళలు అంటే ఎనలేని గౌరవం వుందని చెప్పారు. తెలంగాణలో 200యూనిట్ల కరెంటు ఫ్రీ, 500వందల రూపాయలకు వంటగ్యాస్ సిలెండర్ ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వడం తో మహిళలను ఆర్థికంగా ఎదగడానికి రేవంత్ కృషిచేస్తున్నారని ఆమె తెలిపారు. బిఆర్ఎస్‌కు మహిళా అభ్యుదయంపై చిత్తశుద్దిలేదు,. బిజెపి రాజకీయంగా 33శాతం రిజర్వేషన్ అమలు చేయదు అని ఆమె అన్నారు, బిజెపి మహిళలను చిన్నచూపుచూస్తున్నదని ఆమె అన్నారు. బిజెపి పాలనలో మహిళలకు రక్షణ కూడా కరువైంది అని సునిత అభిప్రాయపడ్డారు. మోడీప్రభుత్వం ఉన్నవారికి పెద్దపీట వేసి లేనివారిని అనగదొక్కుతుందని ఆమె ఆవేదన చెందారు. రాహుల్ ప్రతి పంచాయతీ నుంచి మహిళకు రక్షణ కల్పించేందుకు మైత్రీ కమిటిలు వేయబోతున్నారని ఆమె తెలిపారు. ప్రతిజిల్లాకు ఒక హాస్టల్ కూడా నిర్మిస్తామని ఆమె తెలిపారు

# నేవీ మాజీ చీఫ్ లక్ష్మీనారాయణ్ రాందాస్ మృతి

## సిఎం రేవంత్‌రెడ్డి సంతాపం

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** భారత నౌకాదళం మాజీ ఛీఫ్ అడ్మిరల్ (రిటైర్డ్) అధికారి ఎక్ష్మీనారాయణ్ రాందాస్ (90) కన్నుమూశారు. వయస్సు రిత్యా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న శుక్రవారం హైదరాబాద్‌లోని మిలిటరీ దవాఖానలో తుదిశ్వాస విడిచారు. ఈసందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి సంతాపం తెలిపారు. 16ఏళ్ల వయస్సులోనే 1949లో సంయుకనత సైనిక దళాల్లో చేరిన అడ్మిరల్ లక్ష్మీనారాయణ్ రాందాస్ తర్వాత నౌకా దళంలో చేరి అంచెలంచెలుగా దళాధిపతిగా ఎదిగారని.. 1971 ఇండియా -పాకిస్తాన్ యుద్ధసమయంలో తూర్పు నౌకాదళంలో ఏర్పాటు చేసిన ఐఎన్ఎస్ బియాస్‌కు నాయత్వం వహించారన్నారు. పాకిస్థాన్‌కు చెందిన 93వేలమంది సైనికులు తప్పించుకుని పోకుండా చేసి వారు లొంగిపోయేలా చేసిన తీరును ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈసందర్భంగా అడ్మిరల్ రాందాస్ కుటుంబసభ్యులకు సిఎం సానుభూతి తెలిపారు.



న్యూఢిల్లీలోని ఇండియా హబిటేట్ సెంటర్‌లోకేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ కార్యదర్శి అనురాగ్‌జైన్ నుంచి అవార్డు అందుకున్న టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్

# నేషనల్ పబ్లిక్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానం

## 5 పురస్కారాలు అందుకున్న టిఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** నేషనల్ పబ్లిక్ బస్ ట్రాన్స్ పోర్ట్ ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదానం శుక్రవారం న్యూఢిల్లీలో అట్టహాసంగా జరిగింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఫర్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ అండర్‌టేకింగ్స్ ప్రతీ యేటా అందించే ప్రతిష్ఠాత్మకైన ఐదు ఎక్స్ లెన్స్ అవార్డులను టీఎస్ఆర్టీసీ గెల్చుకున్న విషయం తెలిసిందే. 2022 23కి గాను రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం తదితర కేటగిరీల్లో ఈ జాతీయ స్థాయి పురస్కారాలు టీఎస్ఆర్టీసీకి దక్కాయి. న్యూఢిల్లీలోని ఇండియా హబిటేట్ సెంటర్‌లో జరిగిన ఈ అవార్డుల కార్యక్రమానికి ఏఎస్ఆర్టీయూ అధ్యక్షుడు, కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్ ముఖ్య అతిధిగా హాజరై అవార్డులను టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సజ్జన్నర్ మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకమైన ఐదు జాతీయ స్థాయి అవార్డులు దక్కడం సంస్థకు ఎంతో గర్వకారణమన్నారు. ఈ పురస్కారాలతో టీఎస్ఆర్టీసీ ఖ్యాతి మరింతగా ఇనుమడించిందని పేర్కొన్నారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు వరించాయని పేర్కొన్నారు. అవార్డులు వచ్చేలా కృషి చేసిన 43 వేల టీఎస్ఆర్టీసీ కుటుంబ సభ్యులకు ఈ పురస్కారాలను అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు.

# నాగర్‌కర్నూల్ నుంచి పోటీ చేస్తా

## బిఆర్ఎస్-బిఎస్పీ మధ్య పొత్తు ఖరారు

## మా పార్టీకి రెండు సీట్లు: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్-బీఎస్పీ మధ్య పొత్తు ఖరారైనట్టు బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ సానాల్లో బీఎస్పీకి రెండు స్థానాలను కేటాయించినట్టు తెలిపారు.

నాగర్ కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయనున్నట్టు ప్రవీణ్ కుమార్ స్వయంగా ప్రకటించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మాన్యశ్రీ కాన్షీరామ్ 90వ జయంతి వేడుకల్లో ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఎస్పీ రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్‌లు చర్చలు జరిపారని తెలిపారు. నాగర్ కర్నూల్, హైదరాబాద్ లోక్‌సభ స్థానాల్లో బీఎస్పీ చేయబోతున్నట్టు ప్రకటించారు. తాను నాగర్ కర్నూల్ నుంచి పోటీ చేస్తానని.. హైదరాబాద్ లోక్‌సభ నుంచి పోటీ చేయబోయే అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీ- బీఆర్ఎస్ కలిసి సమిష్టిగా గెలుపు దిశగా పనిచేయనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తుకు అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతితో చర్చించిన అనంతరమే కీలక ప్రకటన చేసినట్టు తెలిపారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి

# చిన్నారెడ్డి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 15:** రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు,ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఇచ్చిన వినతులను పరిశీలించి పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి నేతృత్వంలో జేఏసీ చైర్మన్,రిటైర్డ్ ప్రొఫెసర్ కోదండరామ్,ఐఎఎస్ అధికారి దివ్యను సభ్యులుగా నియమించారు. ఈనెల 10వ తేదీన రాష్ట్రంలోని వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంసీహెచ్ఆర్డీలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ సందర్భంగా సంఘాల ప్రతినిధులు ఇచ్చిన విజ్ఞప్తులు వినతులన్నింటినీ పరిశీలించి,ఉద్యోగుల సమస్యల పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వీటిని పరిశీలించి సాధ్యాసాధ్యాలు,పరిష్కార మార్గాలను సూచించే బాధ్యతను త్రిసభ్య కమిటీకి అప్పగించారు.ఉద్యోగ సంఘాలు ప్రస్తావించిన అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకొని పరిష్కరించే దిశగా సలహాలు సూచనలతో నివేదికను అందజేయాలని కమిటీకి సూచించారు.

# ప్రజల్లో భరోసా నింపిన రేవంత్ పాలన

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు తీవ్ర అణిచివేతతో అభద్రతో గత పదేళ్ళలో దినదినగండగా జీవించారని గత వందరోజులుగా ప్రజాపాలన అభివృద్ధి సంక్షేమంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలలో భరోసా నింపారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చడనికి సిఎం, డిప్యూటీ సిఎంలు రెండుకళ్ళలా ప్రభుత్వంకు వ్యహరించి పాలన సాగిస్తున్నారని ఆయన తెలిపారు. ముప్పైకోట్లకు పైగా మహిళలు ఇప్పటి వరకు ఉచిత ప్రయాణం ఉపయోగించుకున్నారని ఐదు వందలకు వంటగ్యాస్ 200యూనిట్ల ఉచిత కరెంటు అనుభవిస్తున్నారని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు త్వరలోనే ఉపాధి కల్పిస్దారని ఆయన తెలిపారు. మెగా డిఎస్‌సి పోస్టులు ఇచ్చామని తెలిపారు. ప్రతిపక్షాలు ఓర్వలేక అనేక విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వంను అస్థిర పరిచేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పరిపాలన సాగించాలని సోనియాగాంధీ ఎప్పుడు ప్రభుత్వానికి దిశను నిర్దేశిస్తున్నారని ఆయన తెలిపారు. మహిళకు కెబినెట్‌లో స్థానం కల్పించామని గతంలో బిఆర్ఎస్ ఇవ్వలేదని గుర్తుచేశారు.




# రేపు హైదరాబాద్‌లో ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ కార్యవర్గం

## సిపిఎస్‌కి వ్యతిరేకంగా తీర్మానం

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న సెకండరీ టీచర్స్ సమస్యలపై చర్చించడం కోసం ఈ నెల 17న హైదరాబాద్‌లో ఆల్ ఇండియా సెకండరీ టీచర్స్ ఫెడరేషన్(ఏఐఎస్‌టీఎఫ్) జాతీయ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జాతీయ కార్యవర్గ సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినట్టు ఆలిండియా ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు ఇంద్రశేఖర్ మిశ్రా, జాతీయ జనరల్ సెక్రటరీ జి సదానందం శుక్రవారం తెలిపారు. హైదరాబాద్‌లో జరగనున్న జాతీయ కార్యవర్గ సమావేశానికి తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిషా, జమ్ము కాశ్మీర్‌తోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరు కానున్నట్టు తెలిపారు. సమావేశంలో ప్రధానంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుతోపాటు, ఇన్‌కమ్ టాక్స్ తదితర అంశాలపై జాతీయ స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు జనరల్ సెక్రటరీ సదానందంగౌడ్ తెలిపారు.

# 'ప్రజావాణి'కి అన్నిరకాల సమస్యలపై దరఖాస్తులు

## బతికుండగానే ఆస్తి కోసం డెత్ సర్టిఫికెట్ తెచ్చిన చిన్నమ్మ: ఓ మహిళ ఫిర్యాదు

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రం నలుమూలల నుంచి మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్‌కు సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు తరలివస్తున్నారు. వివిధ రకాలైన సమస్యలపై దరఖాస్తులు అందజేస్తున్నారు. శుక్రవారం ప్రజావాణికి 1,428 దరఖాస్తులు రాగా, ఇందులో రెవెన్యూ సమస్యలపై 350, రేషన్‌కార్డుల కోసం 114, ఇందిరమ్మ ఇళ్ల కోసం 397 దరఖాస్తులతో పాటు ధరణి,పెన్షన్లు తదితరాలపై దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి దివ్యదేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతోపాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదుచేసి వీలైనంత వేగంగా పరిష్కరిస్తామని చిన్నారెడ్డి వారికి హామీ ఇచ్చారు.

కొమ్రురం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ కాగజ్‌నగర్ బట్టుపల్లి ఎస్సీ కాలనీకి చెందిన ఆరెపల్లి చంటి తన సోదరుడి కుమార్తె ఆరెపల్లి పద్మను దత్తత తీసుకున్నాడు. కాగా, భార్య చనిపోవడంతో చంటి రెండో వివాహం చేసుకున్నాడు. కొద్దిరోజులకే అతను కూడా చనిపోవడంతో ఆస్తిపై కన్నేసిన రెండో భార్య.. తాను బతికి ఉన్నా చనిపోయినట్లు తన చిన్నమ్మ డెత్ సర్టిఫికెట్ తీసుకుందని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆరెపల్లి పద్మ వాపోయింది. న్యాయం కోసం ఆమె ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదుచేసి పద్మ డెత్ సర్టిఫికెట్‌తోపాటు అన్ని ఆధారాలను వారికి అందజేసారు. కేవలం ఆస్తి కోసమే తన చిన్నమ్మ ఇంత దారుణానికి ఒడిగట్టిందన్నారు. డిఎస్సీ-2012 ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపిక అయినా సవరణల కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళా రిజర్వేషన్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. తన ఆరెకరాల భూమిని కౌలు సాగుచేసే వారే కబ్జా చేసారని భూపాలపల్లి మండలం ఆదంనగర్ వృద్ధురాలు లక్ష్మి (80) ప్రజావాణిలో దరఖాస్తు చేసారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదృష్టికి తీసుకెళ్లేవరకు తాను ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ భీష్మించడంతో పోలీసులు ఆమెకు నచ్చచెప్పి పంపివేసారు.




ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

16-3pg10exHMNWJQEVBT.qxd:16-3pg10exHMNWJQEVBT.qxd 01/01/01 11:35 AM Page 1



GOVERNMENT OF UTTAR PRADESH

# అత్యద్భుతంగా




## 7 సంవత్సరాలలో యు.పి. పెట్టుబడి కేంద్రంగా ఎదుగుతోంది

**ఉమ్మడి మిషన్‌తో ఏకీకృతం చేయబడి, 'డబుల్-ఇంజిన్' గ్రోత్ మోడల్‌కి నాయకత్వం వహిస్తూ, యు.పి. యొక్క కొత్త ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ మరియు ఎంప్లాయ్‌మెంట్ ప్రమోషన్ పాలసీ 2022 పెట్టుబడులు మరియు ఆదాయానికి కొత్త తలుపులు తెరుస్తోంది.**

యు.పి. పరిశ్రమలకు అసాధారణమైన 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వాతావరణాన్ని అందించగలిగింది మరియు దేశంలో 'సాధించే' రాష్ట్రంగా ర్యాంక్ పొందింది. ఉత్తరప్రదేశ్ యొక్క కొత్త పారిశ్రామిక విధానం, విధానాలను సరళీకృతం చేయడం. సమయానుకూలంగా మరియు పారదర్శకంగా పని చేయడాన్ని ప్రోత్సహించడానికి డిజిటల్ సిస్టమ్‌లను ప్రభావితం చేయడం మరియు ఉత్తమమైన మరియు అత్యంత ప్రతిస్పందించే సులభతర సేవలతో బెంచ్ మార్క్ చేయబడిన సమయానుకూల అనుమతుల ద్వారా రాష్ట్రంలో అనుకూలమైన వ్యాపార అనుకూల వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఉత్తర ప్రదేశ్ నివేష్ మిత్రా యొక్క సింగిల్ విండో పోర్టల్ **(SWP)** ప్రస్తుతం రాష్ట్రాలు/**UT**ల **SWP**లలో అతిపెద్ద సింగిల్ విండో పోర్టల్‌లలో ఒకటి (37 విభాగాలకు చెందిన 454 కంటే ఎక్కువ సేవలను అందిస్తోంది)

2018లో, యోగి ఆదిత్యనాథ్ చర్యతో నడిచే ప్రభుత్వం పెట్టుబడిదారుల సదస్సు ద్వారా రూ.4.28 లక్షల కోట్ల కంటే ఎక్కువ విలువైన పెట్టుబడి ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపగా, 2023లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ రూ.40 లక్షల కోట్లకు పైగా ప్రతిపాదిత పెట్టుబడిని చూసింది. అందులో రూ.10 లక్షల కోట్లు ఫిబ్రవరి 2024లో జరిగిన గ్రౌండ్ బ్రేకింగ్ వేడుకలో చేసినట్లుగా ఇది ఇప్పటికే మైదానంలోకి వచ్చింది. గత ఏడేళ్లలో, సుపరిపాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు విధాన సంస్కరణల ఫలితంగా రాష్ట్ర చిత్రం మారిపోయింది. వ్యాపారాలు మరియు పెట్టుబడులకు యు.పి. అగ్ర గమ్యస్థానంగా మారింది. రాష్ట్రంలోని ఫార్చ్యూన్ గ్లోబల్ 500 మరియు ఫార్చ్యూన్ ఇండియా 500 కంపెనీల నుండి ఎఫ్‌డిఐలతో పాటు పెట్టుబడులను ఆకర్షించడానికి రూ.250 కోట్ల తాజా బడ్జెట్ కేటాయింపు చేయబడింది.

## 7 సంవత్సరాలలో శక్తి వంతమైన ఉత్తరప్రదేశ్ 'డబుల్ ఇంజన్' ప్రభుత్వం



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14